Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్లు పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 9398191920.

సంపుటి : 01 సంచిక : 73 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ గురువారం 13-3-2025 పేజీలు : 12 వెల : 2/-


## రెండు సంవత్సరాల్లో వరంగల్‌లో ఫ్లైట్ ఎగురుతుంది : మంత్రి కోమటిరెడ్డి



**హైదరాబాద్:** రెండు సంవత్సరాల్లో వరంగల్‌లో ఫ్లైట్ ఎగురుతుందని, 18 నెలల్లో ఉప్పల్, నారపల్లి ఫ్లై ఓవర్ పూర్తి చేస్తామని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు. అసెంబ్లీ ఆవరణలో బుధవారం మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్‌లు విలేకరులతో చిట్‌చాట్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ రామగుండం, ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుల గురించి కేంద్ర మంత్రి రాంమ్మోహన్ నాయుడు తో చర్చించానని ఆయన తెలిపారు. తాను, పొన్నం ప్రభాకర్ తెలంగాణ కోసం పోరాడుతుంటే కెసిఆర్ తన కుటుంబంతో కలిసి సోనియా గాంధీని కలిశారన్నారు. ఎస్‌ఎల్‌బిసి టన్నెల్ దగ్గర ఎమోషన్ పరిస్థితి ఉందన్నారు. తాను ఒక మాట అంటే దానిని కొందరు ట్రోల్ చేస్తున్నారన్నారు. అయినా వారిని పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. పదేళ్ల అధికారంలో ఉండి రాష్ట్ర కార్యవర్గాన్ని వేసుకోలేని అసమర్థత పార్టీ బిఆర్ఎస్ అని ఆయన ఆరోపించారు. అక్రమంగా సంపాదించిన సొమ్మును సోషల్

మిగతా 2లో

## ఇస్లామ్‌కు పూర్వమే గ్రంథాల్లో సంభాల్ ప్రస్తావన



**న్యూఢిల్లీ:** సంభాల్ మసీదు వివాదం నేపథ్యంలో ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ బుధవారం స్పందిస్తూ, ఒకరి మతవిశ్వాసాన్ని బలవంతంగా కైవసం చేసుకుని, వారి నమ్మకాలను అణచివేయడం 'ఆమోదయోగ్యం కాదు' అని, ముఖ్యంగా ఇస్లామ్‌కు పూర్వమే ఉనికిలో ఉన్న 'సంభాల్ గురించి వాస్తవం మనకు తెలిసినప్పుడు అది సబబు కాదు అని అన్నారు. సంభాల్‌లో విష్ణు ఆలయాన్ని 1526లో ధ్వంసం చేశారని ఆయన ఆరోపించారు. 'ఐదు వేల సంవత్సరాల నాటి గ్రంథాల్లో సంభాల్ ప్రస్తావన ఉన్నది. శ్రీ మహావిష్ణువు భావి అవతారం గురించిన ప్రస్తావనలు వాటిలో ఉన్నాయి. మరొక వైపు ఇస్లామ్ కేవలం 1400 సంవత్సరాల క్రితం ఆవిర్భవించింది. ఇస్లామ్‌కు పూర్వమే అంటే కనీసం రెండు వేల సంవత్సరాల క్రితం ఉన్నదాని గురించి మాట్లాడుతున్నాను' అని ఆదిత్యనాథ్ చెప్పారు.

సంభాల్ 'చారిత్రక వాస్తవానికి' ప్రతీక అని ఆయన స్పష్టం చేశారు. 'ఈ విషయాలకు దాఖలాలు శతాబ్దాలుగా ఉనికిలో ఉన్నాయి. గుర్తు ఉంచుకోండి, 1526లో సంభాల్‌లో శ్రీ విష్ణు ఆలయాన్ని కూల్చివేశారు. రెండు సంవత్సరాల తరువాత

మిగతా 2లో

# ప్రగతి వైపు.. రాష్ట్రం పయనం...

- రైతుల అభ్యున్నతికి తెలంగాణ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం
- వరి సాగులో దేశంలోనే రాష్ట్రానికి అగ్రస్థానం తెలంగాణ గేమ్ ఛేంజర్
- 'మహాలక్ష్మి' మహిళల చేతికి 1000 మెగావాట్ల సౌర విద్యుత్తు ప్రాజెక్టులు అసెంబ్లీ, మండలి సంయుక్త సమావేశంలో గవర్నర్
- జిష్ణుదేవ్ వర్మ ప్రసంగం బీఆర్ఎస్ నినాదాల మధ్య సాగిన ప్రసంగం



**హైదరాబాద్:** తెలంగాణలో ప్రజలే కేంద్రంగా పాలన సాగుతోందని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా అసెంబ్లీ, మండలి సంయుక్త సమావేశంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగించారు. రాష్ట్రాభివృద్ధితో పాటు అన్ని వర్గాల అభ్యున్నతికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని గవర్నర్ తన ప్రసంగంలో విస్పష్టంగా ప్రకటించారు. రైతులు, మహిళలు, యువతకు అన్ని విధాలుగా సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. రైతుల కోసం వ్యవసాయ కమిషన్ ఏర్పాటు చేశామని వెల్లడించారు. ముందుగా అసెంబ్లీకి చేరుకు న్న గవర్నర్‌కు శాసనసభ స్పీకర్, శాసనమండలి ఛైర్మన్, శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు ఘన స్వాగతం పలికారు. ఆయన ప్రసంగిస్తున్న సమయంలో పలుమార్లు ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యులు నినాదాలు చేశారు. వారి నినాదాల మధ్య గవర్నర్ తన ప్రసంగాన్ని కొనసాగించారు. గవర్నర్ ప్రసంగంలో రుణమాఫీ, రైతు భరోసా, పంటలకు రూ. 500 బోనస్, కృష్ణా జలాల అంశాలు వచ్చినప్పుడు బీఆర్ఎస్ సభ్యులు నినాదాలు చేశారు. తెలంగాణ ప్రజల కలల సాకారానికే ఈ బడ్జెట్ అని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తెలిపారు. అన్ని వర్గాల అభ్యున్నతికి ఈ ప్రభు త్వం కట్టుబడి ఉందన్నారు. రైతుల అభివృద్ధి కోసం ప్రత్యేక చర్య లు తీసుకుంటున్నామని వివరించారు. అలాగే ఘనమైన సంస్కృతికి నిలయం తెలంగాణ అన్నారు. గద్దర్, అంజయ్య వంటి ఎం దరో మహానుభావులు ప్రజల కోసం కృషి చేశారని, జననీ జయకేతనం రాష్ట్ర గీతంగా చేసుకున్నామని తెలిపారు. సామాజిక న్యాయం, అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందనీ, సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరించుకున్నామని, అభివృద్ధి, ప్రగతి వైపు తెలంగాణ అడుగులు వేస్తోందని గవర్నర్ అన్నారు. రాష్ట్ర ప్రజల సాకారానికి ప్రభుత్వం బడ్జెట్‌ను ప్రవేశపెడుతోందని ఆయన పేర్కొన్నారు. రుణమాఫీ సహా అన్ని హామీలను అమలు చేస్తున్నామని చెప్పారు. తెలంగాణ రైతులు రాష్ట్రానికి ప్రాణం వంటి వారని, రైతుల స్వేదం, కష్టం మన ప్రజలను పోషిస్తోందని తెలిపారు. 260 లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తితో దేశంలోనే తెలంగాణ రికార్డు సృష్టించిందని తెలిపారు. ఇది మన రైతుల స్థిరత్వం, అంకితభావానికి నిదర్శనమని అన్నారు.

మహాలక్ష్మి పథకం గేమ్ ఛేంజర్‌గా ఉందని, ఈ పథకం ద్వారా మహిళలు ఉచితంగా బస్సులో ప్రయాణిస్తున్నారని తెలిపారు. తెలంగాణ పురోగమి ంచడమే కాదని, రూపాంతరం చెందుతోందని గవర్నర్ అన్నారు. సమ్మిళిత, స్వయం సమృద్ధి, సాధికార తెలంగాణ విజన్‌తో పని చేస్తున్నామని అన్నారు. మహాలక్ష్మి పథకం గేమ్‌ఛేంజర్‌గా మారిందని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నామన్నారు.

మహిళలకు 149.63 కోట్ల ఉచిత బస్సు ట్రిప్పులను కల్పించామని చెప్పారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు రూ. 5005.95 కోట్లు ఆదా అయిందని, ఇందిరా మహిళాశక్తి మిషన్ పాలసీ ద్వారా రూ.లక్ష కోట్ల ఆర్థిక సహాయం చేయడమే లక్ష్యం అన్నారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు ద్వారా యువతకు సాధికారత లభిస్తోందని, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా అగ్రశ్రేణి శిక్షణ అందుతోందన్నారు.

సివిల్ సర్వీసు పరీక్షల ఆశావహుల కోసం రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం పథకం తెచ్చామని, గత ఏడాది 55 వేల మందిగా పైగా యువత ప్రభుత్వ ఉద్యోగాలు పొందారన్నారు. ఆరోగ్యశ్రీ పథకం కవరేజీ రూ.10 లక్షల వరకు పెంచామని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిం చేందుకు బిల్లు ప్రతిపాదించామని వివరించారు.

**రాష్ట్రానికి రైతులే ఆత్మ....**

రాష్ట్రానికి రైతులే ఆత్మ అని, వారి అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని గవర్నర్ హర్షం వ్యక్తం చేశారు. ప్రజల కోసం నిరంతరం శ్రమించే వాళ్లే అన్నదాతలు అని కొనియాడారు. రాష్ట్ర అభివృద్ధిలో రైతుల భాగస్వామ్యం ఉందని, రైతులకు మద్దతివ్వడం, వారిని శక్తిమంతులుగా తీర్చిదిద్దడమే తమ బాధ్యత అని గవర్నర్ చెప్పారు. రైతు భరోసా కింద నేరుగా ఆర్థిక సాయం అందిస్తున్నామని, రైతుకు పంట సాయాన్ని రూ. 12 వేలకు పెంచినట్లు చెప్పారు. రూ.2 లక్షల రుణమాఫీ చేశామని, ఇదే రైతుల పట్ల తమ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి అని తెలిపారు. రూ.20,616.89 కోట్లతో 25.35 లక్షల మంది

మిగతా 2లో



2

## ఎంఎల్ఎల పనితీరుపై సీఎం సీరియస్

- రాజకీయాలంటే పిల్లలాట అనుకుంటున్నారా?
- చాలామంది సీరియస్‌గా పనిచేయడం లేదు
- ఎమ్మెల్యేలు, విప్‌లు పనితీరు మార్చుకోవాలి
- ఒకసారి గెలవడం గొప్పకాదు.. మరోసారి అసెంబ్లీకి
- రావడమే గొప్ప వచ్చేనెల 6వ తేదీ నుంచి అన్ని
- జిల్లాల ఎంపీలు, ఎమ్మెల్యేలతో కలిసి లంచ్ మీటింగ్
- ఎమ్మెల్యేలు సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండాలి
- సభ్యులు కచ్చితంగా సభకు రావాల్సిందే సీఎల్పీలో
- సిఎం రేవంత్ క్లాస్



2లో

## గవర్నర్ ప్రసంగమా.. గాంధీభవన్‌లో ప్రెస్‌మీటా?

- ప్రభుత్వం గవర్నర్‌తో అన్నీ అబద్ధాలే చెప్పించింది
- దశదిశ లేని గవర్నర్ ప్రసంగం దావోస్ పెట్టుబడులపై అసెంబ్లీలో శ్వేతపత్రం ప్రవేశపెట్టండి
- మీడియా పాయింట్‌లో కెటిఆర్ ఘాటు వ్యాఖ్యలు

## నిన్న-నేడు-రేపు... ఎప్పుడూ మహిళల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం: సీఎం చంద్రబాబు

- మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలని లక్ష్యమన్న సీఎం
- డ్వాక్రా మహిళలకు రూ.65 వేల కోట్ల రుణాలు అందిస్తామని వెల్లడి
- మహిళా భద్రతకు శక్తి యాప్, 164 శక్తి టీమ్స్ ఏర్పాటు చేస్తున్నట్టు వివరణ

2లో






## మారిషస్‌తో 8 ఒప్పందాలపై సంతకాలు

**న్యూఢిల్లీ:** భారత్, మారిషస్ తమ సంబంధాలను బుధవారం 'వ్యూహాత్మక భాగస్వామ్యం' స్థాయికి పెంచుకున్నాయి. వాణిజ్య, సాగరప్రాంత భద్రత సహా పలు రంగాల్లో సహకారం పెంపునకు ఎనిమిది ఒప్పందాలపై రెండు దేశాలు సంతకాలు చేశాయి. గ్లోబల్ సౌత్ అభివృద్ధి కోసం ఆశావహ పథకాన్ని ప్రధాని నరేంద్ర మోడీ ఆవిష్కరించారు. సంతకాలు జరిగిన ఒప్పందాల వల్ల సీమాంతర లావాదేవీలకు సంబంధించి జాతీయ కరెన్సీల వాడకాన్ని ప్రోత్సహించడానికి, సాగరప్రాంత డేటా పంచుకోవడానికి, మనీ లాండరింగ్‌పై పోరాటంలో సంయుక్తంగా కృషి చేయడానికి, ఎంఎస్ఎంఇ రంగంలో సహకారం పెంపొందించడానికి వీలు కలుగుతుంది. పోర్ట్ లూయిస్‌లో తన రెండు రోజుల పర్యటన రెండవ, ఆఖరి రోజు ప్రధాని మోడీ మారిషస్ జాతీయ దినోత్సవాలకు

మిగతా 2లో

## భారత్ పాక్ సరిహద్దులో విద్యుత్ ప్రాజెక్టుకు అనుమతి



భారత్, పాకిస్తాన్ సరిహద్దుకు చేరువలో పునరుపయోగ విద్యుత్ ప్రాజెక్టుకు అనుమతి మంజూరుపై బుధవారం లోక్‌సభలో ప్రతిపక్ష సభ్యులు, ముఖ్యంగా కాంగ్రెస్, డిఎంకె సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుంచి 'సంతృప్తికర సమాధానం రాకపోవడంతో' వారు ఆతరువాత సభలో నుంచి వాకౌట్ చేశారు. కాంగ్రెస్ సభ్యుడు మనీష్ తివారీ ప్రశ్నోత్తరాల సమయంలో ఒక అనుబంధ ప్రశ్న అడుగుతూ, జాతీయ భద్రత, ఇంధనశక్తి భద్రత కలసి సాగవలసి ఉంటుందని అన్నారు. పునరుపయోగ విద్యుత్ ప్రాజెక్టు అంతర్జాతీయ సరిహద్దు (ఐబి)కి ఒక కిలోమీటర్ సమీపం వరకు ఏర్పాటు అవుతుందని ఆయన చెప్పారు. భద్రత ప్రొటోకాల్ ప్రకారం, ఏ భారీ మౌలికవసతుల కల్పన ప్రాజెక్టు అయినా ఐబికి కనీసం పది కిలోమీటర్ల దూరంలో

మిగతా 2లో

# ఎంఎల్‌ఎల పనితీరుపై సిఎం సీరియస్

**రాజకీయాలంటే పిల్లలాట అనుకుంటున్నారా? చాలామంది సీరియస్‌గా పనిచేయడం లేదు ఎమ్మెల్యేలు, విప్‌లు పనితీరు మార్చుకోవాలి ఒకసారి గెలవడం గొప్పకాదు, మరోసారి అసెంబ్లీకి రావడమే గొప్ప వచ్చేనెల 6వ తేదీ నుంచి అన్ని జిల్లాల ఎంపిలు, ఎమ్మెల్యేలతో కలిసి లంచ్ మీటింగ్ ఎమ్మెల్యేలు సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండాలి సభ్యులు కచ్చితంగా సభకు రావాల్సిందే సీఎల్పీలో సిఎం రేవంత్ క్లాస్**

**హైదరాబాద్:** కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ప్రభు త్వ విప్‌ల పనితీరుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీలో విపక్ష బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు ఆందోళనలు చేస్తుంటే మీరేం చేస్తున్నారని ముఖ్యమంత్రి మండిపడ్డారు. సభలో వారు గవర్నర్ ప్రసంగాన్ని అడ్డుకు నే ప్రయత్నం చేస్తుంటే మీరు కనీసం స్పందించడం లేదని, నోరు మెదపడం లేదని, ఇది సరైన పద్ధతి కాదని సిఎం రేవంత్ అసహనం వ్యక్తంచేశారు. ఇకనైనా ప్రభుత్వ విప్‌లు పనితీరు మార్చుకోవాలని సిఎం రేవంత్ హెచ్చరించారు. ప్రతిపక్షాల విమర్శలను ధీటుగా ఎదుర్కొవాలని, సభ్యులు ఖచ్చితంగా సభకు రావాల్సిందేనని సిఎం సూచించారు. సీఎల్పీ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సభలో వ్యవహరించాల్సిన విధానంపై ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు సిఎం పలు సూచనలు చేశారు.

**నాగార్జునసాగర్ ఎమ్మెల్యే తీరుపై అసహనం...**

ఈ సందర్భంగా సిఎం రేవంత్ మాట్లాడుతూ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అందరూ అన్ని విషయాలు మాట్లాడాల్సిన అవసరంలేదని, తప్పకుండా ఒక్కో ఎమ్మెల్యే ఒక్కో అంశం పై మాట్లాడాలని సిఎం సూచించారు. నాగార్జునసాగర్ ఎమ్మెల్యే వ్యవహారంపై సిఎం రేవంత్ సీరియస్ అయ్యారు. సీఎల్పీ సమావేశం జరుగుతున్న సమయంలో జయవీర్ బయటకు వెళ్లారు. ఓ వైపు తాను ఇంత సీరియస్‌గా మాట్లాడుతుంటే జయవీర్ అలా వెళ్తున్నారు, ఇంత నాన్ సీరియస్‌గా ఉంటారా అని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఆయనపై సిఎం రేవంత్ అసహనం వ్యక్తం చేశారు.

**వచ్చే ఎన్నికల్లో ఎలా గెలవాలన్న ప్లాన్‌తో పనిచేయాలి...**

బిఆర్‌ఎస్ పట్ల మీరు మంచి ఉద్దేశ్యంతో ఉంటే మీపై బిఆర్‌ఎస్ వాళ్లు వచ్చే ఎన్నికల్లో అభ్యర్థిని పెట్టరనుకుంటున్నారా అని సిఎం వారితో పేర్కొన్నారు. బిఆర్‌ఎస్ గురించి మీకు చాలా తక్కువ తెలుసనీ, రాజకీయాలంటే పిల్లలాట అనుకుంటున్నారా, వచ్చే ఎన్నికల్లోనూ ఎలా గెలవాలన్న ప్లాన్‌తో పనిచేయాలని సిఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. చాలామంది సీరియస్‌గా పనిచేయడం లేదని, ఒకసారి గెలవడం గొప్పకాదు, మరోసారి అసెంబ్లీకి రావడమే గొప్పని ఆయన పేర్కొన్నారు.

**జిల్లాల వారీగా ఎమ్మెల్యేలతో సమావేశం అవుతా...**

ప్రజా ప్రభుత్వంలో ఇవి రెండో పూర్తి స్థాయి బడ్జెట్ సమావేశాలని, ఈ బడ్జెట్ సమావేశాలు అత్యంత కీలకమైనవని, 15 నెలల్లో ప్రజా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలపై పూర్తిగా చర్చించుకునేందుకు ఈ సమావేశాల్లో అవకాశం ఉందని సిఎం రేవంత్ ఎమ్మెల్యేలతో పేర్కొన్నారు. ఈ సమావేశాల్లో సభ్యులంతా సమన్వయంతో ముందుకెళ్లాలని, ఎమ్మెల్యేలు సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండాలని, జిల్లాల వారీగా ఎమ్మెల్యేలతో సమావేశం అవుతానని ఆయన తెలిపారు. వచ్చేనెల 6వ తేదీ నుంచి అన్ని జిల్లాల ఎంపిలు, ఎమ్మెల్యేలతో కలిసి లంచ్ మీటింగ్ పెట్టుకుందామని ఆయన తెలిపారు. అందరి పనితీరుపై చర్చిద్దామని ఆయన పేర్కొన్నారు. సభ్యులు కచ్చితంగా సభకు రావాల్సిందేనని, సంతకం పెట్టిపోతామంటే కుదరదని ఆయన పేర్కొన్నారు. ఫ్లోర్ కో ఆర్డినేషన్ పకడ్బందీగా చేయాలని ఎమ్మెల్యేలతో సిఎం రేవంత్ పేర్కొన్నారు. కాగా, అసెంబ్లీ లో బిఆర్‌ఎస్ సభ్యులు అందోళన చేయడంతో పాటు గవర్నర్ చేత కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధాలు చెప్పిస్తోందని బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఒకవైపు గవర్నర్ ప్రసంగిస్తుండగానే మరోవైపు బిఆర్‌ఎస్ సభ్యులు ఆందోళనలు చేసినా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, విప్‌లు సైలెంట్‌గా కూర్చోవడంపై సిఎం ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ప్రగతి వైపు రాష్ట్రం పయనం

రైతులకు ప్రయోజనం కల్పించామన్నారు. వరి రైతులకు రూ. 500 చొప్పున బోనస్ ఇస్తున్నామని చెప్పారు. రైతు నేస్తం అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. వ్యవసాయ కార్మికులకు ఏడాదికి రూ.12,000 ఇస్తున్నామన్నారు. 566 రైతు వేదికలను ఆడియో-విజువల్ మీడియా సమకూరుస్తూ ఏర్పాటు చేశామని గవర్నర్ చెప్పారు.

**తెలంగాణ భావోద్వేగం...** అభివృద్ధి, సమృద్ధికి దిక్సూచిగా ఉండేలా తెలంగాణ నమూనా ఉండాలని అన్నారు. తెలంగాణ భౌగోళిక ప్రాంతమే కాదు, ఒక భావోద్వేగం అని తెలిపారు. మహిళల చేతికి 1000 మెగావాట్ల సౌర విద్యుత్తు ప్రాజెక్టుల నిర్వహణ. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీ ఏర్పాటు ద్వారా యువతకు సాధికారత. అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా యువతకు అగ్రశ్రేణి శిక్షణ. సివిల్ సర్వీసు పరీక్షల ఆశావహుల కోసం రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం పథకం అన్నారు. యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్, స్పోర్ట్ వర్శిటీ ఏర్పాటుకు బిల్లు ఆమోదం, ప్రభుత్వ హాస్టళ్లలో డైట్ ఛార్జీలు 40 శాతం, కాస్మెటిక్ ఛార్జీలను 200 శాతం పెంచామన్నారు. ఆరోగ్యశ్రీ పథకం కవరేజిని రూ.10లక్షల వరకు పెంచామని తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు బిల్లు ప్రతిపాదించామని, ఎస్సీఉపవర్గీకరణ కోసం బిల్లును ప్రవేశపెట్టనున్నామని వివరించారు. 49,500 ఉద్యోగాలు కల్పించేలా దావోస్‌లో రూ.1,78,950 పెట్టుబడులు వచ్చాయని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ వివరించారు.

# ఇస్లామ్‌కు పూర్వమే గ్రంథాల్లో సంభాల్ ప్రస్తావన

1528లో అయోధ్యలో రామాలయాన్ని ధ్వంసం చేశారు' అని ఆయన తెలిపారు. ఆర్‌ఎస్‌ఎస్ అనుబంధ వారపత్రికలు 'ఆర్గనైజర్', 'పాంచజన్య' లక్నోలో నిర్వహించిన ఒక కార్యక్రమంలో యుపి సిఎం మాట్లాడుతూ, ఆ రెండు ఆలయాల కూల్చివేతలను 'ఒకే వ్యక్తి సాగించాడు' అని చెప్పారు. ఆలయం కూల్చివేసిన స్థలంలోనిదిగా కొందరు భావిస్తున్న ఒక మసీదుపై కోర్టు ఆదేశంతో సర్వే జరిగిన తరువాత సంభాల్‌లో గత నవంబర్‌లో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. 'మంథన్: కుంభమేళా, ఆతరువాత' పేరిట నిర్వహించిన ఈ కార్యక్రమంలో సభికులను ఉద్దేశించి ఆదిత్యనాథ్ ప్రసంగిస్తూ, 'నేను ఒక యోగిని. నేను ప్రతి వర్గాన్ని, సమాజాన్ని, ప్రార్థన విధానాన్ని గౌరవిస్తుంటాను. మీరు గోరఖ్‌నాథ్ పీఠాన్ని సందర్శించినట్లయితే, అక్కడ ఎవ్వరిపైనా వివక్ష లేదన్నది మీరు చూస్తారు. అన్ని కులాలు, మతాలు, వర్గాల ప్రజలు ఒకే చోట కలసి కూర్చొని భోజనం చేస్తుంటారు. మత అనుబంధాలు ఏవైనప్పటికీ అందరు సాధువులు కలసి భోజనం చేస్తుంటారు, పరస్పర మన్ననలు అందుకుంటుంటారు' అని చెప్పారు. 'సంభాల్ ఎల్లప్పుడూ యాత్రా స్థలమే. అక్కడ 68 పవిత్ర ప్రదేశాలు ఉన్నాయి. ఇంత వరకు మేము వాటిలో 18 ప్రదేశాలను తిరిగి పొందగలిగాం. అక్కడ 19 పురాతన బావులు ఉన్నాయి. వాటిని పునరుద్ధరించాం. 56 ఏళ్ల తరువాత మొట్టమొదటిసారిగా సంభాల్‌లో శివాలయంలో జలాభిషేకం జరుగుతోంది' అని ఆదిత్యనాథ్ తెలిపారు. ప్రతిపక్షాల గురించి ఆదిత్యనాథ్ ప్రస్తావిస్తూ, 'ఈ సదరు నేతలు అందరూ ఇంత కాలం ఏమి చేస్తున్నారు? మతం, కులం పేరిట వారు జనాన్ని విడదీయడంలో నిమగ్నమై ఉన్నారు' అని అన్నారు.

# రెండు సంవత్సరాల్లో వరంగల్‌లో ఫ్లైట్ ఎగురుతుంది : మంత్రి కోమటిరెడ్డి

మీడియాలో బిఆర్‌ఎస్ కుమ్మరిస్తుందన్నారు. కెసిఆర్ పాస్‌పోర్ట్ దొంగ , ఆయన అసెంబ్లీకి వస్తే హడావిడి ఎందుకని ఆయన ప్రశ్నించారు.

**అసెంబ్లీ సెక్రటరీపై మంత్రి పొన్నం అసహనం..** మంత్రి పొన్నం ప్రభాకర్ అసెంబ్లీ సెక్రటరీపై అసహనం వ్యక్తం చేశారు. జర్నలిస్టుల దగ్గర ఉన్న పాత అసెంబ్లీ పాస్‌లను పరిశీలించిన పొన్నం ఇంకా పాత కార్డులనే ఎందుకు కొనసాగిస్తున్నారని అసెంబ్లీ సెక్రటరీని మంత్రి పొన్నం ప్రశ్నించారు. ఇంకెప్పుడు ఈ కార్డులను మారుస్తారని సెక్రటరీని మంత్రి పొన్నం అడిగారు. త్వరలోనే దీనిపై నిర్ణయం తీసుకుంటామని మంత్రి పొన్నం విలేకరులకు హామీనిచ్చారు.

# గవర్నర్ ప్రసంగమా.. గాంధీభవన్‌లో ప్రెస్‌మీటా?

**హైదరాబాద్:** రాష్ట్ర శాసనసభలో గవర్నర్ చేసిన ప్రసంగం పూర్తిగా ప్రాథమికంగా రాసిన ఒక ప్రెస్ నోట్‌లా ఉందని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యానించారు. గవర్నర్ ప్రసంగం చేసినట్లు అనిపించడం లేదని, గాంధీభవన్‌లో ప్రెస్‌మీట్‌లో మాట్లాడినట్లు ఉంద ని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. తెలంగాణ అసెం బ్లీ బడ్జెట్ సమావేశాల ప్రారంభంలో భాగంగా గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఉభయ సభలను ఉద్దేశించి బుధవారం చేసిన ప్రసంగంపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో బుధవారం కెటిఆర్ మాట్లాడుతూ గత 15 నెలల పాలనలో ప్రభుత్వ పాలన పూర్తిగా విఫలమైతే ఒక్క విషయం కూడా నిజం చెప్పకుండా అన్నీ గవర్నర్ చేత అబద్ధాలు చెప్పించారని ధ్వజమెత్తారు. అసలు గవర్నర్ ప్రసంగానికి దశ, దిశా లేదని వ్యాఖ్యానించారు. దశ దిశ లేని కేవలం డబ్బాలో గులకరాళ్లు వేసి ఊపితే ఎలాంటి శబ్దం వస్తుందో అలాంటి పరిస్థితే తప్పా మరోమాట లేదని కెటిఆర్ విమర్శల దాడి చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతకానితనం వల్ల రాష్ట్రంలో పంటలు ఎండిపోయి రైతులు తీవ్ర ఆందోళనలో ఉంటే ఒక్క మాట కూడా ప్రసంగంలో లేదని అన్నారు. కెసిఆర్‌పై కోపంతో మేడిగడ్డకు మరమ్మతులు చేయలేదని కెటిఆర్ ఆరోపించారు. బీసీలను కులగణన పేరుతో వంచించి, అవమానించారని అన్నారు. ఈ విషయాన్ని తాము చెప్పడం లేదని ఓ కాంగ్రెస్ ఎమ్మెల్సీ అంటే అందుకు ఆయనను సస్పెండ్ చేశారని అన్నారు. కుల గణన పేరుతో బీసీలను వంచించి, మోసం చేసి బీసీల సంఖ్యను తగ్గిస్తే. ఏదో ఉద్ధరించినట్లు సోషల్ జస్టిస్ అని గవర్నర్ నోటివెంట అబద్ధాలు చెప్పించడం సిగ్గుచేటని పేర్కొన్నారు.

**కాంగ్రెస్ తల్లి, రాహుల్ తండ్రి విగ్రహాలను గాంధీ భవన్‌కు పుంపుతాం**

కాంగ్రెస్ తల్లి విగ్రహాన్ని తీసుకువచ్చి సెక్రటేరియట్లో పెట్టి, రాహుల్ తండ్రి విగ్రహాన్ని సెక్రటేరియట్ ముందు పెట్టి అదేదో గొప్ప పని చేసినట్లు, తెలంగాణకు ఏదో ఉద్ధరించినట్లు సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారని కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. కాంగ్రెస్ తల్లిని, రాహుల్ గాంధీ తండ్రి విగ్రహాన్ని మంచిగా భద్రంగా ప్యాక్ చేసి గాంధీ భవన్‌కు మూడేళ్ల తర్వాత పంపిస్తామని, మీరు ఎక్కడ పెట్టుకుంటారో అక్కడ పెట్టుకోవాలని చురకలు వేశారు.

**దావోస్ పెట్టుబడులపై శ్వేతపత్రం ప్రవేశపెట్టాలి**

సిఎం రేవంత్‌రెడ్డికి చిత్తశుద్ధి, ప్రభుత్వానికి దమ్ముంటే దావోస్ పెట్టుబడులపై అసెంబ్లీలో శ్వేతపత్రం ప్రవేశపెట్టాలని కెటిఆర్ డిమాండ్ చేశారు. 'ఆరు గ్యారంటీల్లో ఒక గ్యారంటీ అమలు చేయకుండా 420 హామీల్లో ఒక్క హామీ అమలు చేయకుండా ఇవాళ కొత్త ప్రాజెక్టుకు ఇటుక పెట్టకుండా 1.62 లక్షల కోట్ల అప్పు చేసినందుకు గవర్నర్ ఏ మన్నా మందలిస్తరేమోనని భావించామని, అయి తే అందుకు విరుద్ధంగా గవర్నర్ ప్రసంగం సాగిందని ఆరోపించారు. దావోస్‌లో రూ.1.79 లక్షల కోట్ల పెట్టుబడులని మరోసారి గవర్నర్ అబద్ధాలు చెప్పించారు' అంటూ తీవ్రంగా ధ్వజమెత్తారు. నిర్మాణ రంగం కుదేలైనా అసెంబ్లీలో ప్రసంగంలో మాత్రం గొప్పలు చెప్పారని అన్నారు. ప్రీమియర్ ఎనర్జీస్ అనే కంపెనీ రూ.1700 కోట్ల పెట్టుబడి ఏపీకి తరలిపోయిందని గుర్తు చేస్తూ, వాస్తవాలు ఇలా ఉంటే రూ.1.79 లక్షల కోట్లు కాదు కదా, ఈ ప్రభుత్వం ఎంత అసమర్థ ప్రభుత్వం అంటే కొత్తగా ఒకరు పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వచ్చే పరిస్థితి లేదని విమర్శించారు. కాంగ్రెస్ నేతల ఆర్‌ఆర్ ట్యాక్సులు. కమీషన్లు, వీళ్ల దాడికి తట్టుకోలేక నిర్మాణరంగం కుదేలైందని ఆరోపించారు. కమీషన్ తప్పా విజన్ లేని ప్రభుత్వం రేవంత్‌రెడ్డి ప్రభుత్వమని విమర్శించారు. దేశంలో బహుశా ఏ రాష్ట్ర సచివాలయంలో జరగని అత్యంత ఘోరమైన, నీచమైన ఘటన మన రాష్ట్ర సెక్రటేరియట్లో జరిగిందని అన్నారు. 20 శాతం కమిషన్ ఇవ్వందే ఇక్కడ బిల్లులు వస్తలేవని చెప్పి కాంట్రాక్టులు ఆర్థికశాఖ మంత్రి, ఉప ముఖ్యమంత్రి చాంబర్ ఎదుట ధర్నా చేసే పరిస్థితి రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ జరుగలేదని తెలిపారు. ఢిల్లీకి మూటలు పంపుతూ ఇక్కడ చిన్న కాంట్రాక్టర్లను, సర్పంచ్‌లను వేధిస్తున్న ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు.

# భారత్ పాక్ సరిహద్దులో విద్యుత్ ప్రాజెక్టుకు అనుమతి

ఉండాలని ఆయన అన్నారు. ప్రతిపాదిత ప్రాజెక్టుకు ఏ సడలింపు అయినా మంజూరు చేశారా అని తివారీ అడిగారు. ఏ ప్రతిపాదనకైనా అనుమతులు, లైసెన్సులు కేంద్రం, రాష్ట్రం, సంబంధిత ఏజెన్సీల నుంచి ఆమోదం పొందిన తరువాతే మంజూరు అవుతుంటాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. దేశంలో పునరుపయోగ విద్యుత్ ఉత్పత్తి పట్ల ప్రభుత్వం ఆసక్తితో ఉందని నూతన, పునరుపయోగ విద్యుత్ శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి తెలియజేశారు. లైసెన్సుల జారీకి, అనుమతి మంజూరుకు ముందు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, సంబంధిత ఏజెన్సీల నుంచి ఆమోదముద్ర కోరినట్లు మంత్రి తెలిపారు. మంత్రి సమాధానంతో సంతృప్తి చెందని కాంగ్రెస్ సభ్యులు జాతీయ భద్రతపై నినాదాలు చేసి, సభ మధ్యంలోకి దూసుకుపోయారు. వారు డిఎంకె సభ్యులతో పాటు ఆతరువాత వాకౌట్ చేశారు.

# మొక్కల ఉనికిని దెబ్బతీస్తున్న ప్లాస్టిక్.. 2040 నాటికి ప్రపంచంలో ఆహార సంక్షోభం!



**న్యూఢిల్లీ :** మైక్రోప్లాస్టిక్‌లు మొక్కల కిరణజన్య సంయోగ క్రియను దెబ్బతీస్తున్నాయని, 2040 నాటికి 40 కోట్ల మంది ఆకలితో అలమటించే ప్రమాదముందని చైనా పరిశోధకుల అధ్యయనంలో వెల్లడైంది. నాన్జింగ్ యూనివర్సిటీ అధ్యయనం ప్రకారం, కాలుష్యం వల్ల మక్కలు, వరి, గోధుమ తదితర పంటలు ఉనికిలో లేకుండా పోతున్నాయని, ప్రధాన పంటల్లో 4 నుంచి 14 శాతం వరకు నష్టపోతున్నాయని పరిశోధకులు అంచనా వేశారు. 2058 నాటికి ప్రపంచ జనాభా 1,000 కోట్లకు చేరుకోనున్న నేపథ్యంలో సరిపడా ఆహారాన్ని ఉత్పత్తి చేయటం సవాల్‌గా మారుతుందని హెచ్చరించారు. దీంతో ప్రపంచ ఆహార భద్రతకు తీవ్ర ముప్పు పొంచి వుందని, కాలుష్య కారణంగా ఆహార సరఫరా గణనీయంగా తగ్గుతుందని వారు తెలిపారు. ఇప్పటికే (2022నాటికి) ఆకలి సంక్షోభం పెరగటంతో 70 కోట్ల మందిపై దాని ప్రభావం పడిందని, మైక్రోప్లాస్టిక్స్ కాలుష్యం ఇదే విధంగా సాగితే తీవ్ర ముప్పు వాటిల్లుతుందని అధ్యయనం పేర్కొన్నది.

# మారిషస్‌తో 8 ఒప్పందాలపై సంతకాలు

ముఖ్య అతిథిగా హాజరయ్యారు. భారత నౌకాదళం యుద్ధ నౌక, భారత వైమానిక దళం (ఐఎఎఫ్) ఆకాశ్ గంగ స్కైడైవింగ్ బృందంతో పాటు భారత సాయుధ దళాల బృందం కూడా ఆ ఉత్సవాల్లో పాల్గొన్నది. మారిషస్ ప్రధాని నవీన్‌చంద్ర రామ్‌గూలామ్‌తో చర్చల అనంతరం ప్రధాని మోడీ గ్లోబల్ సౌత్ కోసం భారత కొత్త ధ్యేయాన్ని ప్రకటించారు. ఆయన దానికి 'మహాసాగర్' లేదా 'మ్యూచువల్ అండ్ హొలిస్టిక్ అడ్వాన్స్‌మెంట్ ఫర్ సెక్యూరిటీ అండ్ గ్రోత్ అక్రాస్ రీజియన్స్' (ప్రాంతాల వ్యాప్తంగా భద్రత, వృద్ధి కోసం పరస్పర, సంపూర్ణ ఆధునికీకరణ) అని నామకరణం చేశారు. హిందూ మహాసముద్రంలో తన ప్రభావం విస్తరణకు చైనా అవిశ్రాంతంగా ప్రయత్నాలు చేస్తున్న నేపథ్యంలో దానిని కట్టడి చేసేందుకు విధానపరమైన దృక్పథంగా ఆ ధ్యేయాన్ని అభివర్ణించారు. స్వేచ్ఛాయుత, సార్వత్రికమైన, భద్రమైన, సురక్షితమైన హిందూ మహాసముద్ర ప్రాంతం భారత్, మారిషస్‌లకు ఉమ్మడి ప్రాధాన్యం అని, రక్షణ సహకారం, సాగరప్రాంత భద్రత రెండు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యంలో ముఖ్యమైన భాగం అని తాను, రామ్‌గూలామ్ అంగీకరించామని మోడీ వెల్లడించారు. 'మారిషస్ ప్రత్యేక ఆర్థిక మండలం భద్రతలో పూర్తి సహకారం అందించేందుకు మేము నిబద్ధులమై ఉన్నాం' అని ప్రధాని మోడీ తన మీడియా ప్రకటనలో తెలియజేశారు. 2015లో మారిషస్‌లో తన పర్యటన సమయంలో న్యూఢిల్లీ 'సాగర్' లేదా 'సెక్యూరిటీ అండ్ గ్రోత్ ఫర్ ఆల్ ఇన్ ది రీజియన్' (ఈ ప్రాంతంలో అందరికీ భద్రత, వృద్ధి) విధానాన్ని ప్రకటించిన పది సంవత్సరాల అనంతరం కొత్త పథకం ఆవిష్కరణ చోటు చేసుకున్నది. హిందూ మహాసముద్ర ప్రాంతంతో భారత్ సంబంధాలకు ఆ విధానం మూల స్తంభంగా నిలచింది. 'ఈ మొత్తం ప్రాంతం సుస్థిరత, సౌభాగ్యం కోసం సాగర్ ధ్యేయాన్ని ముందుకు తీసుకువెళ్లాం. దీనిని సాగర్‌ను మించి మరింత ముందుకు తీసుకువెళ్లేందుకు గ్లోబల్ సౌత్ కోసం మా ధ్యేయం 'మహాసాగర్' అవుతుందని చెప్పాలని అనుకుంటున్నాను' అని ప్రధాని మోడీ తన మీడియా ప్రకటనలో తెలిపారు. మారిషస్‌లో పార్లమెంట్ కొత్త భవనం నిర్మాణంలో న్యూఢిల్లీ సహకరిస్తుందని, అది 'ప్రజాస్వామ్య మాతృభూమి' నుంచి ఈ ద్వీప దేశానికి ఒక కానుక అని కూడా భారత ప్రధాని తెలియజేశారు. రెండు దేశాల మధ్య వ్యూహాత్మక సహకారం గురించి మోడీ ప్రస్తావిస్తూ, మారిషస్ కోస్ట్ గార్డ్ అవసరాలు తీర్చడానికి సాధ్యమైన సహాయం అందజేయనున్నట్లు, మారిషస్‌లో ఒక పోలీస్ అకాడమీ, జాతీయ సాగరప్రాంత సమాచార పంపిణీ కేంద్రం ఏర్పాటులో న్యూఢిల్లీ సాయపడనున్నట్లు తెలిపారు. చాగోస్ విషయంలో మారిషస్ సర్వసత్తాక ప్రతిపత్తిని తాము పూర్తిగా గౌరవిస్తామని మోడీ తెలియజేశారు. హిందూ మహాసముద్రంలో చాగోస్ దీవులపై యుకెతో పరస్పర ప్రయోజనకర ఒప్పందానికి రావడంలో మారిషస్ కృషికి భారత్ మద్దతు ఇస్తున్నది. పశ్చిమ హిందూ మహాసముద్రంలో ద్వీప దేశమైన మారిషస్‌తో భారత్‌కు దీర్ఘకాలంగా సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. ఆ ద్వీప దేశం జనాభా 12 లక్షల్లో సుమారు 70 శాతం వరకు భారత సంతతివారే ఉండడం భారత్ ప్రత్యేక సంబంధాలకు కీలక కారణం. కాగా, 2005 నుంచి భారత్ మారిషస్‌కు అతిపెద్ద వాణిజ్య భాగస్వామ్య దేశాల్లో ఒకటిగా ఉన్నది.

# నిన్న-నేడు-రేపు... ఎప్పుడూ మహిళల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం: సీఎం చంద్రబాబు

మహిళా సాధికారతతోనే సుస్థిర అభివృద్ధి సాధ్యమని... టీడీపీది, మహిళలది అన్నాచెల్లెళ్ల బంధం అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. శాసనసభలో మహిళా సాధికారతపై ఆయన మాట్లాడుతూ, టీడీపీ ఆవిర్భావం నుంచే మహిళాభ్యున్నతికి కృషి జరిగిందని, నిన్న, నేడు, రేపు ఎల్లప్పుడూ వారి అభివృద్ధికి కట్టుబడి ఉంటామని ఉద్ఘాటించారు. గతంలో ఎన్టీఆర్ మహిళలకు ఆస్తి హక్కు కల్పించారని, తాను డ్వాక్రా సంఘాలను స్థాపించి వారి ఆర్థికాభివృద్ధికి బాటలు వేశామని చంద్రబాబు గుర్తు చేశారు. రానున్న సంవత్సరంలో లక్షా 75 వేల మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ప్రపంచం నాగరికత వైపు పయనిస్తున్నా, నేటికీ మహిళలపై వివక్ష కొనసాగడం బాధాకరమని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళాభ్యున్నతికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆదర్శంగా నిలవాలని, రాజకీయాల్లో ప్రజలకు జవాబుదారీగా ఉండాలని సూచించారు. అమరావతి నేడు నిలబడి ఉందంటే అది మహిళలు చూపిన చొరవ వల్లే సాధ్యమైందని చంద్రబాబు అన్నారు. 29 వేల మంది రైతులు 34 వేల ఎకరాల భూమిని రాజధాని కోసం స్వచ్ఛందంగా ఇచ్చారని గుర్తు చేశారు. మూడు రాజధానుల పేరుతో గత ప్రభుత్వం మూడు ముక్కలాట ఆడిందని, అమరావతి కోసం భూములిచ్చిన రైతులను అవహేళన చేసిందని విమర్శించారు. ఐదేళ్లపాటు అమరావతి మహిళలు వీరవనితల్లా పోరాడారని, వారి ఇళ్లపై డ్రోన్‌లు ఎగరవేసి పైశాచికానందం పొందారని ధ్వజమెత్తారు.

మహిళలను విద్యాపరంగా ప్రోత్సహించేందుకు ఎన్టీఆర్ 1983లో పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఏర్పాటు చేశారని, ప్రతి కిలోమీటరుకు ప్రాథమిక పాఠశాల, ప్రతి మూడు కిలోమీటర్లకు అప్పర్ ప్రైమరీ, ప్రతి ఐదు కిలోమీటర్లకు హైస్కూల్, మండలానికి ఒక జూనియర్ కాలేజీ, ప్రతి డివిజన్‌కు ఇంజినీరింగ్ కాలేజీ, ప్రతి జిల్లాకు మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేశామని చంద్రబాబు వివరించారు. 1995లో తాను ముఖ్యమంత్రి అయ్యాక విద్యా, ఉద్యోగాలు, రాజకీయాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు పెట్టాలని నిర్ణయించానని గుర్తు చేశారు.

ఆడపిల్ల పుడితే మహాలక్ష్మిగా భావించి రూ.5 వేలు బ్యాంకులో డిపాజిట్ చేసి, 18 ఏళ్ల తర్వాత ఆ డబ్బులను కానుకగా ఇచ్చామని తెలిపారు. 8, 9, 10 తరగతి విద్యార్థినులకు ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేశామని, ప్రతిభా భారతికి స్పీకర్‌గా అవకాశం ఇచ్చి మహిళలందరినీ గౌరవించామని అన్నారు. ప్రస్తుతం దేశ రాష్ట్రపతి, ఆర్థిక మంత్రి మహిళలేనని, తమ ప్రభుత్వంలో ముగ్గురు మహిళా మంత్రులు ఉన్నారని, 175 ఎమ్మెల్యే స్థానాల్లో 21 మంది మహిళా ఎమ్మెల్యేలు ఉన్నారని పేర్కొన్నారు.

ఎన్టీఆర్ 8 శాతంతో మొదలుపెట్టిన మహిళా రిజర్వేషన్లను తాను 33 శాతానికి చేర్చానని, ఇటీవల చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల బిల్లుకు ఆమోదం లభించిందని చంద్రబాబు అన్నారు. రిజర్వేషన్లు అమలైతే చట్టసభకు 75 మంది మహిళా ఎమ్మెల్యేలు ఉంటారని తెలిపారు. కట్టెల పొయ్యిపై తన తల్లి పడుతున్న కష్టం చూసి దీపం పథకం తెచ్చానని, దేశంలో అత్యధికంగా 65 లక్షల గ్యాస్ కనెక్షన్లు ఇచ్చామని, దీపం 2 కింద మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తున్నామని చెప్పారు.

పసుపు కుంకుమ కింద ఒక్కో డ్వాక్రా మహిళకు రూ. 10 వేల చొప్పున రూ.9,689 అందించామని, స్త్రీ నిధి కింద రూ. 4,440 కోట్ల ఆర్థిక సాయం చేశామని గుర్తు చేశారు. తల్లిబిడ్డా ఎక్స్‌ప్రెస్, ఎన్టీఆర్ బేబీ కిట్స్, తల్లికి వందనం, అన్న అమృత హస్తం, బాలామృతం, బాలికలకు రక్ష, పెళ్లికానుక, గిరి గోరుముద్దలు, ఫుడ్ బాస్కెట్, మహిళలకు 11 రకాల ఉచిత వైద్య పరీక్షలు, మహిళల గౌరవాన్ని కాపాడేందుకు మరుగుదొడ్లు, సామూహిక శ్రీమంతాలు నిర్వహించామని తెలిపారు. 2014-2019 మధ్య డ్వాక్రా మహిళలకు రూ. 8,500 కోట్లు రుణమాఫీ చేశామని, ఈ 9 నెలల్లో 7,338 స్వయం సహాయక సంఘాలను, 18 జిల్లా అర్బన్ సమాఖ్యలను ఏర్పాటు చేశామని చంద్రబాబు అన్నారు. 4,91,221 మంది డ్వాక్రా గ్రూపులకు రూ.4,217 కోట్ల స్త్రీ నిధి రుణాలు ఇచ్చామని, బ్యాంకు లింకేజీ ద్వారా 51 లక్షల మందికి గ్రామీణ ప్రాంతాల్లో రూ.29,486 కోట్లు, పట్టణ ప్రాంతాల్లో రూ. ఒక లక్షా 4 వేల 578 కోట్లు, మెప్మా గ్రూపులకు రూ. 13,860 కోట్లు ఇచ్చామని చెప్పారు. వచ్చే ఏడాదికి 15 వేల కోట్ల రుణాలు అందించడం లక్ష్యంగా పెట్టుకున్నామని, సెర్ప్ కింద డ్వాక్రాలో గ్రామీణ ప్రాంతాల్లో 8 లక్షల 48 వేల 497 సంఘాలు ఉండగా, వీటిలో 88 లక్షల 31 వేల 116 మంది సభ్యులు ఉన్నారని, వారంతా రూ. 33 వేల 942 కోట్లు రుణాలు తీసుకున్నారని, వచ్చే ఏడాదికి రూ. 50 వేల కోట్లు రుణాలు టార్గెట్ పెట్టుకున్నామని తెలిపారు. సఖి నివాస్ కింద 23 వర్కింగ్ ఉమెన్ హాస్టళ్లు ఏర్పాటు చేశామని, 4,500మంది అందులో నివాసం ఉంటున్నారని, పబ్లిక్ ప్లేస్‌లలో 304 బేబీ ఫీడింగ్ సెంటర్లు ఏర్పాటు చేశామని, 5 లక్షల 544 మందికి బాల సంజీవని పథకం ద్వారా లబ్ధి చేకూరుస్తున్నామని చంద్రబాబు అన్నారు. ఎన్టీఆర్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ల ద్వారా కుట్టు మిషన్లు, బ్యూటీ థెరపీ, నర్సింగ్, డేటా ఎంట్రీ ఆపరేటర్లకు ట్రైనింగ్ ఇస్తున్నామని చెప్పారు.

63 లక్షల 36 వేల 932 మందికి పెన్షన్లు ఇస్తుండగా, అందులో 50 శాతంపైగా మహిళలేనని తెలిపారు. 37 లక్షల 39 వేల 522 మంది మహిళలు పెన్షన్లు అందుకుంటున్నారని, ఒక్క మహిళలకే పెన్షన్ల కింద నెలకు రూ.1,543 కోట్లు ఖర్చు చేస్తున్నామని అన్నారు. లక్షా 77 వేల 523 మంది ఒంటరి మహిళలకు పెన్షన్లు ఇస్తున్నామని, గతంలో ఎవ్వరూ ఇలా ఇవ్వలేదని, భర్త చనిపోతే వితంతు పెన్షన్ అందేది కాదని, ఒంటరి మహిళలకు అండగా నిలబడాలనే ఉద్దేశంతో వితంతు పెన్షన్లు ప్రవేశపెట్టామని తెలిపారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తయారుచేసేందుకు 24 సంస్థలతో ఒప్పందాలు చేసుకున్నామని, వ్యవసాయ, వ్యవసాయేతర ఉత్పత్తులపై డ్వాక్రా మహిళలకు శిక్షణ ఇవ్వడానికి ఒప్పందం జరిగిందని, అమూల్ వలే మహిళలు తయారుచేసే ఉత్పత్తులకు ఒక బ్రాండ్ తీసుకొచ్చి ప్రమోట్ చేస్తే అంతర్జాతీయంగా మంచి పేరు వస్తుందని చంద్రబాబు అన్నారు.

మన ఆడబిడ్డలు తయారుచేసే ఉత్పత్తులు ప్రపంచంలోని అన్ని మార్కెట్లలో పెడతామని, బనానా ఫైబర్ తో బ్యాగులు, శారీస్, బొమ్మలు తయారు చేస్తున్నారని, గుర్రపు డెక్కతో కూడా బ్యాగులు తయారు చేస్తూ సంపద సృష్టిస్తున్నారని తెలిపారు. ర్యాపిడోతో ఒప్పందం చేసుకున్నామని, వెయ్యి ఎలక్ట్రిక్ వాహనాలను మహిళలే నడపనున్నారని, దీని ద్వారా మహిళలకు అదనపు ఆదాయం వస్తుందని, హెూమ్ ట్రయాంగిల్ యాప్ ద్వారా మహిళలకు ఆన్ లైన్ ట్రైనింగ్ ఇప్పిస్తామని, నేషనల్ అప్రెన్ షిప్ స్కీమ్ కింద 25 వేలమందికి ఎంపిక చేసి శిక్షణ ఇప్పించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, అలీప్ సంస్థ విజయవాడ, అనాకపల్లి, కుప్పంలో ఇండస్ట్రియల్ పార్క్ పెట్టనున్నారని, లక్షా 50 వేల మందికి కుట్టుమిషన్లు ఇప్పిస్తున్నామని అన్నారు. చివరగా, మహిళా భద్రత, హక్కులు, గౌరవానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తామని, మారుమూల పల్లెలో ఉండే ఆడబిడ్డ పట్టణాలకు వచ్చి గౌరవంగా ఉద్యోగం చేసుకునేలా చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.

## ఢిల్లీలో జరిగే జాతీయ మహిళ సదస్సును విజయవంతం చేయండి



**సత్యమేవ జయతే/హత్నూర:** ఈనెల 18 19 న ఢిల్లీలో జరిగే జాతీయ మహిళా సదస్సును విజయవంతం చేయాలని సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని దౌల్తాబాద్ లో బీసీ సంఘం మండల అధ్యక్షులు శ్రీశైలం యాదవ్ అన్నారు. బుధవారం మహిళా సదస్సు గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టసభల్లో మహిళలకు 33% రిజర్వేషన్ బీసీ మహిళలకు 50% రిజర్వేషన్ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. బీసీ మహిళలకు సబ్ కోట రాజ్యాంగబద్ధంగా రక్షణ కల్పించాలని దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని బీసీలకు ప్రత్యేకంగా మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని ఆయన పేర్కొన్నారు. మహిళా సదస్సు దేశంలోని 18 రాష్ట్రాల మహిళలు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ఎంపీలు మహిళా ఎంపీలు విద్యావేత్తలు మేధావులు హాజరవుతారని అందుకు బీసీ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం ఉపాధ్యక్షులు బట్టు మారుతి రాజు, మధు, సతీష్, రామాచారి, లింగం, రాజు, దుర్గేష్,సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

### ఫుట్ బాల్ పోటీలకు ఈ తక్షిల విద్యార్థులు ఎంపిక



**సత్యమేవజయతే నారాయణఖేడ్**రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ పోటీలకు ఈ తక్షిల విద్యార్థులు ఎంపిక కావడం జరిగింది. ఉమ్మడి మెదక్ జిల్లాలో జరిగిన ఎస్ ఈఎఫ్ఐ ఫుట్ బాల్ సెలక్షన్స్ లో ఉత్తమ ప్రతిభ ఘనపరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్టు. సాయిస్ఫూర్తి, రాకప్రియ ఎంపిక అయినట్టు స్కూల్ ప్రిన్సిపల్ అవిక శెట్టి మరియు స్కూల్ కరస్పాండెంట్ శరత్ కుమార్ తెలిపారు. ఈనెల 14 నుండి 16 వరకు వనపర్తి లో జరగబోయే పోటీలలో పాల్గొంటారని తెలిపారు. వీరిని అభినందిస్తూ పిఈటి శ్రీనాథ్ ను తోటి ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు

### ఈనెల 23 నుంచి పలుకు పోచమ్మ జాతర ఆలయ కమిటీ చైర్మన్ మల్లా గౌడ్



సత్యమేవ జయతే,/హత్నూర: సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం షేర్ ఖాన్ పల్లి గ్రామ శివారులో వెలసిన శ్రీ పలుగు పోచమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు ఈనెల 23 నుంచి 25 వరకు జరగనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ మల్లా గౌడ్ తెలిపారు. బుధవారం ఆలయం వద్ద జాతర గోడ పోస్టర్ లను ఆవిష్కరించారు అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 23వ తేదీన అమ్మవారికి ప్రత్యేక పూజలు రేణుక ఎల్లమ్మ కళ్యాణోత్సవం జరుగుతుందని, 24న అగ్నిగుండాలు బోనాలు, 25న బండ్లు తిరుగుతాయని చైర్మన్ తెలిపారు. భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అమ్మవారి జాతర బ్రహ్మోత్సవాలను అత్యంత వైభపితంగా నిర్వహించనున్నట్లు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సీఈవో దేవనాలు, ధర్మకర్తలు దశరథ్, లక్ష్మా గౌడ్, స్వామి, శంకరయ్య, స్వరూప, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ రాష్ట్ర శాసనసభ, శాసనమండలి సంయుక్త సమావేశంలో ఉభయ సభల గౌరవ సభ్యులను ఉద్యేశించి ప్రసంగించిన తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణుదేవ్ వర్మ





సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా..శాసనసభకు విచ్చేసిన గవర్నర్ గారికి సాదరంగా స్వాగతం పలికిన తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు లేజిస్లేచర్ సెక్రటరీ డా. వి. నరసింహా చార్యులు. తదితరులు పాల్గొన్నారు

# భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయ బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్ విడుదల...

### ఆలయ కమిటీ చైర్మన్ మద్ది ప్రతాప్ రెడ్డి...



సత్యమేవ జయతే – గుమ్మడిదల శైవ క్షేత్రమైనటువంటి భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయ బ్రహ్మోత్సవాల వాల్పోస్టర్ ఆలయ కమిటీ చైర్మన్ మద్ది ప్రతాప్ రెడ్డి ధర్మకర్తల మండలి సభ్యులతో కలిసి బుధవారం ఆలయ ప్రాంగణంలో ప్రారంభించారు ఈ సందర్భంగా మద్ది ప్రతాపరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలోని పేరు ప్రఖ్యాతలు గాంచినటువంటి శైవ క్షేత్రం భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయం బ్రహ్మోత్సవాలు మార్చ్ 19 బుధవారం నుండి 27 గురువారం వరకు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు ముఖ్యంగా ఈనెల 23 ఆదివారం రాత్రి అగ్నిగుండాలు, స్వామి వారి కళ్యాణం 24 సోమవారం 11:45 గంటలకు రథోత్సవం 25 మంగళవారం రాత్రి వేళలో కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నామని తెలిపారు

నూతనంగా కొలువు దిగినటువంటి దేవాదాయ ధర్మాదాయ శాఖ ధర్మకర్తల మండలి ప్రథమ సమావేశం నిర్వహించుకుని ప్రతి ఏటా నిర్వహిస్తున్నటువంటి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రతి ఒక్కరి సలహాలు సూచనలు తీసుకొని భారీ ఎత్తున బ్రహ్మోత్సవాలు నిర్వహించాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా భారీ ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ కార్యనిర్వాహణ అధికారి పి శశిధర్ గుప్తా తెలిపారు భారీ సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి కార్యక్రమాలను దర్శించుకొని తీర్థప్రసాదాలు తీసుకోవాలని సూచించారు కార్యక్రమంలో ఆలయ కమిటీ ధర్మకర్తలు మాజీ ఆలయ కమిటీ చైర్మన్లు గటాటి భద్రప్ప, ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, ఆలయ పర్యవేక్షకులు సోమయ్య, సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు

# మాదిగలను మోసం చేసిన రేవంత్ రెడ్డిని సమాధి చేస్తాం.. ఎంఎస్ఎఫ్ హెచ్చరిక







సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : మాదిగ విద్యార్థులు, నిరుద్యోగులను నమ్మించి మోసం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రాజకీయంగా సమాధి చేస్తామని ఎంఎస్ఎఫ్ నాయకులు హెచ్చరించారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టం కాకముందే వివిధ పోటీ పరీక్షల ఫలితాలు ఇవ్వడాన్ని నిరసిస్తూ ఉస్మానియా యూనివర్సిటీలోని ఆర్ట్స్ కళాశాల ఆవరణలో ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు బుధవారం రెండో రోజుకు చేరుకున్నాయి. పోలీసులు టెంట్ వేసేందుకు అనుమతించకపోవడంతో మండుటెండలో నల్లని గొడుగులతో విద్యార్థులు దీక్ష ప్రారంభించారు. అంతలోనే పోలీసులు రంగ ప్రవేశం చేసి దీక్షను భగ్నం చేశారు. దీక్షలో కూర్చున్న విద్యార్థి నేతలను అదుపులోకి తీసుకొని బొల్లారం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఎంఎస్ఎఫ్ నాయకులు మాట్లాడుతూ.. మందకృష్ణ మాదిగ నాయకత్వంలో గత మూడు దశాబ్దాల పోరాటంతో సాధించిన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను, మాదిగ జాతి నోటికాడి ముద్దను రేవంత్ రెడ్డి ప్రభుత్వం దూరం చేస్తోందని మండిపడ్డారు. ఆయనను మాదిగ జాతి రాజకీయంగా భూస్థాపితం చేస్తుందని అన్నారు. అందరికంటే ముందే తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తామని నిండు అసెంబ్లీలో మాట ఇచ్చిన రేవంత్ రెడ్డి నేడు మాదిగ జాతికి ద్రోహం చేస్తూ మాలల కుట్రలు, ఒత్తిళ్లకు లొంగి వర్గీకరణ లేకుండా ఫలితాలను ప్రకటిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రూప్1, గ్రూప్2, గ్రూప్ 3, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్, మిగతా అన్ని ఉద్యోగ ఫలితాలను తక్షణమే నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. వర్గీకరణ చేయకుండా ఉద్యోగ భర్తీ చేయడం వలన మాదిగలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని వాపోయారు. ఉద్యోగాల భర్తీ పూర్తయ్యాక వర్గీకరణ జరిగినా మాదిగ జాతికి అందే ఫలితం శూన్యమని అభిప్రాయపడ్డారు. తక్షణమే ఉద్యోగ భర్తీ ఫలితాలను నిలుపుదల చేసి వర్గీకరణ చట్టం చేయాలి అని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని విశ్వవిద్యాలయాలలో ఈ నిరసన కార్యక్రమాలు కొనసాగుతున్నాయని, వర్గీకరణ చట్టం అయ్యేంతవరకు తమ నిరసనను ఆపేది లేదని స్పష్టం చేశారు. మాదిగలకు ద్రోహం చేస్తే గత పాలకులకు పట్టిన గతే రేవంత్ రెడ్డికి పడుతుందని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ నాయకులు కొమ్ము శేఖర్, డాక్టర్ పల్లెర్ల సుధాకర్, రాజు, పరశురాము, జనపాల మహేష్, మంద అనిల్, కాసర్ల సైదులు, సిద్ధార్థ, నరేష్, సతీష్, విజయ్, రవీందర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్లో ఓయూకు రూ. 1000 కోట్లు కేటాయించాలి..



సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : ఉస్మానియా యూనివర్సిటీకి రాష్ట్ర బడ్జెట్‌లో రూ. 1000 కోట్ల నిధులను కేటాయించాలని జార్జి రెడ్డి పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంత్రి సీతక్కకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఓయూ విద్యార్థులకు సీఎం ఫెలోషిప్ పథకం ప్రకటించాలని కోరారు. ఓయూ విద్యార్థులకు ఉచిత మెస్ వసతితో పాటు, ఆరోగ్య బీమా పథకాన్ని ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. వర్సిటీలో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు భర్తీకి నోటిఫికేషన్లను విడుదల చేయాలని అన్నారు. బడ్జెట్‌లో విద్యారంగానికి 30 శాతం నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని కోరారు. విద్యా సంస్థల్లో మౌలిక వసతులు మెరుగుపరచాలని అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా సంస్థలు, యూనివర్సిటీల అభివృద్ధిపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని సూచించారు. రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు గడుస్తున్న యూనివర్సిటీల అభివృద్ధికి ఆశించిన స్థాయిలో నిధులు విడుదల చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జార్జి రెడ్డి పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుమంత్, గర్ల్స్ కన్వీనర్ స్వాతి, నాయకులు వెంకటేష్, అంజి, క్రాంతి, విజయ్, తిరుపతి, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## కులం పేరుతో దూషించిన యువతులపై అట్రాసిటీ కేసు




సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : తనతో పాటు గదిలో ఉంటున్న యువతిని కులం పేరుతో దూషించడమే కాకుండా తీవ్రంగా వేధింపులకు గురిచేస్తున్న ఇద్దరు యువతులపై ఫిలింనగర్ పోలీసులు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. ఏపీలోని కాకినాడ ప్రాంతానికి చెందిన ప్రత్యూష(24) అనే యువతి డిజైనర్‌గా పనిచేస్తూ షేక్‌పేట సమీపంలోని అలంరాహా కాలనీలో పది నెలలుగా షేరింగ్ రూమ్‌లో షేక్ అంజుమ్, రోజలైన్ అనే యువతులతో కలిసి ఉంటోంది. గత కొంతకాలంగా వారిద్దరూ ప్రత్యూషతో అకారణంగా గొడవకు దిగడం, ఆమెను కులం పేరుతో దూషించడం ప్రారంభించారు. తమ గదిలోకి అనుమతి లేకుండా యువకులను తీసుకువచ్చేందుకు ప్రయత్నించగా తాను అడ్డుకున్నానని, దీంతో తనను టార్గెట్ చేస్తూ తీవ్రమైన వేధింపులకు గురిచేస్తున్నారని, తన అనుమతి లేకుండా తన ఫోన్ తీసుకుని వేరే యువకులకు మెసేజెస్ పంపి తన గురించి తప్పుడు ప్రచారం చేస్తున్నారంటూ బాధితతురాలు బుధవారం ఫిలింనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.తనను పలుమార్లు కొట్టి గదిలో బంధించారని, తమ జోలికి వస్తే తమ బాయ్‌ఫ్రెండ్స్‌ను పిలిపించి రేప్ చేయిస్తామంటూ బెదిరించారంటూ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు ఫిలింనగర్ పోలీసులు షేక్ అంజుమ్, రోజలైన్ అనే యువతులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుతో పాటు 115(2), 351(3), 352 రెడ్‌విత్ 3(5) సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# మార్చి 27 వరకు తెలంగాణ బడ్జెట్ సమావేశాలు..

## బీఏసీలో కీలక నిర్ణయాలు..!

%ళి5:40 ్రావీ, 3/12/2025రి% ం91 91213 73951: మార్చి 27 వరకు తెలంగాణ బడ్జెట్ సమావేశాలు.. బీఏసీలో కీలక నిర్ణయాలు..!

సత్యమేవ జయతే - తెలంగాణ అసెంబ్లీ హైదరాబాద్ : ఈ నెల 27 వరకు తెలంగాణ బడ్జెట్ సమావేశాలు జరుగనున్నాయి. బుధవారం బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. తొలిరోజు ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగించారు. అనంతరం శాసనసభ రేపటికి వాయిదాపడింది. ఆ తర్వాత అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అధ్యక్షతన బీఏసీ సమావేశం జరిగింది. శాసనసభ భవనంలోని స్పీకర్ చాంబర్‌లో జరిగిన సమావేశంలో ప్రభుత్వం తరపున డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, బీఆర్ఎస్ పార్టీ తరఫున మాజీ మంత్రులు హరీష్ రావు, ప్రశాంత్ రెడ్డి, బీజేపీ నుంచి మహేశ్వర్ రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, సీపీఐ నుంచి కూనమనేని సాంబశివరావు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఈ నెల 19న రాష్ట్ర బడ్జెట్‌ని ప్రవేశపెట్టేందుకు తీర్మానించారు. గురువారం (13న) గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరుగనున్నది. 14న హోలీ పండుగ సందర్భంగా అసెంబ్లీకి సెలవు ఉంటుంది. 15 గవర్నర్



ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ ఉంటుంది.. సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఉంటాయి. 16న ఆదివారం సెలవు ఉంటుంది. 17, 18 ప్రభుత్వ బిజినెస్ ఉంటుందని.. రిజర్వేషన్ల బిల్లులు ప్రవేశపెట్టే అవకాశం ఉంది. 19న అసెంబ్లీలో ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రవేశపెడుతారు. 20న సెలవు, 21న బడ్జెట్‌పై సాధారణ చర్చ ఉంటుంది. 22, 24, 25, 26 పద్దులపై, 27 ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ జరుగనున్నది.

# ప్రశ్నించడం ఏమైనా రాజద్రోహమా?..

## సీఎం రేవంత్ రెడ్డిని నిలదీసిన ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : మహిళా జర్నలిస్టు రేవతి అరెస్టును బీఆర్ఎస్ సీనియర్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్రంగా ఖండించారు. ఉదయం 5 గంటలకు ఒక మహిళా జర్నలిస్టును అరెస్టు చేయాల్సిన అవసరం ఏముందని ఆయన నిలదీశారు. ప్రజాపాలనలో ప్రజలపై ప్రతీకారం ఎందుకు అని ప్రశ్నించినందుకేనా అని సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. అలా ప్రశ్నించడం ఏమైనా రాజద్రోహమా? ఉగ్రవాదమా అని అడిగారు. రాహుల్ గాంధీ రోజూ వల్లెవేస్తున్న రాజ్యాంగంలోని 19వ అధికరణం చదవలేదా అని మండిపడ్డారు. తెలంగాణలోని కొంతమంది అధికారులు నియంతృత్వ పాలకుల ఆదేశాలను గుడ్డిగా అనుసరిస్తున్నారని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ విమర్శించారు. వారు భవిష్యత్తులో అనివార్యమైన, పశ్చాత్తాపానికి గురికావాల్సి వస్తుందని వ్యాఖ్యానించారు. ఇలాంటి రాజ్యాంగ



విరుద్ధమైన ఆదేశాలను గుడ్డిగా పాటించే ముందు.. అది నైతికమైనదా? కాదా? చట్టబద్ధత ఉందా? లేదా అనేదానిపై ఒకటికి రెండుసార్లు ఆలోచించాలని సూచించారు. ఆ ఆదేశాలపై మీకు ఏమైనా సందేహాలు ఉంటే తటస్థ చట్టపరమైన అభిప్రాయాలను తీసుకోవాలన్నారు. మీరు తీసుకునే ప్రతి అనైతిక, అక్రమ చర్యలు బాధితుల మనసులో చెరిగిపోని గాయాలను మిగుల్చుతుందని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. మీరు తీసుకునే అనైతిక, అక్రమ చర్యలకు ప్రజాకోర్టులో తప్పనిసరిగా జవాబు చెప్పాల్సి వస్తుందని తెలిపారు. రిటైర్ అయిన తర్వాత కూడా ఆ సత్య మిమ్మల్ని వెంటాడుతూనే ఉంటుందని అన్నారు. అలాంటి సమయంలో ఏ పాలకులు కూడా మిమ్మల్ని రక్షించలేరని హెచ్చరించారు. తర్వాత బాధపడే బదులు ఇప్పటి నుంచి జాగ్రత్తగా, నైతికంగా ఉండాలని సూచించారు. మీ భవిష్యత్తును, మీ పిల్లల భవిష్యత్తును జాగ్రత్తగా చూసుకోవాలని అన్నారు.

# కుల గణన పేరుతో కాంగ్రెస్ బీసీలను అవమానించింది : కేటీఆర్

సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : బీసీలను కులగణన పేరుతో వంచించి.. అవమానించిందని బీఆర్ఎస్ నేత కేటీఆర్ అన్నారు. తెలంగాణ అసెంబ్లీ మీడియా పాయింట్‌లో విలేకరులతో మాట్లాడారు. 'కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను అవమానించిందని తాము అనడం లేదని.. ఓ కాంగ్రెస్ ఎమ్మెల్సీ అన్నారని.. అందుకు ఆయనను సస్పెండ్ చేశారన్నారు. మీరు బీసీల సంఖ్య ఎలా తగ్గిస్తారు? కేసీఆర్ ప్రభుత్వ హయాంలో సమగ్ర కుటుంబ సర్వేలో ఆనాడు 56శాతం ఉన్న బీసీలు.. ఈనాడు 46శాతం ఎట్ల అవుతారని ప్రశ్నిస్తే ఆయనను పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. ఇవాళ మేం అనడం లేదు కదా? రాష్ట్రంలో ఒక్క బీసీ సంక్షేమ సంఘం మీ లెక్కలు సరైనవని అంటుందా? ఒక్క బీసీ బిడ్డ మీ లెక్కతో ఏకీభవిస్తున్నడా? మీ ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలైనా ఏకీభవించే పరిస్థితి ఉందా?' అంటూ ప్రశ్నించారు. 'ఇవాళ కుల గణన పేరుతో బీసీలను వంచించి.. మోసం చేసి.. బీసీ సంఖ్యను తగ్గించి.. ఏదో ఉద్ధరించినట్లు సోషల్ జస్టిస్ అని గవర్నర్ నోటివెంట అబద్ధాలు చెప్పించడం సిగ్గుచేటు. కాంగ్రెస్ తల్లిని తీసుకువచ్చి సెక్రటేరియట్‌లో పెట్టి.. రాహుల్ తండ్రి సెక్రటేరియట్ ముందు పెట్టి అదేదో గొప్ప పని చేసినట్లు.. తెలంగాణకు ఏదో ఉద్ధరించినట్లు.. సిగ్గు లేకుండా మాట్లాడుతున్న ఈ ప్రభుత్వానికి మేం చెప్పేది ఒక్కటే.. కాంగ్రెస్ తల్లిని, రాహుల్ గాంధీ తండ్రి మంచిగా భద్రంగా ప్యాక్ చేసి గాంధీ భవన్‌కు మూడేళ్ల తర్వాత పంపిస్తాం. గవర్నర్ ప్రసంగం ఇవాళ పూర్తిస్థాయిలో ప్రజలను వంచించడమే కాకుండా.. మోసం చేయడమే కాకుండా.. గవర్నర్ ప్రతిష్టను సైతం తగ్గించింది' అంటూ కేటీఆర్ ధ్వజమెత్తారు.

- రేవంత్‌కు దమ్ముంటే దావోస్ పెట్టుబడులపై అసెంబ్లీలో శ్వేతపత్రం ప్రవేశపెట్టాలి.. కేటీఆర్ డిమాండ్

రేవంత్‌రెడ్డికి చిత్తశుద్ధి, ప్రభుత్వానికి దమ్ముంటే దావోస్ పెట్టుబడులపై అసెంబ్లీలో శ్వేతపత్రం ప్రవేశపెట్టాలని బీఆర్ఎస్



వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారకరామారావు డిమాండ్ చేశారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ఆరు గ్యారంటీల్లో ఒక గ్యారంటీ అమలు చేయకుండా.. 420 హామీల్లో ఒక్క హామీ అమలు చేయకుండా ఇవాళ కొత్త ప్రాజెక్టుకు ఇటుక పెట్టకుండా 1.62లక్షలకోట్ల అప్పు చేసినందుకు గవర్నర్ ఏమన్నా మందలిస్తరేమోనని రేవంత్‌రెడ్డిని అనుకుంటే.. అక్కడ కూడా గాంధీభవన్‌లో ప్రసంగం చేసేలా కార్యకర్తలా గవర్నర్ ప్రసంగం సాగింది. తెలంగాణలో ఈ రోజు ఉన్న పరిస్థితికి చావుడప్పు కొట్టాలి. కానీ, పెళ్లిల్లో డీజే కొట్టినట్లు గవర్నర్ డబ్బా కొట్టారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎవరిని ఉద్ధరించింది? నేను ఒక్క మాట అడుగుతున్న.. దావోస్‌లో రూ.1.79లక్షలకోట్ల పెట్టుబడులని మరోసారి గవర్నర్ అబద్ధాలు చెప్పించారు' అంటూ ధ్వజమెత్తారు.

40 పైసలైనా వచ్చాయా..?

'గత సంవత్సరం రూ.40వేలకోట్లల్లో 40 పైసలు వచ్చాయా? దమ్ముంటే రేపు ప్రభుత్వం అసెంబ్లీలో శ్వేతపత్రం ప్రవేపెట్టాలని డిమాండ్ చేస్తున్నాం. 2024 జనవరిలో మీరు చెప్పిన రూ.40వేలకోట్ల పెట్టుబడులు దావోస్ నుంచి వచ్చినయా.. రేవంత్‌రెడ్డికి దమ్ముంటే, చిత్తశుద్ధి ఉంటే బడ్జెట్ సమావేశాల్లో శ్వేతపత్రం ప్రవేశపెట్టాలి. మీ అన్నదమ్ములతో కుదుర్చుకున్న కాంట్రాక్టులు కాదు. స్వచ్ఛ్ బయో అనే కంపెనీ పెట్టి.. రేవంత్‌రెడ్డి సోదరుడు.. అనుముల జగదీష్‌రెడ్డి రూ.వెయ్యికోట్ల పెట్టుబడి పెడుతున్నట్లుగా బిల్డప్ ఇవ్వడం కాదు.. పెట్టుబడులు తేవడమంటే. ఇవాళ తెలంగాణ నుంచి పెట్టుబడులు తరలిపోతున్నయ్. ఇది వాస్తవం. కేన్స్ అనే సంస్థను తాము కష్టపడి ఆనాడు మైసూర్ నుంచి తీసుకువచ్చాం. రూ.3700కోట్ల సెమీకండక్టర్ల పరిశ్రమ గుజరాత్‌కు తరలిపోయింది. కార్నింగ్ అనే రూ.వెయ్యికోట్ల పరిశ్రమ మేం ఆనాడు తీసుకువస్తే.. తమిళనాడుకు అది తరలిపోయింది' అని తెలిపారు.

నిర్మాణరంగం కుదేలు..

'ప్రీమియర్ ఎనర్జీస్ అనే కంపెనీ రూ.1700కోట్ల పెట్టుబడి ఏపీకి తరలిపోయింది. వాస్తవాలు ఇలా ఉంటే.. రూ.1.79లక్షల కోట్లు కాదు కదా.. ఈ ప్రభుత్వం ఎంత అసమర్థ ప్రభుత్వం అంటే.. కొత్తగా ఒకరు పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వచ్చే పరిస్థితి లేదు. వీళ్ల ఆర్ఆర్ ట్యాక్సులు. వీళ్ల కమీషన్లు, వీళ్ల దాడికి తట్టుకోలేక నిర్మాణరంగం కుదేలైంది. రియల్ ఎస్టేట్ మొత్తం అస్తవ్యస్తమైంది. ఇంకో వైపు ప్రభుత్వమే స్వయంగా చెబుతున్నది. తమ ఫిస్కల్ టార్గెట్ రీచ్‌కావడం లేదని చెబుతున్నది. రేపు బడ్జెట్‌లో కూడా చెబుతారని అనుకుంటున్నాం. పరిస్థితి ఇట్లా ఉంటే.. ప్రతి పదం గవర్నర్‌తో చెప్పించింది అబద్ధం. గవర్నర్ నోటి నుంచి వచ్చిన ప్రతిమాట అసత్యం. ప్రతీ వ్యాఖ్యం పచ్చి మోసం. ఇవాళ మోసం చేసింది తెలంగాణ ప్రజలను మాత్రమే కాదు.. గవర్నర్ కూడా ఈ రాష్ట్ర ప్రభుత్వం మోసం చేసింది. గవర్నర్‌ను అవమానించింది. ఇంకో మాటలో చెప్పాలంటే.. దశదిశ లేని కేవలం డబ్బాలో గులకరాళ్లు వేసి ఊపితే ఎలాంటి శబ్దం వస్తుందో.. అలాంటి పరిస్థితే తప్పా.. మరోమాట లేదు' అన్నారు కేటీఆర్.

# కమీషన్ తప్పా.. విజన్‌లేని ప్రభుత్వం..

## రేవంత్‌రెడ్డి ప్రభుత్వం : కేటీఆర్

సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : కమీషన్ తప్పా విజన్ లేని ప్రభుత్వం రేవంత్‌రెడ్డి ప్రభుత్వమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ల కల్వకుంట్ల తారకరామారావు విమర్శించారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగంపై ఘాటుగా స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ఇవాళ భారతదేశంలో బహుశా ఏ రాష్ట్ర సచివాలయంలో జరగని అత్యంత ఘోరమైన, నీచమైన ఘటన మన రాష్ట్ర సెక్రటేరియట్‌లో జరిగింది. 20శాతం కమిషన్ ఇవ్వందే ఇక్కడ బిల్లులు వస్తలేవని చెప్పి కాంట్రాక్టులు ఆర్థికశాఖ మంత్రి, ఉప ముఖ్యమంత్రి చాంబర్ ఎదుట ధర్నా చేసే పరిస్థితి రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ జరుగలేదు. భారతదేశంలోనూ ఇలాంటి ఘటన ఎక్కడా జరిగి ఉండకపోవచ్చు. ఇవాళ 20శాతం కమీషన్ తప్పా.. విజన్‌లేని ప్రభుత్వం ఇది. ఏఐ, డేటా సైన్సెస్ అని పెద్దమాటలు చెబుతున్నరు. నో విజన్.. ఓన్లీ 20శాతం కమిషన్ అనే విధంగా ప్రభుత్వాన్ని నడుపుతూ.. ఢిల్లీకి మూటలు పంపుతూ.. ఇక్కడ చిన్న కాంట్రాక్టర్లను, సర్పంచులను వేధించి.. చివరకు ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌లు ఇవ్వకుండా, గురుకులాల్లో తిండిపెట్టకుండా పిల్లలను చంపుతున్న అరాచక ప్రభుత్వం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం' అంటూ కేటీఆర్ ధ్వజమెత్తారు.

చనిపోయిన పిల్లల గురించి ఒక్కమాట లేదు..

'గురుకులాల్లో ఉన్న అధ్వాన్న పరిస్థితుల గురించి ఒక్క మాట చెబుతారేమోనని అనుకున్నాం. దాని గురించి ఒక్క మాట గవర్నర్ ప్రసంగంలో లేదు. చనిపోయిన 83 మంది పిల్లలకు కనీసం ఒక్కమాట సానుభూతి చెప్పి.. సంతాపం చెబుతారని అనుకున్నాం. కానీ, ఒక్కమాట వారి గురించి ప్రస్తావన లేదు. పదేళ్లలో కేసీఆర్



ప్రభుత్వం ఆనాడు 4.17లక్షల కోట్ల అప్పు చేస్తే.. అప్పులు అప్పులు అని గుండెబాదుకున్న కాంగ్రెస్ సన్నాసులు.. ఒకే సంవత్సరం 1.62లక్షలకోట్లు అప్పు తెచ్చిన విషయంపై చెబుతారేమోనని అనుకున్నాం. సరే కేసీఆర్ ప్రభుత్వం కొత్తగా ఏర్పడిన తెలంగాణకు బలమైన పునాది వేయాలని.. బ్రహ్మాండమైన పథకాలు తెచ్చింది. ఒక్క రైతులు, వ్యవయాసానికే కేసీఆర్ ప్రభుత్వం ఖర్చు పెట్టింది దాదాపు రూ.4.50లక్షల కోట్లు. రైతుబంధు రూపంలో రూ.73వేలుకోట్లు, రుణమాఫీ కోసం రూ.28వేలకోట్లు, ఇరిగేషన్ ప్రాజెక్టులు, వ్యవసాయ పనిముట్ల రూపంలో, సబ్సిడీ, ఉచిత విద్యుత్ రూపంలో రూ.4.50లక్షలకోట్లు తెలంగాణలోని 70లక్షల మంది రైతులకు ఇవ్వడం వల్ల భారతదేశంలో తెలంగాణ వరిధాన్యం ఉత్పత్తిలో నెంబర్ వన్‌గా నిలిచింది. కానీ, గవర్నర్ ప్రసంగంలో ఏం చెప్పుకుంటున్నరు.. భారతదేశంలో రేవంత్‌రెడ్డి ఉద్దారకం వల్ల తెలంగాణ నెంబర్ వన్‌గా నిలిచిందట. 14 నెల్లలో పంటలు ఎండబెట్టడం వల్ల.. రైతుబంధు ఇవ్వకపోవడం వల్ల.. కరెంటు అస్తవ్యస్తం చేయడం వల్ల వరిధాన్యం ఉత్పత్తి పెరిగిందా? ప్రభుత్వానికి మాట్లాడేందుకు సిగ్గు ఉండాలి. కనీసం సోయన్నా ఉండాలి' అంటూ ఘాటుగా స్పందించారు.

రైతులను ఓదార్చేందుకు ఒక్క మంత్రి దిక్కులేదు

'ఇవాళ రాష్ట్రంలో లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోతుంటే.. కనీసం ఓదార్చేందుకు ఒక మంత్రి దిక్కులేదు. కాంగ్రెస్ ఎమ్మెల్యే లేడు. ఊళ్లలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలను తరిమి తరిమి కొడుతున్నరు. ఏదీ రైతుబంధు? ఏదీ రుణమాఫీ ? ఎక్కడ సచ్చిన్రు మీరంతా ? అంటూ తరిమితరిమి కొడుతున్న పరిస్థితులను దాచిపెట్టే ప్రయత్నం గవర్నర్ ప్రసంగం ద్వారా చేశారు. 1.62లక్షల కోట్లు అప్పు చేసి ఒక్కటంటే ఒక్క పథకాన్ని ప్రారంభించని ఒక అసమర్థ ప్రభుత్వం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం. కేవలం కుంభకోణాలు, 20శాతం కమీషన్లు, 30శాతం ల్యాండ్ డీల్స్. ఇవి నా మాట కాదు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలే చెబుతున్నరు. 30శాతం కమీషన్ ఇస్తేనే తమ మంత్రులు పని చేస్తరు.. 20శాతం కమీషన్ ఇస్తేనే బిల్లులు వస్తయని స్వయంగా కాంగ్రెస్ ఎమ్మెల్యేల నోటి నుంచి వెంట వస్తున్న మాటలు. కాంట్రాక్టర్లు సెక్రటేరియట్‌లో ధర్నాలు చేస్తున్న దుస్థితి గురించి గవర్నర్ ఏమన్నా చెబుతారేమోనని.. అవినీతిరహితంగా ప్రభుత్వాన్ని నడిపే ప్రయత్నం చేస్తాం.. ఢిల్లీకి మూటలు పంపేదాంట్లో బిజీగా ఉన్నా.. పదవులు కాపాడుకునేందుకు ఢిల్లీకి మూటలు పంపక తప్పకపోయినా కనీసం ఇకనైనా సర్దుకుంటాం.. సరి చేసుకుంటామని ఒక్కమాట చెబుతారని అనుకున్నా.. దాని ప్రస్తావ-నలేదు' అంటూ మండిపడ్డారు.

# గాంధీనగర్ లో ఘనంగా స్వయంపాలన దినోత్సవం



సత్యమేవ జయతే:మెదక్ మెదక్ పట్టణంలోని గాంధీనగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బుధవారం విద్యార్థులు స్వయంపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు టీచర్లుగా వ్యవహరించి విద్యార్థులకు పాఠాలు బోధించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా ప్రభు, ఎంఈఓ గా అఖిల్ సాయి, ఉపాధ్యాయులుగా గంగమ్మ,వర్ష నందిని, దుర్గాభవాని,పారిజాతం,చైత్ర కార్తీక్,సాక్షి, హర్ష పిఈటి గా సంజయ్ అటెండర్ గా నజీర్ హుస్సేన్ లు వ్యవహారించారు. అత్యుత్తమంగా పాఠాలు బోధించిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం లో స్కూల్ హెచ్ఎం వెంకట్రామిరెడ్డి, నర్సింగ్ రావు, శిరీష, వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్ మునిసిపల్ పరిధిలో గిరిగెట్ పల్లి 4 గురికి కుక్క దాడి... పట్టించుకోని మున్సిపల్ అధికారులు...



సత్యమేవ జయతే వికారాబాద్ టౌన్....వికారాబాద్ మున్సిపల్ పరిధి లోని గిరిగెట్ పల్లి ఒక్క పిచ్చి కుక్క 4గురికి దాడి చేయడం జరిగింది ఉదయకాల స్కూల్ కు వెళుతున్న సమయంలో బస్సు కోసం ఆటో స్టాండ్ వద్ద కుక్క 4.గురికి పైకి వచ్చి కర్వాడం జరిగింది. ఈ ఈ విషయమై మున్సిపల్ అధికారులు జిల్లా కలెక్టర్ స్పందించి గిరిగెట్ పల్లి నుంచి కుక్కలను పట్టుకోవాలని గ్రామస్తులు కోరుచున్నారు .ఈ విషయమై వికారాబాద్ టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ మున్సిపల్ కమిషనర్ వెంటనే కుక్కలపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు

# టీ ఎస్ పి ఎస్ సి గ్రూప్ 1 ఫలితాలలో వికారాబాద్ జిల్లా వాసి....



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా..... రెండు రోజుల క్రితం టీ ఏ స్ పి ఎస్ సి ప్రకటించిన గ్రూప్-1 సర్వీస్ ఫలితాలలో వికారాబాద్ జిల్లా కోటిపల్లి మండలం మోతుకు పల్లి గ్రామానికి చెందిన కెరెల్లి వెంకట్ రెడ్డి గారి కూతురు సాస్య రెడ్డి అత్యుత్తమమైన ప్రతిభను కనబరిచి 462.5 మార్కులు సాధించిన సందర్భంగా రెడ్డి సంఘం వికారాబాద్ తరపున ప్రత్యేక అభినందనలు మరియు శుభాకాంక్షలు. ఎంతో వ్యయ ప్రయాసలకు వొర్చి తమ పిల్లలకు ఉత్తమమైన విద్యను అందించిన తండ్రి వెంకట్ రెడ్డి గారికి మరియు వారి కుటుంబ సభ్యులకు అభినందనలు మారుమూల గ్రామం నుంచి సివిల్స్ స్థాయికి చేరుకొని మన ప్రాంతానికి వన్నె తేబోతున్న కుమారిసాస్య రెడ్డి కి ఎందరికోస్ఫూర్తిదాయకం. తనకు డిప్యూటీ కలెక్టర్ లేదా ఆ స్థాయికి దగ్గపోస్ట్ వచ్చే అవకాశం ఉంది.ఆమెకు వికారాబాద్ జిల్లా ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు.

# రైతులతో కలసి విద్యుత్ అధికారుల సిబ్బంది వ్యవసాయ పంట పొలాల పర్యటన.... ఏ ఈ రవీందర్...



సత్యమేవ జయతే - గుమ్మడిదలగుమ్మడిదల మండలంలోని నల్లవల్లి, మాంబాపూర్ గ్రామాలల్లో బుధవారం విద్యుత్ శాఖ ఏడిఈ. దుర్గాప్రసద్, ఏఈ రవీందర్ తన సిబ్బందితో కలిసి బుధవారం రైతుల వ్యవసాయ వరి పంట పొలాల వద్దకు వెళ్లి విద్యుత్ సమస్యలను నేరుగా రైతులను అడిగి తెలుసుకున్నారు రబీ సీజన్లో వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని పంట పొలాలు ఎక్కడైనా విద్యుత్ అంతరాయం వల్ల పంట పొలాలు ఎండిపోయినట్లు ఉన్నట్లయితే రైతులతో నేరుగా విద్యుత్ అధికారులకు సమాచారం అందజేయాలని సూచించారు ఎక్కడైనా ట్రాన్స్ఫార్మర్స్ పనిచేయకపోవడం వల్ల విద్యుత్ రాక బోరు బావుల కింద వేసుకున్నటువంటి పంట పొలాలు ఎండిపోయినట్లయితే సంబంధిత లైన్మెన్ కానీ అందుబాటులో ఉన్నటువంటి విద్యుత్ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు ఈ సందర్భంగా ఏఈ రవీందర్ మాట్లాడుతూ.. గ్రామాల వారీగా కేటాయించిన విద్యుత్ లైన్మెన్ జేఎల్ఎంలు రైతులకు అందుబాటులో ఉండి విద్యుత్ సమస్య ఎక్కడైనా ఉన్నట్లు తెలిపిన వెంటనే పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలని లేని పక్షాన వారిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని సూచించారు కార్యక్రమంలో వివిధ గ్రామాల రైతులు విద్యుత్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## కార్మిక ప్రజావ్యతిరేకమైన బడ్జెట్..సి ఐ టీ యు రాష్ట్ర కార్య దర్శి ఎస్ ప్రసాద్..





**.సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.....**కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ వ్యతిరేకంగా ఈరోజు సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ సదస్సుకు సీఐటీయూ జిల్లా కార్యదర్శి పి రామకృష్ణ అధ్యక్షతన జరిగింది వికారాబాద్ జిల్లా సిఐటియు ఆఫీసులో ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్ ప్రసాద్ సిఐటియు రాష్ట్ర కార్యదర్శి పాల్గొని మాట్లాడుతూ

2025 ఫిబ్రవరి ఒకటవ తేదీన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక వైఖరి మరోసారి వెల్లడైందన్నారు దేశంలో ఉన్న సామాన్య ప్రజలపై కార్మిక వర్గంపై అనేక భారాలు మోపుతూ కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేసే ఉందని మోడీ సర్కార్ కార్మిక కర్షక రైతు ప్రజా వ్యతిరేక బడ్జెట్ను నిరసిస్తూ పోరాడాలని పిలుపునిచ్చారు 2025 -26 సంవత్సరానికి రూపాయలు 50. 66 లక్షల కోట్లతో కేంద్ర బడ్జెట్ను ప్రవేశపెట్టారు బడ్జెట్ లోటును పూడ్చుకునేందుకు ప్రభుత్వ రంగ సంస్థల్లోని 47వేల కోట్ల విలువచేసే వాటాలను అమ్మేయాలని ప్రతిపాదించారు భీమా రంగంలో 74 శాతం నుండి 100%( ఎఫ్ డి ఐ) విదేశీ పెట్టుబడిదారులకు అనుమతిస్తూ దేశీయ బీమా రంగాన్ని ప్రమాదంలో పడేసింది విద్యుత్తు అనిందన మైనింగ్ రంగాలను పూర్తిగా ప్రైవేటికరించడానికి బడ్జెట్లోనే ప్రతిపాదించడం అత్యంత ప్రమాదకరమన్నారు మరోవైపు మౌలిక వసతులు కల్పన మెడికల్ టూరిజం సోలార్ విద్యుత్ వాహనాలు షిప్పుల తయారీ రంగాలలో పి పి పి పద్ధతులు ప్రవేశపెట్టి పారాశ్రిమకరంగాలకు అనుకూలంగా బడ్జెట్ ను ప్రవేశపెట్టిందన్నారు వ్యవసాయ రంగానికి మొదటి ప్రాధాన్యత అంటూనే రైతు రుణమాఫీ పథకం కింద ధరల స్థిరీకరణ చట్టాన్ని కి ప్రాధాన్యత ఇవ్వలేదు ఉపాధి హామీ పథకానికి నిధుల కోత పెట్టింది ఉద్యోగాల భర్తీ ప్రణాళికలు లేవు ఆర్థిక సంస్కరణలు అమలు చేస్తూనే తెలంగాణ రాష్ట్రానికి మొండి చేయి చూపిందన్నారు కేంద్ర బడ్జెట్లో పారిశ్రామకరంగానికి రూ 5.300 కోట్లు మాత్రమే కేటాయించడం అన్యాయం అన్నారు 2024- 25 బడ్జెట్లో 5.624 కోట్లు కేటాయించగా ఈసారి 324 కోట్లు భారీగా కోత విధించింది అన్నారు నవరత్నాల పేరుతోనే ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మి వేయడం ప్రైవేటీకరించడం వేగవంతం చర్యలు చేపట్టిందన్నారు తద్వారా నిరుద్యోగము వేతనాల్లో కోత ప్రజల్లో కొనుగోలు శక్తి కుదించకపోవడం వల్ల ఆర్థికవ్యవస్థ చిన్నాభిన్నమైందన్నారు మోడీ ప్రభుత్వము కార్పొరేటు శక్తులకు సంపన్నులకు మరిన్ని రాయితీలు ఇచ్చి ప్రోత్సహించడం దుర్మార్గం అన్నారు

మోడీ నయా ఉదారవాద%శీ% వల్ల కార్మికుల నిజ వేతనాలు ఈ ఐదు సంవత్సరాల కాలంలో అధికంగా పడిపోయాయి అన్నారు

ఎకనామిక్ సర్వే ప్రకారం 2017 -18లో కార్మికుల వేతనాలు 9.454 ఉండగా నేడు తగ్గించి 8,594 దిగజారాయి అన్నారు ఈ బడ్జెట్లో కార్మిక వర్గానికి నెలకు 26 వేల రూపాయలు కనీస వేతనం ఇవ్వాలని సుదీర్ఘకాలంగా డిమాండ్ చేస్తున్న అవేమీ పట్టించుకోకుండా కార్మిక వ్యతిరేక చర్యలు తీసుకుంటూ ఎంతో పోరాటం చేసి సాధించుకున్న హక్కులను కాలరాస్తూ లేబర్ కోడ్లను ముందుకు తీసుకొచ్చిందన్నారు తెలంగాణ రాష్ట్రానికి అభివృద్ధి చేస్తామని ఫోజులు కొట్టి బడ్జెట్లో రాష్ట్రానికి వివేక్షత చూపారు ఈ రాష్ట్రంలో బిజెపి ఎనిమిది మంది ఎంపీలు ఉన్న తెలంగాణ అభివృద్ధి కోసం మాట్లాడులేకపోయారని ఏళ్ల నుండి వివక్షత కొనసాగుతుందని అన్నారు అనేక రంగాలకు కార్మికులకు అన్యాయం జరిగిందని ఈ అన్యాయాన్ని వ్యతిరేకిస్తూ బడ్జెట్ మీద వివిధ కార్మికుల్లో రంగాల్లో ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వెంకటయ్య మాట్లాడుతూ ఉపాధి హామీ పథకానికి నిధులు పెంచాలని డిమాండ్ చేయడం జరిగింది సిఐటి యు జిల్లా అధ్యక్షులు ఆర్ మైపాల్ ఈ సదస్సులో మాట్లాడడం జరిగింది

ఈ కార్యక్రమంలో సిఐటి యు జిల్లా ఉపాధ్యక్షులు బుస చంద్రయ్య వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బుగ్గప్ప ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా కార్యదర్శి కే మంగమ్మ ఉమాదేవి యాదమ్మ అంగన్వాడి యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు భారతి. అభి అబీబు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ భూము 200ఎకరాల్లో సాగులో ఉన్న సాగుదారులకు పట్టాలు ఇవ్వాలి...

### .. సిపిఎం జిల్లా కార్య దర్శి ఆర్ మహిపాల్ ..





సత్యమేవ జయతే.. వికారాబాద్ జిల్లా .. ఇండ్లు లేని పేదలకు 800మందికి ఇందిరమ్మ ఇండ్ల ఇవ్వాలిడ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. మోరీలు లేక మురుగు నీరు రోడ్స్ పై ఏరులై పారుతోంది కమ్యూనిటీ హాల్ లైబ్రరీలు ఏర్పాటు చెయ్యాలి స్మశనవారికకు దారిలేదు రోడ్డు లేదు కాంపౌండ్ వాల్ లేదు లైట్స్ వాటర్ లేదు వెంటనే ఏర్పాట్లు చెయ్యాలి బోరు బావులు ఏర్పాటు చెయ్యాలి.ఉపాధి హామీ పనులు వెంటనే ప్రారంభించాలిఅదనంగా 2 అంగన్వాడి సెంటర్ ఏర్పాట్లు చెయ్యాలి బుధవారం సిపిఎం జిల్లా బృందం మద్గుల చిట్టెంపల్లి లో పర్యటన చెయ్యడం జరిగింది. ఈసందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ జిల్లా కమిటీ సభ్యులు నవీన్ కుమారు లు మాట్లాడుతూ గ్రామాల్లో మున్సిపల్ పట్టణాల్లో కనీస వసతులు కల్పించడంలో గత పాలకులు విఫలం చెందారు. పాలకులు తక్షణమే స్పందించి పెండింగ్ లో ఉన్న ఈసమశాలు వెంటనే పరిష్కారం చెయ్యాలి ప్రభుత్వ భూమిలో సగూదారులకు 200ఎకరాలలో, 50కుటుంబాలు గత 70ఏండ్లుగా సాగులో అన్నారు పట్టాలు ఇవ్వాలి మొరీలు కట్టించాలి స్మశానం చుట్టూ వాలు వాటర్ లైట్స్ ఏర్పాట్లు చెయ్యాలి. పట్టణాల్లో ఉపాధి హామీ పథకం పనులు వెంటనే ప్రారంభించాలి కమ్యూనిటీ హాల్ లైబ్రరీలు ఏర్పాటు చెయ్యాలి. గతంలో ప్రభుత్వం సర్వేలు బైటికి తీసి పేదల సమస్యలు పరిష్కారం చెయ్యాలని డిమాండ్ చేస్తున్నాము.లేనిచో పేదల పక్షాన ఎర్రజెండా పోరాటాలు చేస్తుంది అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నవీన్ కన్న శ్రీనివాస్ నాయక్ రాములు రాజు శివయ్య మైసమ్మ మహేశ్వరి జంగయ్య రాము బలమ్మ తదితరులు పాల్గొన్నారు

# అసెంబ్లీకి చేరుకున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్..

అసెంబ్లీకి చేరుకున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్..

సత్యమేవ జయతే - హైదరాబాద్

హైదరాబాద్ : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అసెంబ్లీకి చేరుకున్నారు. కొద్దిసేపటి క్రితం హైదరాబాద్‌లోని నందినగర్ నుంచి బయల్దేరిన ఆయన.. అసెంబ్లీకి చేరుకున్నారు. ఈ సందర్భంగా కేసీఆర్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సాదరస్వాగతం పలికారు. బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన అసెంబ్లీలోని బీఆర్ఎస్ఎల్పీ కార్యాలయంలోకి వెళ్లారు. ఉదయం 11 గంటలకు ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ జిష్ణుదేవ్ శర్మ ప్రసంగంతో అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నాయి.

అసెంబ్లీలో ప్రతిపక్షాలను ఎదుర్కోవడానికి సిద్ధమైన అధికార కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీసేందుకు బీఆర్ఎస్ అస్త్రశస్త్రాలు సిద్ధం చేసింది. ఇవాళ కేసీఆర్ అసెంబ్లీ సమావేశాలకు వస్తుండటం ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. దీంతో వాడీవేడీగా అసెంబ్లీలో చర్చ జరగనుందని భావిస్తున్నారు.

అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో అనుసరించాల్సిన వ్యూహంపై మంగళవారం నాడు హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. ప్రజాసమస్యలపై రాజీలేని పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ప్రజలు పడుతున్న కష్టాలు వెలుగులోకి తెచ్చి, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా వారి గొంతుకగా ఉభయసభల్లో ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని కేసీఆర్ ఉద్బోధించారు. ఉభయసభలు ప్రారంభమయ్యే నిర్దేశిత సమయానికి ముందే సభ్యులు తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు.



బీఆర్ఎస్ మీద రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని, వేస్తున్న నిందలను బలంగా తిప్పికొట్టాలని చెప్పారు. దాదాపు మూడు గంటలపాటు సాగిన బీఆర్ఎస్ఎల్పీ సమావేశం పలు అంశాలను చర్చించింది. ప్రజా సమస్యల మీద ఉభయసభల్లో ప్రతిభావంతంగా పోరాడేందుకు, సభ్యులను ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకునేందుకు వీలుగా డిప్యూటీ లీడర్లను నియమించనున్నట్లు కేసీఆర్ ప్రకటించారు. సమావేశంలో పార్టీ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సహా ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

## ప్రజాపాలనలో.. పార్కులకు ఏదీ రక్షణ? నందనవనం పార్కు నామరూపాల్లేకుండా పోతుందా..?

సత్యమేవ జయతే - హైదరాబాద్

హైదరాబాద్ : కాంగ్రెస్ పాలనలో పార్కులకు రక్షణ లేకుండా పోయింది. చెరువులు, ప్రభుత్వ స్థలాలు కాపాడుతామంటూ గొప్పలు చెబుతూ హైడ్రాను కేటాయించి హంగామా సృష్టించిన సీఎం రేవంత్‌రెడ్డికి నందనవనం పార్కు కనిపిస్తాలేదా..? అంటూ జవహర్‌నగర్ ఆనంద్‌నగర్ కాలనీవాసులు ప్రశ్నిస్తున్నారు. జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని 15వ డివిజన్ ఆనంద్‌నగర్‌కాలనీలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం నందనవనం పార్కుకు 17 గుంటలు కేటాయించిన రూ. 35లక్షలతో సుందరీకరణ, జిమ్ పరికరాలతో ప్రజలకు ఆహ్లాదాన్ని పంచుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వంలో నందనవనం పార్కును నామరూపాల్లేకుండా కబ్జా చేద్దామని చూస్తున్న బడానేతల భరతం పట్టి పార్కును కాపాడాలంటున్న ఆనంద్‌నగర్ కాలనీవాసులు.

పట్టపగలే 20 మంది బౌన్సర్లు, కిరాయి మనుషులతో నందనవనం పార్కు వద్దకు వచ్చి పార్కు బోర్డును తొలగించి లోపలికి ప్రవేశించి జిమ్ పరికరాలు, ఇతర వస్తువులను ధ్వంసం చేశారు. విషయం తెలుసుకున్న ఆనంద్‌నగర్‌కాలనీవాసులు ప్రాణాలకు తెగించి బౌన్సర్లను అడ్డుకునేందుకు వెళ్ళగా%ౌ% బౌన్సర్లు తిరగబడ్డారు. వెంటనే కాలనీవాసులు పోలీసులకు సమాచారం అందించగా%ౌ% ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఇరువర్గాలను చెదరగొట్టారు. పార్కును మా కాలనీకి లేకుండా చేయాలని చూస్తున్న దుండగులను పట్టుకుని కఠినంగా శిక్షించాలని ప్రజలు కోరుతున్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో కబ్జాలకు కొదవలేదని, ప్రభుత్వ స్థలాలు మిగిలేలా లేవని, ప్రజలు సేద తీరేందుకు పార్కులు దక్కేలాలేవని జవహర్‌నగర్ ప్రజలు మండిపడుతున్నారు. నందనవనం పార్కు కబ్జా చేయాలని చూస్తే ఊరుకునేదిలేదని, మరో పోరాటానికి సిద్ధమవుతామని కాలనీవాసులు హెచ్చరించారు. ప్రభుత్వ ప్రాపర్టీ నందనవనం పార్కును ధ్వంసం చేసిన దుండగులపై జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని కమిషనర్ వసంత తెలిపారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితులపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.





## ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్ క్యాంప్ నిర్వహించడం అభినందనీయం

**- నర్సింహులపేట తహశీల్దార్ పి నాగరాజు**

సత్యమేవ జయతే - మహబూబాబాద్ మహబూబాబాద్ :- ప్రగతి సేవాసమితి ఆదర్యంలో ఉచిత కంటి వైద్య శిభిరం నిర్వహించడం అభినందనీయం అని నర్సింహులపేట మండల తహశీల్దార్ పి నాగరాజు అన్నారు.బుధవారం మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండల కేంద్రంలోని స్థానిక వెలుగు కార్యాలయ ఆవరణలో ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి వారి సహకారంతో ఉచిత కంటి వైద్య శిభిరం నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నర్సింహులపేట మండల తహశీల్దార్ పి నాగరాజు, అతిథులుగా ఎంపీడీఓ యాకయ్య, ఎస్సై మాలోత్ సురేష్,ప్రగతి సేవాసమితి వ్యవస్థాపకులు గద్దల జాన్, మాజీ జడ్పీ చైర్మన్ మెరుగు సత్యనారాయణ, పల్లె దవాఖాన ఆఫీసర్ అన్వేష్ లు పాల్గొని ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి క్యాంప్ ను ప్రారంభించారు.ఈసందర్భగా వారు మాట్లాడుతు ప్రగతి సేవాసమితి ఉమ్మడి వరంగల్ జిల్లాలో గత ముప్పై ఏండ్లుగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సామాజిక,ఆర్థిక అక్షరాస్యత కోసం పనిచేస్తుందని తెలిపారు. ప్రగతి సేవాసమితి వ్యవస్థాపకులు గద్దల జాన్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రగతి సేవాసమితి ఆర్థిక అక్షరాస్యత తోపాటు విద్య, వైద్యం, వృత్తి నైపుణ్య శిక్షణతోపాటు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. ఈ ఉచిత కంటి వైద్య శిభిరంలొ 92 మందికి పరీక్షలు చేయగా 42 మంది ని శంకర కంటి ఆసుపత్రి హైద్రాబాద్ కు ఆపరేషన్ కోసం పంపామని తెలిపారు.ఈకార్యక్రమంలో ప్రగతి సేవా సమితి ప్రోగ్రాం ఆఫీసర్ గద్దల రామ్మూర్తి , ఫైనాన్స్ మేనేజర్ రాజ్ కుమార్, క్యాంప్ నిర్వహణ మరియు తొర్రూరు క్లస్టర్ కో ఆర్డినేటర్ చెడుపాక వెంకన్న,మహబూబాబాద్ క్లస్టర్ కో ఆర్డినేటర్ ఐనాల పరశు రాములు, నర్సింహులపేట మండల కో ఆర్డినేటర్ దుడ్డేల సుష్మిత,మరిపెడ మండల కో ఆర్డినేటర్ జినక సువార్త, చిన్నగూడూరు మండల కో ఆర్డినేటర్ బర్పటి రాధ, ప్రగతి సొసైటీ మాజీ అధ్యక్షురాలు పుష్పాల ఉమాదేవి, ఐకెపి సిబ్బంది సత్యనారాయణ, మల్సూర్, సమ్మయ్య, నర్సయ్య, భీముడు,ఏఎన్ఎం కృష్ణవేణి, ఆశ వర్కర్ లు వెంకటలక్ష్మి, జ్యోతి, సరస్వతి,ప్రగతి సేవా సమితి విలేజ్ కో ఆర్డినేటర్ లు కృష్ణమూర్తి, తుల్సా నాయక్,సతీష్ , సంధ్య, మంజుల, శిరీష, శంకర కంటి ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







# బాల్య వివాహాల రహిత జిల్లాగా జిల్లాను తీర్చిదిద్దాలి.

## సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకం

## వ్యాపార, వృత్తి, ఉపాధి రంగాల్లో మహిళల గణనీయాభివృద్ధి

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్








సత్యమేవ జయతే:మెదక్‌బాల్య వివాహాల రహిత జిల్లాగా మెదక్ జిల్లాను తీర్చిదిద్దాలని ఇందుకుగాను సంబంధిత శాఖల సమన్వయం చాలా అవసరమని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ హితవు పలికారు.బుధవారం జిల్లా సమీకృత కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుమల సుహాసిని రెడ్డి, జడ్పీ సీఈవో ఎల్లయ్య, డి డబ్ల్యూ హైమావతి, అడిషనల్ డిఆర్డిఓ సరస్వతి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ విజయలక్ష్మి, ఎస్సీ సంక్షేమ అధికారిని శశికళ, గిరిజన సంక్షేమ అధికారిని, నీలిమ , మెప్మా పీడీ ఇందిరా, సిడబ్ల్యుసి చైర్మన్ ఉప్పలయ్య, లతో కలిసి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ పాల్గొని, జ్యోతి ప్రజ్వలన గావించి, కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ముందుగా మహిళామణులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేశారు. జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలనకు సంఘటితంగా పోరాడాలని మన దేశ ప్రధానిగా పనిచేసిన ఇందిరా గాంధీ ఒక మహిళనని మహిళలందరూ ఉన్నత పదవులు అధిరోహిస్తూ రాణిస్తున్నారన్నారు మనదేశంలోనే కాకుండా ప్రపంచ దేశాలలో మహిళా సాధికారత దిశగా ముందుకు పోతుందని తెలిపారు. 80 శాతం వరకు మహిళలే జిల్లా అభివృద్ధికి తోడ్పాటునందిస్తున్నారని పేర్కొన్నారు. జిల్లా అభివృద్ధిలో వారి కృషి ఎంతో ఉందన్నారు.ఇదే స్ఫూర్తిని కొనసాగించాలన్నారు.

వరకట్న, గృహహింస కేసులు అరికట్టడానికి నడుం బిగించాలన్నారు.మహిళలు ఇంటా, బయట సమానత్వంతో పాటు ఏకత్వంతో జీవితంలో ముందుకు వెళ్ళాలన్నారు. బాలికలు అంటే చిన్నచూపు చూడటం మానేయాలన్నారు. ఆడ, మగ మధ్య వ్యత్యాసం చూడకూడదన్నారు. వ్యాపార, వృత్తి, ఉపాధి రంగాల్లో మహిళ పాత్ర గణనీయమని, మహిళలు ఆర్థికాభివృద్ధి కలిగి ఉండాలని, ప్రతి ఆడపిల్లను తమ తల్లితండ్రులు ఖచ్చితంగా చదివించాలని, వారికి అండగా నిలవాలని, అదే విధంగా మహిళలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వ్యక్తిగత, ఉద్యోగరీత్యా జీవితంలో సమతుల్యత పాటించాలని తెలిపారు. మహిళా దినోత్సవ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ చిలుమల సుహాసిని రెడ్డి మాట్లాడుతూ మహిళా సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అనేక అవకాశాలు కల్పిస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. రాచరిక వ్యవస్థ లో కూడా మహిళలకు సముచిత స్థానం ఉండేదని, సమాన పనిగంటలు సమాన వేతనం గురించి గతంలో సంఘటిత పోరాటమే ఈనాటి స్ఫూర్తిదాయకమని తెలిపారు మహిళా సాధికారత దిశగా ముందుకు పోవాలన్నారు.

మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను ఎంతగానో అలరించాయి.

ఐడీఓసీని నిత్యం పరిశుభ్రంగా ఉంచుతున్న మహిళా శానిటేషన్ సిబ్బందిని, మహిళా పారిశుద్ధ్య కార్మికులను శాలువాలతో సత్కరించి, బహుమతులు అందజేశారు. వివిధ శాఖలకు చెందిన మహిళా అధికారులను, ఉత్తమ మహిళా ఉద్యోగులను ప్రశంసాపత్రాలతో పాటు బహుమతులను ప్రదానం చేశారు. ఇందిరాగాంధీ స్టేడియంలో లో ప్రత్యేకంగా క్రీడలు నిర్వర్తించడం జరిగింది.ఆ క్రీడలలో గెలిచిన వారికి ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బహుమతులు అందించారు.ఈ కార్యక్రమంలో సిడిపిఓలు స్వరూప,హేమ భార్గవి,వెంకటరమణ, పద్మలత జిల్లాలోని ఐసిడిఎస్ సూపర్వైజర్లు అంగన్వాడీ టీచర్లు, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బంజారాహిల్స్‌లో దారిదోపిడీ.. ట్రాన్స్‌జెండర్‌తో కలిసి డబ్బులు లాక్కున్న స్కూటీ గ్యాంగ్




సత్యమేవ జయతే - హైదరాబాద్

హైదరాబాద్ : రోడ్డు మీద నడుచుకుంటూ వెళ్తున్న వ్యక్తిని అటకాయించి దాడికి పాల్పడడంతో పాటు దారిదోపిడీకి పాల్పడిన ఘటన బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. కర్నూల్‌కు చెందిన షేక్ రఫీ(24) అనే యువకుడు బంజారాహిల్స్ రోడ్ నెం 10లోని జహీరానగర్‌లో నివాసం ఉంటూ బంజారాహిల్స్‌లోని లెవంట్ హొటల్‌లో హెల్పర్‌గా పనిచేస్తుంటాడు. మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత డ్యూటీ ముగించుకున్న షేక్ రఫీ రోడ్డుమీద నడుచుకుంటూ వెళ్తున్నాడు. బంజారాహిల్స్ రోడ్ నెం 2లోని అన్నపూర్ణ స్టూడియో వైపునుంచి టీడీపీ భవన్ వైపు నడుచుకుంటూ వెళ్తుండగా వెనకనుంచి స్కూటీ మీద వచ్చిన ముగ్గురు యువకులు అతడిని అటకాయించి అకారణంగా గొడవకు దిగడంతో పాటు దాడికి పాల్పడ్డారు. ఈ గొడవను ఆపేందుకు ప్రయత్నిస్తున్నట్లు నటించిన ఓ ట్రాన్స్‌జెండర్ రఫీ జేబులోంచి రూ.1500 తీసుకుని అక్కడినుంచి వెళ్లిపోయింది. ట్రాన్స్‌జెండర్ వెళ్లిపోయిన తర్వాత ముగ్గురు యువకులు రఫీ చేతిలో ఉన్న మొబైల్‌ఫోన్‌తో పాటు రూ.12వేల నగదును లాక్కున్నారు. జీతం రావడంతో కొత్త మొబైల్ ఫోన్ కోనేందుకు తీసుకున్న డబ్బులను, పాత మొబైల్‌ను దుండగులు లాక్కున్నారని, ట్రాన్స్‌జెండర్ రూ.1500 లాక్కుందంటూ బాధితుడు బంజారాహిల్స్‌పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ట్రాన్స్‌జెండర్‌తో కలిసి వీరంతా ముఠాగా దోపిడీకి పాల్పడి ఉండవచ్చని బాధితుడు పేర్కొన్నాడు. ఈ మేరకు పోలీసులు బీఎన్ఎస్ 309(6) సెక్షన్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# అక్రమంగా ఆస్తి బదలాయింపు.. కుత్బుల్లాపూర్ తహసిల్దార్‌పై కొనసాగుతున్న విచారణ



సత్యమేవ జయతే - హైదరాబాద్

హైదరాబాద్ : అక్రమ వారసత్వ హక్కు ముసుగులో జరిగిన భూ కుంభకోణం రెవెన్యూ అధికారుల మెడకు చుట్టుకుంది. కోర్టు ఆదేశాలతో జగద్గిరిగుట్ట పోలీసులు కుత్బుల్లాపూర్ ఎమ్మార్వో రెహమాన్‌పై విచారణ కొనసాగిస్తున్నారు. కుత్బుల్లాపూర్ రెవెన్యూ పరిధి గాజులరామారం డివిజన్ లాల్ సాబ్ గుడా సర్వే నెంబర్లు 402, 403, 422లో సుధాకర్ అనే వ్యక్తికి 5.2 ఎకరాల భూమి ఉంది. అతను ఐదేళ్ల కిందట, అతని భార్య అంతకుముందే చనిపోయారు. వారసత్వ హక్కు పేరుతో కర్నూల్‌కు చెందిన సుధాకర్ సోదరుడి కుమారుడు రెవెన్యూ అధికారులను సంప్రదించి ఆస్తి బదలాయించుకున్నాడు. ఈ నేపథ్యంలో తప్పుడు పత్రాలతో మార్పిడి జరిగిందని సుధాకర్ భార్య తరుపు బంధువులు కోర్టును ఆశ్రయించారు. సుధాకర్ హైదరాబాదులో చనిపోగా కర్నూల్‌లో చనిపోయినట్లు తప్పుడు ధ్రువపత్రాలు సమర్పించినట్లు ఫిర్యాదులో ఆరోపించారు. రెండు నెలల కిందట ఎమ్మార్వో పాత్రపై జగద్గిరిగుట్టలో, ఆస్తి పరిధిలోని సూరారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కలెక్టర్‌కు సైతం ఫిర్యాదు చేశారు. దీంతో ఏ పత్రాలు, వివరాలు అధారంగా భూమార్పిడి జరిగిందో విచారణ ప్రారంభించిన జగద్గిరిగుట్ట పోలీసులకు ఎమ్మార్వో రెహమాన్ అందుబాటులోకి రాలేదు. రెండు నెలలుగా విధులకు హాజరు కావడం లేదు. ఈ నేపథ్యంలో కోర్టు ఆదేశాలు మేరకు పోలీసులు, రెవెన్యూ ఉన్నతాధికారులు శాఖపరమైన విచారణ చేస్తున్నట్లు జగద్గిరిగుట్ట సీఐ నరసింహ తెలిపారు.

## కార్య కర్తను పరామర్శించిన మాజీ శాసన సభ్యులు



సత్యమేవజయతే బినాగలిగిద్దనాగలిగిద్ద మండలం వల్లూర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ యువత అధ్యక్షులు గోపాల్ గారి తండ్రిగారు మరణించిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యాన్ని చెప్పిన గౌరవ నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మండల పార్టీ అధ్యక్షులు పండరి గోపాల్ బసవరాజ్ తదితరులు ఉన్నారు.

## స్వేరోస్ పవిత్ర మాసం భీమ్ దీక్ష మార్చి 15 న ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలో నిర్వహించ తలపెట్టిన భీమ్ దీక్ష పోస్టర్ హనుమకొండ జిల్లా స్థానిక అంబేద్కర్ సెంటర్ నందు ఆవిష్కరించడం జరిగింది.



సత్యమేవ జయతే - హనుమకొండ హనుమకొండ : ఈ యొక్క కార్యక్రమంలో స్వేరోస్ రాష్ట్ర కన్వీనర్ చాతల్ల సదానందం గారు రాష్ట్ర కో కన్వీనర్ పుల్లా కిషన్ గారు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు హనుమకొండ జిల్లా ఇన్చార్జ్ అమ్మఒడి సుభద్ర శ్యామల గారు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మారపల్లి మనోజ్ గారు వరంగల్ భద్రాద్రి జోన్ మాజీ అధ్యక్షులు ఒంటెరు చక్రి ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ శనిగరపు శ్రీనివాస్ సిఆర్ఓ గారు హనుమకొండ జిల్లా మాజీ అధ్యక్షులు లు శనిగరపు రాజేంద్ర ప్రసాద్ గారు జిల్లా ముఖ్య నేత బొల్లారం రమాకాంత్ ఆర్ఎస్పి టీం హనుమకొండ జిల్లా ఇన్చార్జ్ అమ్మఒడి శ్రీనివాస్ గారు శనిగరపు సాజన్ గారు కలకోటి సునీల్ గారు పెండెల మహేందర్ గారు దుప్పటి పౌల్ సృజన విజ్ఞానవతి విద్యా రాణి విజయ్ గారు తదితరులు స్వేరోస్ పాల్గొన్నారు.

## భీమ్ దీక్ష

## జ్ఞానం కోసం దీక్ష

## పూజ గది తో పాటు పుస్తకల గదిని నిర్మించుకోవాలి







సత్యమేవ జయతే - ఖమ్మం ఖమ్మం : తిరుమలాయపాలెం మండల కేంద్రంలో స్వేరో జిల్లా కోశాధికారి వివి రమన్ సంయుక్త కార్యదర్శి అయిలపొంగ వెంకన్న జిల్లా నాయకులు చీమ భూపాలం ఆధ్వర్యంలో ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్ ఏపిఎం కొట్టే వెంకటేశ్వర్లు భీమ్ దీక్ష పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రముఖ కళాకారుడు కొమ్ము రమేష్ ఆటపాటలతో జనాన్ని చైతన్యపరిచారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్షరం, ఆరోగ్యం, ఆర్థికం ఉద్దేశంతో పుస్తక పఠనం శారీరకంగా, మానసికంగా తమను తాము ఉద్ధరించుకోవడంతో సమాజాన్ని చైతన్యం చేయడానికి భీమ్ దీక్షను చేపట్టాలని తెలిపారు.

సమాజాన్ని చైతన్యం చేయడానికి భీమ్ దీక్ష మార్చి 15 నుండి ఏప్రిల్ 14 వరకు ఖమ్మం జిల్లా నేలకొండపల్లి బౌద్ధ స్తూపం దగ్గర నిర్వహించే దీక్షలో ప్రతీ ఒక్కరూ సమాజ నిర్మాణం కోసం భాగస్వాములు కావాలని కోరారు. మహనీయుల ఆశయ సాధనలో భాగంగా భీమ్ దీక్షను తీసుకోవాలని తెలిపారు. దేశానికి పూలే, అంబేద్కర్ చేసిన సేవలను నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కుల, మతాలకు అతీతంగా సబ్బండ వర్ణాలకు సంక్షేమానికి పాటుబడిన గొప్ప వ్యక్తులు అని కొనియాడారు. నిరుపేదలు, స్త్రీ విద్య కోసం మహాత్మ పూలే ఎంతో కృషి చేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో నూక తొట్టి సాల్మన్ రాజు పోలబోయిన వెంకటేశ్వర్లు జీడి మధు పడిశాల వెంకటేష్ లింగంపల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## : రెండో పెళ్లికి కుమారుడు అభ్యంతరం..

## కాల్చి చంపిన తండ్రి



సత్యమేవ జయతే - అహ్మదాబాద్ అహ్మదాబాద్ : రెండో పెళ్లి చేసుకోవాలని ఒక వృద్ధుడు నిర్ణయించాడు. అతడి కుమారుడు అభ్యంతరం వ్యక్తం చేశాడు. ఆగ్రహించిన ఆ తండ్రి గన్‌తో కాల్పులు జరిపాడు. దీంతో కొడుకు మరణించాడు. ఈ నేపథ్యంలో ఆ వృద్ధుడ్ని పోలీసులు అరెస్ట్ చేశారు. గుజరాత్‌లోని రాజ్‌కోట్‌లో ఈ సంఘటన జరిగింది. 76 ఏళ్ల రాంభాయ్ రెండో పెళ్లి చేసుకోవాలని నిర్ణయించాడు. 52 ఏళ్ల కుమారుడు ప్రతాప్ దీనికి అభ్యంతరం తెలిపాడు. కాగా, మార్చి 9న ఈ విషయంపై తండ్రీకొడుకుల మధ్య గొడవ జరిగింది. దీంతో రెండో పెళ్లికి అభ్యంతరం తెలిపిన కొడుకు ప్రతాప్‌పై తండ్రి రాంభాయ్ ఆగ్రహించాడు. గన్‌తో రెండు రౌండ్లు కాల్పులు జరిపాడు. దీంతో కుమారుడు ప్రతాప్ అక్కడికక్కడే చనిపోయాడు. అనంతరం కుమారుడి మృతదేహం దగ్గర కుర్చీ వేసుకుని అతడు కూర్చొన్నాడు.
మరోవైపు ప్రతాప్ భార్య జయ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో కొడుకును చంపిన తండ్రిని పోలీసులు అరెస్ట్ చేశారు. కోర్టులో ప్రవేశపెట్టగా రెండు రోజుల పోలీస్ కస్టడీకి అప్పగించింది. ఈ నేపథ్యంలో ఈ కేసుపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ అధికారి తెలిపారు. కుమారుడ్ని చంపిన తండ్రిలో ఎలాంటి పశ్చాత్తాపం కనిపించలేదని అన్నారు.


## రెండో పెళ్లికి కుమారుడు అభ్యంతరం.. కాల్చి చంపిన తండ్రి






సత్యమేవ జయతే - అహ్మదాబాద్ అహ్మదాబాద్ : రెండో పెళ్లి చేసుకోవాలని ఒక వృద్ధుడు నిర్ణయించాడు. అతడి కుమారుడు అభ్యంతరం వ్యక్తం చేశాడు. ఆగ్రహించిన ఆ తండ్రి గన్‌తో కాల్పులు జరిపాడు. దీంతో కొడుకు మరణించాడు. ఈ నేపథ్యంలో ఆ వృద్ధుడ్ని పోలీసులు అరెస్ట్ చేశారు. గుజరాత్‌లోని రాజ్‌కోట్‌లో ఈ సంఘటన జరిగింది. 76 ఏళ్ల రాంభాయ్ రెండో పెళ్లి చేసుకోవాలని నిర్ణయించాడు. 52 ఏళ్ల కుమారుడు ప్రతాప్ దీనికి అభ్యంతరం తెలిపాడు. కాగా, మార్చి 9న ఈ విషయంపై తండ్రీకొడుకుల మధ్య గొడవ జరిగింది. దీంతో రెండో పెళ్లికి అభ్యంతరం తెలిపిన కొడుకు ప్రతాప్‌పై తండ్రి రాంభాయ్ ఆగ్రహించాడు. గన్‌తో రెండు రౌండ్లు కాల్పులు జరిపాడు. దీంతో కుమారుడు ప్రతాప్ అక్కడికక్కడే చనిపోయాడు. అనంతరం కుమారుడి మృతదేహం దగ్గర కుర్చీ వేసుకుని అతడు కూర్చొన్నాడు.
మరోవైపు ప్రతాప్ భార్య జయ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో కొడుకును చంపిన తండ్రిని పోలీసులు అరెస్ట్ చేశారు. కోర్టులో ప్రవేశపెట్టగా రెండు రోజుల పోలీస్ కస్టడీకి అప్పగించింది. ఈ నేపథ్యంలో ఈ కేసుపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ అధికారి తెలిపారు. కుమారుడ్ని చంపిన తండ్రిలో ఎలాంటి పశ్చాత్తాపం కనిపించలేదని అన్నారు.


## నాగారం గ్రామంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో సిసి రోడ్ ప్రారంభం,



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.. దారుర్ మండలం లోని నాగారం గ్రామంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో గ్రామంలో సిసి రోడ్లు వెయ్యడం జరుగుతుంది జెదుపల్లి హనుమంత్ రెడ్డి హనుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో సీసీ రోడ్లు ప్రారంభించడం జరిగింది, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, జైదుపల్లి సుకుమార్ అద్వర్యం లో సి సి రోడ్ పనులు ప్రారంభించటం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పాల్గొన్న నాయకులు వారిలో సనగారి వీరేందర్ రెడ్డి, జైదుపల్లి రామ కృష్ణ రెడ్డి, కొత్తకాపు సుధాకర్ రెడ్డి, మదులపల్లి వెంకటయ్య, ఏనుగుల శ్రీనివాస్, జైదుపల్లి రఘురామ్ రెడ్డి,కృష్ణయ్య గౌడ్ బస్పల్లి నర్సిములు, ఏనుగుల ఆశప్ప, ముసలిగళ్ళ గోపాల్ మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు కార్యక్రమంలో తదిరులు పాల్గొన్నారు.

### కిలాడీ మోసగాడు. కారులో నుంచి డబ్బులు లూటి. తాండూర్ లో ఘటన....



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.... కారులో ఉన్న మహిళా ను మై మరిపిచ్చి ఓ మోసగాడు డబ్బులు లూటి చేసాడు అమ్మ వైద్య ఖర్చుల కోసం బంగారం తాకట్టు పెట్టి తీసుకొని వచ్చిన డబ్బులు నిముషాలలో మాయం కావడం పై బాధితులు లబోదీబోమన్నారు. బుధవారం సాయంత్రం తాండూర్ లో జరిగింది బాధితులు తెలిపిన ప్రకారం బొంరాస్ పేట్ మండలం బురన్ పూర్ తాండకు చెందిన రాజు శారదా దంపతులు షారద తల్లీ ఆరోగ్యం బాగా లేక పోవడం తో దావఖన వచ్చారు. తాండూర్ పట్నం లో బ్యాంకు అఫ్ బరోడా వారికీ సంబంధం ఉన్న బంగారం తాకట్టు పెట్టి 1లక్ష 30 వేల రూపాయలు తీసుకోగా ఖర్చులు పోను 1 లక్ష 29 వేల రూపాయలు చేతికి బ్యాంకు అధికారులు ఇచ్చారు. ఆనంతరం సాయంత్రం పట్నం లో ని మెట్రో హెూటల్ భోజనం చేసి వచ్చారు కొద్దీ దూరం రావడం తో ఓ గుర్తు తెలియని వ్యక్తి వారి మీ కారు టైరు పంప్ చారు అయిందని చెప్పాడు. దింతో భర్త రాజు కారు టైరు ను విడదీశి భార్య షారద పాపను ఉంచి పంప్ చారు చేయచెందుకు వేలాడు అక్కడే ఉన్న ఓ మోస గాడు కారులో డబ్బులను తీసుకొని పారి పోయాడు వేంటనే తాండూర్ పట్టణం పోలీస్ లను పిర్యాదు చేశారు..

# నాన్ వెజ్ తింటున్నారా..?

# అయితే ఈ ఆహారాలను కలిపి తినకండి..!



సత్యమేవ జయతే - ఆరోగ్య చిట్కాలు
చికెన్, మటన్, చేపలు, ప్రాన్స్.. ఇలా ఏ మాంసాహార వంటకం అయినా సరే నాన్ వెజ్ ప్రియులకే పండగే. ఈ ఆహారాలను చాలా మంది మాంసాహార ప్రియులు ఇష్టంగా తింటుంటారు. అయితే నాన్ వెజ్ తినడం వల్ల ప్రయోజనాలు ఉన్నప్పటికీ అతిగా దేన్నీ తీసుకోకూడదు అన్న సామెత చందంగా మాంసాన్ని కూడా అతిగా తినకూడదు. మాంసాన్ని అతిగా తింటే కిడ్నీలపై భారం పడుతుంది. దీంతో కిడ్నీలు ఎక్కువగా శ్రమించాల్సి వస్తుంది. అలాగే శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయి. ఇది గుండె పోటుకు కారణమవుతుంది. కనుక మాంసాన్ని మోతాదులోనే తినాలి. ఇక మాంసాహారం తినేవారు పలు ఇతర ఆహారాలను కూడా వాటితో కలిపి తినకూడదు. అలా తింటే ఆరోగ్యానికి హాని జరుగుతుంది.

పండ్లు..

చాలా మంది మాంసాహారం తిన్న వెంటనే పండ్లను తింటుంటారు. అయితే మాంసాహారం తిన్న తరువాత పండ్లను తింటే సులభంగా జీర్ణం అవుతుంది కరెక్టే. కానీ కొన్ని రకాల పండ్లను మాత్రం మాంసం తిన్న వెంటనే తినకూడదు. సిట్రస్ ఫలాలతోపాటు నీటి శాతం అధికంగా ఉండే పుచ్చకాయ, తర్బూజా వంటి పండ్లను మాంసం తిన్న వెంటనే తినకూడదు. అలా తింటే మాంసాహారం సులభంగా జీర్ణం కాదు. ఇది అజీర్తిని కలగజేస్తుంది. దీంతో విరేచనాలు అయ్యే ప్రమాదం ఉంటుంది. పొట్టలో తీవ్రమైన అసౌకర్యం ఏర్పడుతుంది. ఈ పండ్లలో ఉండే ఆమ్లాలు, నీరు మాంసంతో కలిసి మాంసాన్ని త్వరగా జీర్ణం కాకుండా చేస్తాయి. అయితే మాంసాహారం తిన్న తరువాత కనీసం ఒక గంట వ్యవధి ఇచ్చి ఈ పండ్లను తినవచ్చు. దీంతో ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది.

పాలు, పెరుగు..

కొందరు నాన్ వెజ్ తిన్న వెంటనే పాలు తాగుతారు. ఇలా తాగడం మంచిది కాదు. ఈ రెండు ఆహారాలు కలిస్తే పొట్టలో ఆమ్లత్వం పెరుగుతుంది. ఇది అసిడిటీ, కడుపు ఉబ్బరం సమస్యలకు దారి తీస్తుంది. పొట్టలో వాయువులు పెరిగిపోతాయి. ఇవి గ్యాస్ సమస్యను కలగజేస్తాయి. అలాగే ఆహారం సులభంగా జీర్ణం కాదు. అజీర్తి ఏర్పడి పొట్టలో అసౌకర్యంగా ఉంటుంది. మాంసం తిన్న తరువాత పాలను తాగాలనుకుంటే కనీసం 2 గంటల వ్యవధి అయినా సరే ఉండాలి. అలాగే చేపలు లేదా ప్రాన్స్ వంటి సీఫుడ్‌ను తిన్న తరువాత పెరుగును తినకూడదు. ఇది కూడా పొట్టలో అసౌకర్యాన్ని కలగజేసి ఇబ్బందులు సృష్టిస్తుంది.

టమాటాలు, కోడిగుడ్లు..

టమాటాలు, కోడిగుడ్లను కలిపి చాలా మంది తింటుంటారు. కానీ ఈ కాంబినేషన్ అసలు మంచిది కాదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. రెండింటిలోనూ ఆమ్లాలు ఉంటాయి. కనుక ఈ రెండింటినీ కలిపి తింటే పొట్టలో ఆమ్లాలు పెరుగుతాయి. ఇది దీర్ఘకాలంలో అసిడిటీ సమస్యకు దారి తీస్తుంది. కాబట్టి టమాటాలు, గుడ్లను కలిపి తినకూడదు. అలాగే కారం, మసాలాలను కూడా మాంసంతో మోతాదుగానే తినాలి. మరీ అతిగా కారం మసాలా వేసి మాంసాన్ని వండకూడదు. అలా వండి తింటే పొట్టలో ఇరిటేషన్ ఏర్పడుతుంది. విరేచనాలు అయ్యే అవకాశాలు ఉంటాయి. కడుపులో మంట కూడా వస్తుంది. కాబట్టి నాన్ వెజ్‌తో ఈ ఫుడ్ కాంబినేషన్లు అసలు మంచివి కావు అన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి. (నోట్ : ఇంటర్నెట్‌లో మరియు పుస్తకాల ఆధారంగా సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు మీకు అందించటం జరిగింది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు 'సత్యమేవ జయతే' బాధ్యత వహించదు.)

# ఘనంగా సీనియర్ జర్నలిస్టు జన్మదిన వేడుకలు



### ఘనంగా సీనియర్ జర్నలిస్టు జన్మదిన వేడుక లు

### బి: శాలువా పూలమాలలతో అతనికి సన్మానించిన జర్నలిస్టుల సంఘం సభ్యులు

సత్యమేవ జయతే పుల్కల్‌పుల్కల్ ఉమ్మడి మండలంలో గత 20 సంవత్సరాలుగా ఒక దినపత్రికలో విధులు నిర్వహిస్తున్న సీనియర్ జర్నలిస్టు అయిన మహమ్మద్ సాదక్ అలీ గారిని ఉమ్మడి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆయనకు ఉమ్మడి మండలంలో ఆయా దినపత్రిక లో పనిచేస్తున్న విలేకరులు అట్టి సీనియర్ విలేకరికి ఘన సన్మానం చేశారు ఈ సందర్భంగా పలువురు పాత్రికేయులు రాజకీయ నాయకులు మాట్లాడుతూ పుల్కల్ ఉమ్మడి మండలంలో ఉన్న గ్రామాలలో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు వార్త రూపంలో సంబంధిత అధికారుల దృష్టికి ఆయా గ్రామాల్లో నెలకొన్న పలు రకాల సమస్యలను వెనువెంటనే సంబంధిత అధికారులు అట్టి సమస్య పరిష్కారం కోసం పై అధికారులకు అనునిత్యం మండలంలోని ఆయా గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడా మే కాకుండా అటు ప్రజలకు ఇటు అధికారులకు వారధిగా విధులు నిర్వహిస్తున్న మహమ్మద్ సాదక్ అలీ గారికి ఉమ్మడి పుల్కల్ మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం నాడు పుల్కల్ మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ నాయకులు ఆయా పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు ఆయనకు ఘన సన్మానం నిర్వహించారు మండలంలోని ఆయా గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు రకాల సమస్యలపై అనునిత్యం వార్తల రూపంలో పై అధికారుల దృష్టికి తేవడంలో ఎలాంటి రాజకీయ నాయకులకు గాని అధికారులకు గానీ తలొగ కుండ ఉన్న నిజాలను నిర్భయంగా తమ పత్రికల్లో ప్రచురించి అట్టి సమస్య పరిష్కారం కోసం సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో ఆయన ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి ప్రెస్ క్లబ్ సభ్యులు ఆయా రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు







# తెలంగాణ ఖాజానా లెక్కలను వెల్లడించిన సీఎం రేవంత్



.సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా..
తెలంగాణ ఖజానా లెక్కలను సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. రవీంద్ర భారతిలో బుధవారం ఏర్పాటు చేసిన కొలువుల పండుగ కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. రాష్ట్ర ఆదాయం నెలకు రూ. 18,500 కోట్లు ఉండగా.. రూ. 6500 కోట్లు కేసీఆర్ చేసిన అప్పుల వడ్డీలకు, రూ. 6500 కోట్లు ఉద్యోగుల జీతాలకు వెళ్తాయని అన్నారు. మిగిలిన రూ. 5500 కోట్లతోనే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలని ఆవేదన వ్యక్తం చేశారు....

# టీచర్లకు ఇక యాప్ ల భారం ఉండదు: మంత్రి నారా లోకేశ్



రాష్ట్ర విద్యా వ్యవస్థలో సంస్కరణలపై శాసనమండలిలో నేడు స్వల్పకాలిక చర్చ జరిగింది. ఈ చర్చలో భాగంగా విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ సమాధానమిచ్చారు. ఇకపై ఏపీలో టీచర్లకు యాప్ ల భారం ఉండదని స్పష్టం చేశారు. ఉధ్యాయులపై గతంలో పెట్టిన కేసులను ఎత్తివేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. విద్యావ్యవస్థలో సమూలమైన మార్పులు తీసుకురావడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం విద్యాశాఖను నిర్లక్ష్యం చేసిందని, దాని ఫలితంగానే విద్యార్థులు నైపుణ్యాలను కోల్పోయారని ఆరోపించారు. ప్రస్తుతం ఉన్న సమస్యలను పరిష్కరించి, రాబోయే నాలుగేళ్లలో విద్యావ్యవస్థను గాడిలో పెట్టడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో 12 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు దూరమయ్యారని, దీనికి ప్రధాన కారణం జీవో 117 అని లోకేశ్ పేర్కొన్నారు. ఈ జీవో కారణంగానే అనేక పాఠశాలలు మూతపడ్డాయని, సింగిల్ టీచర్ పాఠశాలల సంఖ్య పెరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా, గత ప్రభుత్వం రికార్డులను తారుమారు చేసిందని, డ్రాప్ బాక్స్ వ్యవస్థ ద్వారా లక్షల మంది విద్యార్థుల వివరాలను తప్పుగా చూపించారని ఆరోపించారు. దీనివల్ల డ్రాపౌట్ రేటు 12.5%కి పెరిగిందని తెలిపారు. నాడు-నేడు కార్యక్రమం కింద చేపట్టిన పనులకు నిధులు విడుదల చేస్తామని, పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపరుస్తామని హామీ ఇచ్చారు. ఆక్స్ ఫర్డ్ డిక్షనరీ, నోట్ బుక్స్, చిక్కీలు, గుడ్లు వంటి వాటిపై గత ప్రభుత్వం నాయకుల ఫోటోలు వేసుకుందని విమర్శించారు. ప్రస్తుతం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరుతో స్కూల్ కిట్లు అందిస్తున్నామని, వాటిపై ఎలాంటి రాజకీయ రంగులు, నాయకుల ఫోటోలు ఉండవని స్పష్టం చేశారు. పాఠశాలల్లో పిల్లల పుస్తకాల బరువు తగ్గించడానికి చర్యలు తీసుకుంటున్నామని, సెమిస్టర్ విధానంలో మొదటి సెమిస్టర్ కు రెండు పుస్తకాలు, రెండో సెమిస్టర్ కు రెండు పుస్తకాలు చొప్పున అందిస్తామని తెలిపారు. సీబీఎస్ఈ విధానాన్ని అమలు చేయడానికి ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తామని వెల్లడించారు. టోఫెల్ విధానం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడ్డారని, ఐబీ స్కూల్స్ కోసం గత ప్రభుత్వం రూ.5 కోట్లు వృథా చేసిందని ఆరోపించారు.

ఉన్నత విద్యారంగంలోనూ సంస్కరణలు తీసుకురావడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని లోకేశ్ పేర్కొన్నారు. విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న 3,282 పోస్టులను భర్తీ చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని, త్వరలోనే రిక్రూట్ మెంట్ ప్రక్రియను ప్రారంభిస్తామని తెలిపారు. విశ్వవిద్యాలయాలకు ఒక యూనిఫైడ్ చట్టం తీసుకువస్తామని, తద్వారా వాటి కార్యకలాపాల్లో మరింత పారదర్శకత ఉంటుందని చెప్పారు.

నూతన విద్యా విధానంలో భాగంగా డీప్ టెక్ యూనివర్సిటీ, ఇండియన్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ లీగల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్, స్పోర్ట్స్ యూనివర్సిటీలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. చివరగా, విద్యావ్యవస్థలో మార్పులు తీసుకురావడానికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు అందరూ సహకరించాలని మంత్రి లోకేశ్ కోరారు.

# నియోజకవర్గాల పునర్విభజన ఖాయమేనా? విపక్షాల అభ్యంతరం అందుకేనా?

## వచ్చే ఏడాది దేశంలో నియోజకవర్గాల పునర్విభజన ఖాయమేనా?



వచ్చే ఏడాది దేశంలో నియోజకవర్గాల పునర్విభజన ఖాయమేనా? అదే జరిగితే.. జనాభా ప్రాతిపదికనా? పాత లెక్కల ప్రకారమా? కేంద్రం తమ అభ్యంతరాలను పట్టించుకోకుండా ముందుకెళ్తే పోరుబాట తప్పదని హెచ్చరిస్తున్నాయి దక్షిణాది రాష్ట్రాలు. డీలిమిటేషన్ ప్రయత్నాలతో మరింత ఆగ్రహంతో రగిలిపోతున్నాయి. అంతేకాదూ.. దండయాత్రకు వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నాయి.

వచ్చే ఏడాది దేశంలో నియోజకవర్గాల పునర్విభజన ఖాయమేనా? అదే జరిగితే.. జనాభా ప్రాతిపదికనా? పాత లెక్కల ప్రకారమా? కేంద్రం తమ అభ్యంతరాలను పట్టించుకోకుండా ముందుకెళ్తే పోరుబాట తప్పదని హెచ్చరిస్తున్నాయి దక్షిణాది రాష్ట్రాలు. అంతేకాదూ.. దండయాత్రకు వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నాయి.

దేశంలో నియోజకవర్గాల పునర్విభజనకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. అయితే జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన చేస్తే దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందనే వాదన బలంగా వినిపిస్తోంది. ఇప్పటికే తమకు తగిన నిధులు కేటాయించడం లేదని కేంద్రంపై దక్షిణాది రాష్ట్రాలు గుర్రుగా ఉన్నాయి. ఈ క్రమంలో డీలిమిటేషన్ ప్రయత్నాలతో మరింత ఆగ్రహంతో రగిలిపోతున్నాయి.

డీలిమిటేషన్‌పై త్వరలో అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని డిసైడైంది తెలంగాణ ప్రభుత్వం. ఇందులో భాగంగా అన్ని పార్టీలు హాజరుకావాలంటూ బహిరంగ లేఖ రాశారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. డీలిమిటేషన్‌తో రాష్ట్రానికి జరిగే అన్యాయంపై అన్ని పార్టీలతో చర్చించి.. సమావేశం వేదికగా ఓ తీర్మానం చేసి కేంద్రానికి పంపించాలని భావిస్తోంది రేవంత్ సర్కార్.

డీలిమిటేషన్‌తో తక్కువ జనాభా కలిగిన దక్షిణాది రాష్ట్రాలు నష్టపోతాయని.. తెలంగాణతో పాటు తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలు వ్యతిరేకిస్తున్నాయి. ఒకవేళ కొనసాగించాలనుకుంటే 1971 జనాభా ప్రాతిపదికన తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి. ఈ క్రమంలో పునర్విభజన ప్రక్రియలో దక్షిణాది రాష్ట్రాలు నష్టపోవన్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా వ్యాఖ్యలపై కర్ణాటక సీఎం సిద్దరామయ్య మండిపడ్డారు. గందరగోళం సృష్టించే ప్రయత్నాలు మానుకోవాలని సూచించారు. రాష్ట్రాల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోకుండా ముందుకెళ్తే పోరుబాట తప్పదని హెచ్చరించారు.

డీలిమిటేషన్‌పై అందరి కంటే ముందుగా ఆందోళన వ్యక్తం చేశారు తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్. దక్షిణాది రాష్ట్రాలను ఏకం చేసే పనిలో పడ్డారు. సీఎంలతోపాటు పార్టీ అధినేతలకు మార్చి 22న సమావేశం అవుదాం రమ్మంటూ ఆహ్వానం పంపారు. ఏపీ సీఎం చంద్రబాబు, టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్, వైసీపీ చీఫ్ జగన్‌కు స్టాలిన్ లేఖ రాశారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షులు కేసీఆర్, ఒడిశా మాజీ సీఎంలను భేటీకి ఆహ్వానించారు. ఉత్తరాదిలో బీజేపీ వ్యతిరేక పార్టీలకు లేఖలు రాశారు స్టాలిన్. డీలిమిటేషన్ తీరుకి వ్యతిరేకంగా జేఏసీ ఏర్పాటు చేద్దామని లేఖలో పేర్కొన్నారు.దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులు డీలిమిటేషన్‌పై ఆందోళన వ్యక్తం చేస్తుంటే.. ఏపీ సీఎం చంద్రబాబు అందుకు భిన్నంగా స్పందించారు. పునర్విభజన ప్రక్రియ పూర్తయితే దాదాపు 75మంది మహిళలు అసెంబ్లీకి వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. మరోవైపు పునర్విభజన ప్రక్రియ ప్రణాళికాబద్ధంగా కొనసాగుతుందని భరోసా ఇస్తున్నారు కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్. ఎవరికి ఎలాంటి అభ్యంతరాలున్నా లేవనెత్తే స్వేచ్ఛ ఉంటుందన్నారు. సంబంధిత అంశాలపై అధికారులు చర్చలు జరుపుతారని, నిర్ణయం న్యాయంగా ఉంటుందన్నారు. శాసనసభ అయినా లోక్‌సభ అయినా ప్రతి రాష్ట్రంలోనూ నియోజకవర్గాల పునర్విభజన తర్వాత సహజంగా సీట్ల సంఖ్య పెరుగుతుందని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు.

డీలిమిటేషన్‌తో నష్టపోతామని దక్షిణాది రాష్ట్రాలు.. అలాంటి ఆందోళన అక్కర్లేదని కేంద్రం వాదిస్తోంది. అయితే సౌత్ స్టేట్స్ అనుమానాలను మోదీ ప్రభుత్వం నివృత్తి చేస్తూ ఎలా ముందుకెళుతుందన్నది ఆసక్తికరంగా మారింది.

# తమిళనాడులోనూ ఢిల్లీ తరహా లిక్కర్ స్కామ్.. ఈడీ సోదాల్లో తేలిందంటే..?




తమిళనాడు ప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తున్న మద్యం విక్రయాలకు సంబంధించి మద్యం సరఫరా చేస్తున్న డిస్టలరీస్ యజమానులు డిఎంకెలో కీలక నేతలుగా మాజీ మంత్రులుగా ఎంపీలుగా ఉన్న విషయాన్ని ఈడీ అధికారులు గుర్తించారు. అగ్రిమెంట్ ప్రకారం ప్రభుత్వానికి సరఫరా చేయాల్సిన ధరలతో పోల్చితే నేరుగా షాపులకు మద్యం పంపించినట్లు ఈడీ గుర్తించింది.

గత రెండేళ్లుగా ఢిల్లీ లిక్కర్ స్కామ్ అంశం రాజకీయంగా ఎలాంటి మార్పులు తీసుకువచ్చిందో చూశాం.. ఢిల్లీ సీఎం సహ పలువురు ఎంపీ, ఎమ్మెల్సీలు సైతం ఈ కేసులో ఇన్వాల్వ్ అయ్యారన్న ఆరోపణలతో అరెస్ట్ అయ్యి నెలల తరబడి జైలులో ఉండాల్సిన పరిస్థితి వచ్చింది. ఆ తర్వాత ఢిల్లీలో జరిగిన ఎన్నికల్లో అనూహ్య పరిణామాలు కూడా చోటు చేసుకున్నాయి. తాజాగా తమిళనాడులో కూడా లిక్కర్ స్కామ్ ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ నేపథ్యంలోనే అనుమానంతో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ చేస్తున్న సోదాల్లో దిమ్మతిరిగే నిజాలు బయటపడుతున్నట్టు తెలుస్తోంది. లిక్కర్ అమ్మకాలు, అధికారిక లెక్కల్లో చూపని విక్రయాలకు సంబంధించి వందల కోట్ల రూపాయలు చేతులు మారినట్టు ప్రాథమికంగా అధికారులు గుర్తించినట్టు తెలుస్తోంది.తమిళనాడులో గత 20 సంవత్సరాలుగా మద్యం దుకాణాలు ప్రభుత్వం ఆధీనంలోనే నడుస్తున్నాయి. తమిళనాడు స్టేట్ మార్కెటింగ్ కార్పొరేషన్ లిమిటెడ్(%ూూ-హీూజ%) ద్వారా మద్యం షాపుల నిర్వహణ జరుగుతుంటాయి. గత కొన్ని ఏళ్లుగా తాస్మాక్ ఆధ్వర్యంలో జరిగే మద్యం క్రయ విక్రయాల్లో భారీగా అవకతవకలు జరుగుతున్నట్టు ఆరోపణలు వచ్చాయి. రాజకీయ నాయకులకు చెందిన డిస్టలరీస్ నుంచి షాపులకు మద్యం సరఫరా చేసి, వాటిని ప్రభుత్వ లెక్కల్లో చూపకుండా ఆ ఆదాయాన్ని డిస్టలరీస్ యజమానులు ప్రజాప్రతినిధులు అలాగే కొందరు అధికారులు కలిసి పంచుకుంటున్నట్టు అభియోగాలు ఉన్నాయి.ఈ నేపథ్యంలోనే ఇటీవల డీఎంకే కీలక నేత విద్యుత్ శాఖ మంత్రి సెంథిల్ బాలాజీ టార్గెట్‌గా ఐటీ,ఈడీ సోదాలు జరిగాయి. సెంథిల్ బాలాజీని ఈడీ అధికారులు అరెస్టు చేశారు. ఇటీవలే బాలాజీ బెయిల్‌పై విడుదలై బయటకు వచ్చారు. అయితే మరోసారి మార్చి 6వ తేదీ నుంచి తమిళనాడులో సెంథిల్ బాలాజీ, అలాగే మద్యం అమ్మకాల్లో అక్రమాలు జరిగాయంటూ %ూూహీూజ% కేంద్ర కార్యాలయంతో పాటు పలు డిస్టలరీస్ పైనా ఈడీ అధికారులు సోదాలు చేపట్టారు. ఈ సోదాల్లో లెక్కల్లో చూపని 40 లక్షల రూపాయల నగదును సీజ్ చేశారు. అలాగే మద్యం విక్రయాల్లో అక్రమాలు జరిగాయన్న అనుమానానికి సంబంధించి కీలకమైన పత్రాలను స్వాధీనం చేసుకున్నారు.

తమిళనాడు ప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తున్న మద్యం విక్రయాలకు సంబంధించి మద్యం సరఫరా చేస్తున్న డిస్టలరీస్ యజమానులు డిఎంకెలో కీలక నేతలుగా మాజీ మంత్రులుగా ఎంపీలుగా ఉన్న విషయాన్ని ఈడీ అధికారులు గుర్తించారు. అగ్రిమెంట్ ప్రకారం ప్రభుత్వానికి సరఫరా చేయాల్సిన ధరలతో పోల్చితే నేరుగా షాపులకు మద్యం పంపించినట్లు ఈడీ గుర్తించింది. మద్యం అమ్మకాల ద్వారా వచ్చే ఆదాయం ప్రభుత్వానికి అధికారికంగా విక్రయించడం కంటే ఎక్కువగా ఉండడంతో ఈ తరహా అక్రమాలు జరుగుతున్నట్టు ప్రాథమికంగా అంచనాకు వచ్చినట్టు తెలుస్తోంది.

# రోజూ ఉదయం పచ్చికొబ్బరిని కచ్చితంగా తినాల్సిందే.. ఎందుకో తెలుసా..?



సత్యమేవ జయతే - ఆరోగ్య చిట్కాలు

దైవానికి నైవేద్యంగా సమర్పించేందుకు హిందువులు తరచూ కొబ్బరికాయలను వాడుతుంటారు. అయితే కొందరు టెంకాయలను తెచ్చి అందులో ఉన్న కొబ్బరిని బయటకు తీసి దాంతో వంటలు కూడా చేస్తుంటారు. కొబ్బరికాయల్లోని కొబ్బరితో అనేక కూరలు కూడా తయారు చేయవచ్చు. కొబ్బరి పచ్చడి ఎంతో రుచిగా ఉంటుంది. ఇది అన్నం లేదా దోశ, ఇడ్లీ వంటి వాటిల్లోకి కూడా అద్భుతంగా ఉంటుంది. అయితే ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో భాగంగా పచ్చి కొబ్బరిని తినాలని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. పచ్చి కొబ్బరిలో మన శరీరానికి అవసరం అయ్యే అనేక పోషకాలు ఉంటాయి. పచ్చి కొబ్బరిని ఉదయం తింటే అనేక లాభాలను పొందవచ్చని వారు అంటున్నారు.

మెదడు పనితీరుకు..

పచ్చి కొబ్బరిలో మీడియం చెయిన్ ట్రై గ్లిజరైడ్స్ (ఎంసీటీ) ఉంటాయి. ఇవి రోజంతటికీ కావల్సిన శక్తిని మనకు అందిస్తాయి. పచ్చి కొబ్బరిని తింటే లభించే ఎంసీటీలు మన మెదడును కూడా ఉత్తేజంగా మారుస్తాయి. దీంతో ఆందోళన, కంగారు వంటి సమస్యలు తగ్గుతాయి. ఏ విషయంపై అయినా సులభంగా ధ్యాస పెట్టగలుగుతారు. బద్దకం పోతుంది. రోజంతా యాక్టివ్‌గా ఉంటారు. చురుగ్గా పనిచేస్తారు. శక్తి స్థాయిలు ఏమాత్రం తగ్గవు. ఎంత పనిచేసినా అలసిపోకుండా ఉంటారు. పచ్చి కొబ్బరిని తినడం వల్ల జ్ఞాపకశక్తి, ఏకాగ్రత కూడా పెరుగుతాయి. దీంతో నిర్ణయాలు తీసుకునే ఆలోచనా శక్తి కూడా లభిస్తుంది.

బరువు తగ్గేందుకు..

పచ్చి కొబ్బరిలో ఫైబర్ అధికంగా ఉంటుంది. అందువల్ల పచ్చి కొబ్బరిని తింటే ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. కడుపు నిండిన భావనతో ఉంటారు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. దీని వల్ల బరువు తగ్గడం సులభతరం అవుతుంది. పచ్చి కొబ్బరిని ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల శరీరంలోని కొవ్వు కరుగుతుంది. ముఖ్యంగా పొట్ట దగ్గరి కొవ్వంతా మంచులా కరిగిపోతుంది. దీంతో అధిక బరువు తగ్గుతారు. ఈ కొబ్బరిని తినడం వల్ల మనకు లారిక్ యాసిడ్ లభిస్తుంది. ఇది యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్, యాంటీ ఫంగల్ గుణాలను కలిగి ఉంటుంది. కనుక మన శరీర రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. శరీరం వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుంది. అలాగే పచ్చి కొబ్బరిలో యాంటీ ఆక్సిడెంట్లు కూడా అధికంగానే ఉంటాయి. ముఖ్యంగా ఈ కొబ్బరిలో ఉండే పాలిఫినాల్స్ రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తాయి.

పచ్చి కొబ్బరిని ఆహారంలో భాగం చేసుకుంటే చర్మానికి కావల్సిన తేమ లభిస్తుంది. దీంతో చర్మం సహజసిద్ధంగా మృదువుగా మారుతుంది. పొడిబారిన చర్మానికి రక్షణ లభిస్తుంది. అలాగే ఈ కొబ్బరిలో ఉండే ఐరన్ శిరోజాలను ఆరోగ్యంగా ఉంచుతుంది. దీంతో జుట్టు ఒత్తుగా పెరుగుతుంది. దృఢంగా మారుతుంది. జుట్టు కుదుళ్ల నుంచి బలంగా ఉంటుంది. పచ్చి కొబ్బరిని తాజాగా ఉన్నది తీసుకోవాలి. దాన్ని 1 లేదా 2 చిన్న ముక్కలు తీసుకుని అవసరం అనుకుంటే కాస్త బెల్లంతోపాటు కలిపి తినాలి. రోజుకు 2 సార్లు కూడా దీన్ని తినవచ్చు. లేదా మీరు రోజూ తినే ఆహారాలపై పచ్చి కొబ్బరి తురుము చల్లి కూడా తినవచ్చు. ఇలా పచ్చి కొబ్బరిని తింటుంటే అనేక ప్రయోజనాలను పొందవచ్చు.

# రైలు ప్రమాదం జరిగితే ఏం చేయాలి.? ఎలాంటి చర్యలు తీసుకోవాలి..



రైలు ప్రమాదం జరిగితే ఏం చేయాలి.? ఎలాంటి చర్యలు తీసుకోవాలి.. అనే విషయాలపై మాక్ డ్రిల్ నిర్వహించారు. సికింద్రాబాద్ సెంట్రల్ రైల్వే అధికారులు ఈ మాక్ డ్రిల్ నిర్వహించగా.. అసలు ఏం జరిగింది.? ఆ వివరాలు ఎలా.? అనే విషయాలు ఇప్పుడు తెలుసుకుందామా..

రైలు పట్టాలు తప్పడం, రెండు రైళ్లు ఢీకొనడం లాంటి రైలు ప్రమాదాలు జరిగినప్పుడు ఎలా స్పందించాలి. ఎలాంటి రక్షణ చర్యలు చేపట్టాలి అనే దానిని ప్రజలకు వివరించేందుకు సికింద్రాబాద్ సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు మాక్ డ్రిల్ నిర్వహించారు. రైలు ప్రమాదం జరిగినప్పుడు ఏఏ డిపార్ట్మెంట్ లు అందుబాటులో ఉంటాయి. ఎవరు ఎలా స్పందిస్తారు అనే దానిని చేసి చూపించారు. రైలు ప్రమాదంలో చిక్కుకున్న ప్రయాణికులను ఏవిధంగా బయటకు తీయాలి అనే దానిని కళ్ళకు కట్టినట్లు మాక్ డ్రిల్ చేసి చూపించిన రైల్వే అధికారులు. బొల్లారం రైల్వే స్టేషన్‌లో ఈ మాక్ డ్రిల్ నిర్వహించిన రైల్వే అధికారులు.మాక్ డ్రిల్‌లో 22 మంది ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది, 24 మంది స్కాట్ అండ్ గైడ్స్ సిబ్బంది, 50 మంది ఫైర్ బ్రిగెడర్స్, మెడికల్, సిగ్నల్ అండ్ టెలి కమ్యూనికేషన్స్ సిబ్బంది, యూట్యూబ్ లైవ్ టెలికాస్ట్ సిబ్బంది, ఆర్పిఎఫ్ పోలీసులతో పాటు ఎస్డిఆర్ఎఫ్ సిబ్బంది మార్క్ డ్రిల్ పాల్గొని రైలు ప్రమాదం జరిగినప్పుడు ఏ విధంగా స్పందించాలో ప్రాక్టికల్‌గా చేసి చూపించారు. రైలు ప్రమాదం జరిగినప్పుడు రైలులో చిక్కుకుపోయిన ప్రయాణికులను బయటకు తీసుకురావడం కొరకు రైలు కిటికీలను కట్ చేయటం రైలు టాప్‌లో హోల్ పెట్టి లోపలికి రైల్వే సిబ్బంది దిగి ప్రయాణికులను బయటకు తీసుకురావడం.. తీసుకొచ్చిన ప్రయాణికులను ఆంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించడం లాంటివి కళ్లకు కట్టినట్టు చూపించింది రైల్వే సిబ్బంది.

రైలు ప్రమాదంలో మరణించిన లేదా గాయపడ్డ ప్రయాణికుల వివరాలు తెలుసుకోవడంతో పాటు వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించటం లాంటివి ఇలా చేయాలో చేసి చూపించారు. రైలు అగ్నిప్రమాదం జరిగినప్పుడు ఏ విధంగా మంటలు ఆర్పాలి ఏ విధంగా స్పందించాలనేది చూపించిన రైల్వే ఫైర్ అధికారులు.

# ఈ ముఖ్యమంత్రికి మానవత్వం ఉందా... ఇంతకింత శాస్తి జరుగుతుంది: కల్వకుంట్ల కవిత

న తండ్రి కేసీఆర్ ను ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. ఉద్యమ నేత, ప్రజా నాయకుడు, గౌరవనీయులు అయిన కేసీఆర్ ను ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలు ఆక్షేపణీయం అని కవిత విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నానని తెలిపారు. మానవత్వంలేని ముఖ్యమంత్రి తన వైఖరి మార్చుకోవాలని కవిత హితవు పలికారు. ఇటువంటి దుశ్చర్యను తెలంగాణ సమాజం గమనిస్తోందని, సమయం వచ్చినప్పుడు మీకు ఇంతకింత శాస్తి జరుగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు రేవంత్ రెడ్డి వ్యాఖ్యల వీడియోను కూడా కవిత పంచుకున్నారు.

స్టేచర్ ఉందని విర్రవీగితే మిమ్మల్ని స్ట్రెచర్ మీదికి చేర్చారు... మీరు ఇంకా మార్చుకోకపోతే మార్చురీకి పోతారు అంటూ రేవంత్ రెడ్డి పరోక్ష వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై ఇప్పటికే కేటీఆర్ కూడా స్పందించారు.

## ఎడిటోరియల్


## ఆదివాసీ యోధుడు సెడ్మాకే



భారతీయ సమరయోధులను స్మరించుకునే తరుణంలో తొలి తరం ఆదివాసీ వీరుడైన పులిసూర్ బాబురావ్ సెడ్మాకి పోరాటాన్ని నేటి తరానికి పరిచయం చేయాల్సిన అవసరం ఉంది. తొలి స్వాతంత్ర్యం సంగ్రామం 1857 నుండి 1947 దాకా జరిగిన స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న భూమి పుత్రులను బ్రిటిష్ పాలకులు బలి తీసుకున్నారు. కొందరిని బానిసలుగా, పీడితులుగా మార్చారు. రాజ్య దురాక్రమణదారులైన తెల్లదొరలు ఆదివాసులపై కుట్రలు, కుతంత్రాలతో యుద్ధం ప్రకటిస్తూ తాంతియా భీల్, రాణి దుర్గావతి, రాణి మా గైడిన్లూ, బిర్సాముండా, రాంజీగోండ్ మొదలైన ఆదివాసీ యోధులను బలిగొన్నారు.మధ్య భారతదేశంలో క్రీ.శ. 1240 –1749 వరకు మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, చత్తీస్‌గఢ్, ఒడిశా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల పరిధిలో ఏర్పడిన ఆదివాసీ గోండ్వానా రాజ్యంలో రాజులుగా వెలుగొందిన గోండు గిరిజన పాలకులను, జమీందారులను, మోకాసలను సైతం బలిగొన్నారు. గోండ్వానా సమరశీలురలో పులిలాంటి యోధుడు పులిసూర్ బాబురావ్ సెడ్మాకీ. గోండ్వానా రాజ్యంలో సెడ్మాకీ 'ఆదియోధుడు'. మధ్య భారతావనిలో గోండ్వానా ప్రాంతమైన చంద్రాపూర్ (మహారాష్ట్ర) లోని గోండులు సెడ్మాకీ ఆధ్వర్యంలో తిరుగుబాటు (185658) చేయగా, మరోవైపు ఆదిలాబాద్ సరిహద్దుల్లో మార్సికోల్ల రాంజీ గోండ్ బ్రిటీష్ సైన్యాలపై రోహిల్లాలు గోండుల తిరుగుబాటు (1857- 60) ఉద్విగ్నంగా జరిగింది.భారత స్వాతంత్ర్య సమరంలో ఆరిపోతున్న దీపాలను వెలిగిస్తున్నట్లు%ొ% నేలకొరిగిన వీరుని స్థానంలో మరొకరిని ఎదిగేలా చేసి తెల్లదొరతనంపై ఎదురు దాడికి సిద్ధం చేశారు. ఎన్నో సవాళ్ళను, ప్రతిబంధకాలను ఎదుర్కొంటూ గోండ్వానా రాజ్య సంరక్షణ సమరానికి నాయకత్వం వహించిన గోండ్వాన వీరుడు సెడ్మాకీ గోండ్వానాలో అంతర్భాగమైన మహారాష్ట్రలోని చంద్రాపూర్ జిల్లా గోండి గ్రామంలో జమీందారి కుటుంబంలో 1833, మార్చి 12న జన్మించిన సెడ్మాకీ బాల్యం నుంచే అస్త్ర, శస్త్ర విద్యలో నైపుణ్యం సాధించి 25 ఏళ్ళకు -జమీందారీ వంశ వారసుడిగా బాధ్యతలు తీసుకున్నాడు. దురాక్రమణ, దుశ్చర్యల నుంచి రాజ్య రక్షణకు ప్రతిజ్ఞ చేశాడు. తెల్లదొరల ఆకృత్యాలను, వారి దాడులను తిప్పికొట్టడానికి కోయత్తోరులను, మరాఠీలను, ముస్లింలను కూడా ఏకం చేసి తన సైన్యంతో తెల్లదొరలపై తొలిసారిగా 1858, మార్చి 22న యుద్ధం ప్రకటించాడు. ఆ యుద్ధంలో బ్రిటీష్ సైన్యాన్ని సెడ్మాకీ చిత్తుగా ఓడించాడు. బ్రిటీష్ కెప్టెన్ క్రికటన్ సారథ్యంలో సిగ్నాపూర్ పరిసరాలలో గోండులపై దండెత్తినా పరాజయం తప్పలేదు. పైగా చంద్రాపూర్ వైపు పారిపోయి తలదాచుకున్నారు.బ్రిటీష్ బలగాలు సెడ్మాకీని ఓడించడానికి బ్రిటిష్ సైన్యాధిపతిగా నెక్స్ ఫియార్‌ను మరోసారి యుద్ధానికి పంపించారు. ఆధునిక ఆయుధాలు కొరవడినప్పటికీ గోండు సైన్యాలు సాంప్రదాయక బరిసెలు, బల్లెములు, బడితెలు, కత్తులతోనే ఎదుర్కొని బ్రిటిష్ సైన్యాలను ఓడించారు. యుద్ధంలో పరాజయాన్ని జీర్ణించుకోలేని బ్రిటిష్ ప్రభుత్వం సెడ్మాకీని ఒక కొరియర్ ద్వారా నిర్బంధించడానికి ప్రణాళికలు చేసింది. క్రికటన్, నెక్స్ ఫియార్ లు సెడ్మాకీని పట్టించిన వారికి కానుకగా జమీందారీగా నియమిస్తామని ప్రకటించారు. తనకు ఆమోదీ రాజపుత్రిక లక్ష్మీబాయి నమ్మినబంటు కావడంతో రక్షణార్థం ఆమె వద్దకు తరచూ వెళ్లేవాడు. ఆమె సెడ్మాకీ పోరాట పటిమను ప్రశంసిస్తూ, తన వద్ద విశ్రాంతి తీసుకోవాలని కోరింది. ఆమె నమ్మక ద్రోహంతో సైన్యానికి సమాచారం తెలిపిందామె. రాత్రికి రాత్రే ఆంగ్లేయులు నిద్రిస్తున్న సెడ్మాకీని బంధించి చంద్రాపూర్ తరలించారు. తెల్లదొరల కబంధ హస్తాలకు చిక్కి పాతికేళ్ళ వయసులోనే 1858, అక్టోబర్ 21న ఉరికంబమెక్కినాడు. స్వాతంత్ర్య పోరాటంలో ప్రాణత్యాగం చేసిన సెడ్మాకీ అజరామరుడు

# హత్యలతో పరువు నిలుస్తుందా?





మిర్యాలగూడలో ఆరేళ్ల క్రితం సంచలనం సృష్టించిన ప్రణయ్ పరువు హత్య కేసు తాజాగా ఓ కొలిక్కి రావడం ముదావహం. ప్రధాన నిందితుడికి ఉరిశిక్షను, మిగిలిన ఆరుగురికీ యావజ్జీవ కారాగారాన్ని విధిస్తూ నల్లగొండ రెండో అదనపు జిల్లా కోర్టు ఇచ్చిన తీర్పు హతుడు ప్రణయ్ తల్లిదండ్రులకు, ఇతర కుటుంబ సభ్యులకే కాకుండా ఈ దారుణ సంఘటన గురించి విని కలతపడిన ఎందరికో ఊరట కలిగించిందనడంలో సందేహం లేదు. చిన్ననాడే చివుళ్లు తొడిగిన స్నేహం ప్రేమగా మారి, పెళ్లితో ఆ జంట ఒక్కటైతే, అమ్మాయి తండ్రి పరువు పేరిట అబ్బాయిని పథకం ప్రకారం తుదముట్టించిన తీరు మానవతావాదులందరినీ కంటతడి పెట్టించింది. సాధారణంగా ఇస్లామిక్ దేశాలలో వినబడే పరువు హత్య అనే పదానికి ఇండియా దగ్గరై చాలా ఏళ్లే అయింది. భిన్న కులాలు, మతాలకు ఆలవాలమైన భారతీయ సమాజం ఇలాంటి ఘోరాలు, దారుణాలకు ఎన్నో ఏళ్లుగా సాక్షీభూతంగా నిలుస్తోందంటే ఆశ్చర్యం లేదు.కులమతాల పట్టింపులు ఎక్కువగా కనబడే హర్యానా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లోని గ్రామీణ ప్రాంతాల్లో ఈ దురాగతాలు ఎక్కువ కాగా, ఉభయ తెలుగు రాష్ట్రాలలోనూ అడపాదడపా పరువు హత్యలు ప్రకంపనలు సృష్టిస్తూనే ఉన్నాయి. నేషనల్ క్రైమ్ బ్యూరో రికార్డ్ ప్రకారం చూసినా రానురాను పరువు హత్యలు పెరుగుతున్నాయన్న సంగతి విశదమవుతుంది. తమ కులానికో, మతానికో చెందనివారిని పెళ్లి చేసుకున్నారనే ఆవేశంతో, పరువు మంటగలిసిందనే ఆక్రోశంతో.. కనీపెంచి పెద్ద చేసిన కన్నబిడ్డలనే చేజేతులా చంపుకుంటున్నారు. ఇటీవల సూర్యాపేటలో కృష్ణ అనే యువకుడు తమ కుమార్తెను కులాంతర వివాహం చేసుకున్నాడనే కోపంతో అమ్మాయి తరపువారు పథకం ప్రకారం మట్టుబెట్టగా, తనకు ఇష్టమైన వ్యక్తిని వివాహం చేసుకున్న ఓ మహిళా కానిస్టేబుల్‌ను సోదరుడే హైదరాబాద్‌లో నడిరోడ్డుపై కిరాతకంగా నరికి చంపాడు. బహిరంగంగా జరిగే ఇలాంటి కొన్ని పరువు హత్య లు వెలుగు చూస్తుండగా, గుట్టుమట్టుగా సాగిపోయే కొన్ని హత్యలు పోలీసుల వరకూ రావడం లేదు. తన కూతురో, కుమారుడో కులాంతర వివాహం చేసుకున్నాడనే ఆగ్రహంతో కన్నబిడ్డనే కుటుంబ పెద్ద కడతేర్చినప్పుడు, ఇతర కుటుంబ సభ్యులకు తెలిసినా ఫిర్యాదు చేసేందుకు ముందుకు రావడం లేదు సరికదా, తమ పరువు నిలిపేందుకు కుటుంబ పెద్ద చేసిన త్యాగంగా జరిగిన సంఘటనను భావించడం దీనికి కారణం.

విచారమేమంటే, పరువు హత్యలపై ఇదమిత్థమైన చట్టాలేవీ లేకపోవడం. పరువు హత్యలకు సంబంధించిన కేసుల దర్యాప్తునకు, విధించే జరిమానాలు, శిక్షలకు మార్గదర్శకాలను నిర్దేశిస్తూ ప్రత్యేకమైన చట్టాల రూపకల్పన జరగాలని లా కమిషన్ పన్నెండేళ్ల క్రితం తన 242వ నివేదికలో స్పష్టంగా పేర్కొన్నా ఆ దిశగా ఇప్పటివరకూ సరైన ప్రయత్నాలు జరగలేదనే చెప్పాలి. ఇండియన్ పీనల్ కోడ్‌లో పరువు హత్యల ప్రస్తావన, అందుకు తగిన శిక్షలగురించిన వివరణ లేకపోగా, తాజాగా దాని స్థానంలో గత ఏడాదే అమలులోకి వచ్చిన భారతీయ న్యాయ సంహితలోనూ స్పష్టత లేకపోవడం విచారకరం. అయితే 302 సెక్షన్‌లో మరణశిక్ష, యావజ్జీవ ఖైదు, జరిమానాలతోపాటుగా కులమతాలు, అటువంటివాటి కారణంగా సామూహికంగా సాగించే హత్యాకాండను కూడా చేర్చడం కొంతలో కొంత నయం.

సాటి కులస్థులలో తమ పరువు పోయిందనే ఆక్రోశంతో పరువు హత్యలకు పాల్పడేవారు పర్యవసాల గురించి ఆలోచించరు. అలాంటివారికి మిర్యాలగూడ ఉదంతం కనువిప్పు కావాలి. తన కుమార్తెను వివాహం చేసుకుని, తన పరువు తీశాడనే ఆగ్రహంతో అమ్మాయి తండ్రి పథకం ప్రకారం ప్రణయ్ ఉసురు తీసినా, తదనంతర పరిణామాలతో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కన్నబిడ్డల ప్రేమను అర్థం చేసుకోకుండా మొగ్గలోనే వారి ప్రేమను కాలరాచే కిరాతకులకు ఈ కేసు ఓ హెచ్చరిక లాంటిది. ఈ సందర్భంగా తీర్పు అనంతరం హతుడు ప్రణయ్ తండ్రి 'ఇలాంటి పరువు హత్యల వల్ల సాధించేదేమిటి? నా కోడలికి భర్త లేడు. నాకు కొడుకు లేడు. నా మనవడికి తండ్రి లేడు. ఈ తీర్పుతోనైనా ఇలాంటి హత్యలు ఆగిపోవాలి' అంటూ చేసిన ఆవేదనాభరిత వ్యాఖ్యలు అర్థం చేసుకోదగినవి. ఆయన ఆకాంక్ష నెరవేరాలని, ఇలాంటి పరువు హత్యలకు ఇకనైనా అడ్డుకట్ట పడాలని ఆశిద్దాం. నాగరిక సమాజంలో మరొకరి ప్రాణం తీసే హక్కు ఏ కులానికీ, ఏ మతానికీ, ఏ వ్యవస్థకూ లేదు.

# పర్యావరణంపై ప్రజాచైతన్యం



ప్రజలలో పర్యావరణం పట్ల పెరుగుతున్న స్పృహను ఇటీవల జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు ప్రతిబింబిస్తున్నాయి. అధికారం లో ఉన్న పార్టీకి వ్యతిరేకంగా ఎందుకు ఓటు వేశారని పోల్‌స్టర్లు ప్రజలను అడిగినప్పుడు ఢిల్లీ గుండా వెళ్ళే 22 కి.మీ. పొడవునా యమునా నదిలో కాలుష్యం ప్రధాన సమస్యగా పేర్కొన్నారు. ఆ తర్వాత విషపూరిత వాయు కాలుష్యం, ఢిల్లీలో పేరుకుపోయిన చెత్తలను ప్రధాన సమస్యలుగా ప్రజలు ప్రస్తావించారు. ఇప్పటివరకు, పర్యావరణ సమస్యలు రాజకీయ పార్టీల మేనిఫెస్టోలలో మాత్రమే కనిపిస్తూ వచ్చాయి. కానీ బహుశా దేశంలో మొదటి సారిగా ఢిల్లీ ఎన్నికల్లో ఆయా సమస్యలపై ప్రజలు గళం విప్పారు. ఈ ప్రజా చైతన్యం దేశ పర్యావరణ వ్యవస్థలో తగు మార్పుకు దారితీస్తుందని ఆశిద్దాం. అయితే, మన ప్రభుత్వాలు, రాజకీయ నేతలు పర్యావరణ సమస్యలను పట్టించుకోవడం లేదని చెప్పలేం. అయినా ఈ సమస్యలు రోజురోజుకూ మరింత తీవ్రతరం ఎందుకు అవుతున్నాయో గమనించని పక్షంలో ఎన్ని ప్రయత్నాలు చేసినా ప్రయోజనం ఉండదు.

దాహరణకు ఢిల్లీ యమునా కాలుష్యాన్ని తీసుకోండి. ఇప్పుడు ఢిల్లీలో కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం యమునా నది ప్రక్షాళన గురించి దృష్టి సారిస్తున్న సమయంలో ఈ వాస్తవాలను పరిగణనలోకి తీసుకోవాలి. గతంలో కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యమునా నదిని శుభ్రపరచడం గురించి తీవ్రంగా ఆలోచించలేదని చెప్పలేం. మురుగునీటి కాలువగా మారిన నదిని శుభ్రం చేయాలనే ఉద్దేశం అన్ని ప్రభుత్వాలు వ్యక్తం చేశాయి. పైగా, అందుకోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భారీగా నిధులు ఖర్చు చేశాయి. అధికారిక అంచనా ప్రకారం, 2017 నుండి 2021 మధ్య నాలుగు సంవత్సరాలలో రూ. 6,500 కోట్లు ఖర్చు చేశారు. ఇది చాలా పెద్ద మొత్తం. కాబట్టి, పర్యావరణం ప్రభుత్వ నిబద్ధత లేదా నిధుల గురించిన సమస్య కాదని గ్రహించాలి. పైగా, నదిని శుభ్రం చేయడానికి ఒక ప్రణాళిక ఉంది. ఇది ఢిల్లీ గురించి కాబట్టి, సుప్రీం కోర్టు నుండి నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ వరకు దాదాపు ప్రతి కోర్టులో ఈ కార్యాచరణ ప్రణాళికను సమీక్షించడానికి క్రియాశీల కేసులు ఉన్నా యి. ప్రతి నెలా, రాష్ట్ర ప్రభుత్వం ఒక నివేదికను శ్రద్ధగా తయారు చేసి కోర్టులలో దాఖలు చేస్తున్నది. కాబట్టి కొత్త ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించిన తర్వాత గత ప్రభుత్వం ఏమీ చేయలేదని లేదా ఎవరూ పట్టించుకోలేదని భావించకూడదు. ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు ప్రజలను ఆకట్టుకునేందుకు ప్రదర్శించిన వాక్చాతుర్యం అధికారంలోకి వచ్చిన తర్వాత అవసరమైన, కీలకమైన పరిగణించదగిన చర్యలకు పనికిరాదని గ్రహించాలి. నిధులు, ఆసక్తి, కార్యాచరణ ప్రణాళిక ఉన్నప్పటికీ, నది స్థితిలో స్పష్టంగా ఎందుకు మార్పు రావడం లేదో గ్రహించాలి.ఢిల్లీ కాలుష్య నియంత్రణ కమిటీ దాఖలు చేసిన నెలవారీ నివేదికల ప్రకారం, చాలా నెలల్లో, నది నీటి నాణ్యత, పల్లా వద్ద నగరంలోకి ప్రవేశించేటప్పుడు లేదా వజీరాబాద్ వద్ద నీటిని తీసుకునే ప్రదేశం నుండి చాలా బాగుంటుంది. కానీ ఢిల్లీ గుండా దాని 22 కి.మీ ప్రయాణంలో కొన్ని కిలోమీటర్లలోనే అది చనిపోతుంది. వాస్తవం ఏమిటంటే, అది ప్రభావవంతంగా ఉండేలా కార్యాచరణ ప్రణాళికను తిరిగి రూపొందించాల్సిన అవసరం ఉంది. సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ (సిఎస్ఇ) డైరెక్టర్ జనరల్ సునీతా నరైన్ ఇటీవల పర్యావరణం, అభివృద్ధి అంశాలపై రాసే భారతదేశానికి చెందిన జర్నలిస్టుల వార్షిక సమావేశం అనిల్ అగర్వాల్ డైలాగ్ 2025లో మాట్లాడుతూ, మన దేశంలో పర్యావరణ నిర్వహణ ఖరీదైనది, సమ్మిళితం కానిదని విచారం వ్యక్తం చేశారు. మనం 2025లో ముందుకు సాగుతున్న కొద్దీ మంచి, చెడు వార్తలు ఉన్నాయి.శుభవార్త ఏమిటంటే పర్యావరణ స్పృహ పెరిగింది. 2025 ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు స్వచ్ఛమైన గాలి, స్వచ్ఛమైన యమునా, వీధుల్లో చెత్త వంటి అంశాలపై ఓటర్లు ఆందోళన చెందుతున్న సమస్యలని వెల్లడైంది. ప్రభుత్వాలు పర్యావరణం కోసం కార్యక్రమాలను ప్రకటించాల్సి వచ్చింది అని ఆమె చెప్పారు. మరోవంక, రైతులు తమ నేల, నీటి గురించి శ్రద్ధ వహించడంబీ పరిశ్రమలకు ఎటువంటి సంఘర్షణలు లేకుండా వనరుల భద్రత అవసరమని గుర్తించడం జరుగుతున్నట్లు ఆమె పేర్కొన్నారు. అయితే, మనం తగినంత ప్రతిష్ఠాత్మకం కాని కార్యక్రమాలుబీ బలహీనమైన సంస్థలుబీ ఖరీదైన సమ్మిళితం కానీ పర్యావరణ నిర్వహణ మార్గంతో నిండి ఉన్నాం అని ఆమె తెలిపారు.

ఈ సందర్భంగా సిఎస్ఇ విడుదల చేసిన "2025 స్టేట్ ఆఫ్ ఇండియాస్ ఎన్విరాన్‌మెంట్" నివేదిక ప్రకారం భారతదేశం నగరాల్లో 42 నగరాలు ప్రపంచంలోని 50 అత్యంత కలుషిత నగరాల్లో ఒకటిగా ఉన్నాయి. మన దేశంలోని మున్సిపల్ పాలన భారీ వైఫల్యాన్ని ఈ అనేకులు సూచిస్తున్నాయి. సూరత్, ఇండోర్ వంటి నగరాల విజయవంతమైన నమూనాలు ఉన్నప్పటికీ దేశంలో అత్యధికంగా నగరాలు పాలనా వైఫల్యానికి చిహ్నాలుగా మిగిలాయి. కాలక్రమేణా, నీటి సమస్యలు మరింత దిగజారిపోతున్నాయి. నీటిని పొదుపుగా మార్చాలని మనం గుర్తించాలి. మొత్తం నీటి సరఫరాను జాతీయం చేసి రేషన్ చేయాలి లేదా నీటికి తగినంత ధర నిర్ణయించాలి అని ప్రణాళిక సంఘం మాజీ డిప్యూటీ చైర్మన్ మాంటెక్ సింగ్ అహ్లువాలియా సూచించారు. పరిశ్రమల విషయంలో కాలుష్యం, మురుగునీటి అంశాలపై ఎటువంటి రాజీ ఉండకూడదని ఆయన తేల్చి చెప్పారు. చిన్నవి లేదా పెద్దవి అనే దానితో సంబంధం లేకుండా కాలుష్య కారకం చెల్లించాలని సూచించారు. ఢిల్లీ కాలుష్యం విషయంలోనే మురుగు నీటి శుద్ధి కర్మాగారాల (ఎస్‌టిపిలు) నిర్మాణాన్ని ట్రాక్ చేయడంపై మాత్రమే కాకుండా, అడ్డగించి శుద్ధి చేయడానికి తీసుకున్న మురుగునీటి పరిమాణంపై కూడా దృష్టి పెట్టాలి.

అంటే ఢిల్లీలోని పెద్ద ప్రాంతాలు భూగర్భ, నీటి వ్యవస్థలకు అనుసంధానించబడలేదని గుర్తించాలి. ఇక్కడ, పీపేజ్ నిర్వహణ కోసం ప్రజలు డీస్లడ్జింగ్ ట్యాంకర్లపై ఆధారపడటం తప్ప వేరే మార్గం లేదు. అయితే, ప్రజలు తమ సొంత మురుగునీటిని నిర్వహించుకుంటారు. దాని వల్లన మురుగునీటి పైపులైన్లను నిర్మించడం, పునరుద్ధరించడం, వాటిని అనుసంధానించబడని ప్రాంతాలకు విస్తరించడంలో ప్రభుత్వం పెట్టుబడి పెట్టవలసిన అవసరం ఉండదు. నగరాలు విస్తరిస్తున్న కొద్దీ వీటి సంఖ్య పెరుగుతోంది. జిపిఎస్ ట్యాంకర్ కదలికను పర్యవేక్షించడానికి ఒక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలి.మరోవంక, ఉపయోగించిన నీరు, బురదను తిరిగి ఉపయోగించుకునేలా డీస్లడ్జ్ చేయబడిన పదార్థాన్ని ట్రీట్‌మెంట్ పాయింట్లకు తీసుకెళ్లడం ముఖ్యం. 'శుద్ధి చేసిన' మురుగునీటిని కాలువల్లోకి విడుదల చేయకుండా, అనధికారిక ప్రాంతాల నుండి శుద్ధి చేయని మురుగు నీటితో కలిపేలా ప్రణాళిక నిర్ధారించాలి. శుద్ధి చేసిన మురుగునీటిని పూర్తిగా తిరిగి ఉపయోగించే విధంగా రీసైకిల్ చేయాలి. ప్రస్తుతం, ఢిల్లీ ఆర్థిక సర్వే ప్రకారం, శుద్ధి చేసిన మురుగునీటిలో 10 శాతం కంటే తక్కువ మాత్రమే తిరిగి ఉపయోగిస్తున్నారు. చాలా ఎస్‌టిపిలు నది ఒడ్డున లేకపోవడంతో శుద్ధి చేసిన మురుగునీటిని నదికి శుద్ధి చేయని మురుగు నీటిని తీసుకువెళ్ళే అదే కాలువలలోకి విడుదల చేస్తున్నారు. దీని ప్రభావం నీటి నాణ్యతపై పడుతుంది. ప్రస్తుతం యమునా నది నుండి నీరు తీసుకొని, మురికి నీటిని తిరిగి ఇస్తున్నాం. తిరిగి నీరు మాత్రమే నదిలో ప్రవహించే విధంగా నీటి శుద్ధి ప్రణాళికలు ఉండాలి. కేవలం ఢిల్లీలో మాత్రమే కాదు అన్ని నగరాలు ఆ విధమైన ప్రణాళికలను అనుసరించాలి. అదే విధంగా పారిశ్రామిక వ్యర్థాల నిర్వహణకు వృత్తాకార విధానం వనరుల పరిరక్షణ, కార్బన్ ఉద్గారాల తగ్గింపులో పరివర్తనాత్మక పాత్ర పోషిస్తుందని ఈ నివేదిక వెల్లడిస్తుంది. 'గుడ్ ప్రాక్టీసెస్ ఇన్ ఇండస్ట్రియల్ వేస్ట్ సర్క్యులారిటీ' అనే నివేదిక 2030 నాటికి 750 మిలియన్ టన్నుల పారిశ్రామిక వ్యర్థాలను తిరిగి ఉపయోగించుకునే సామర్థ్యాన్ని ప్రస్తావించింది.

450 మిలియన్ టన్నుల కంటే ఎక్కువ సహజ వనరులను ఆదా చేస్తుందని, 50–60 మిలియన్ టన్నుల కార్బన్ డయాక్సైడ్ సమానమైన వ్యర్థాలను తొలగిస్తుందని తెలిపింది. వృత్తాకార ఆర్థిక సూత్రాలను అవలంబించడం వల్ల పారిశ్రామిక కార్యకలాపాల పర్యావరణ ప్రభావాన్ని గణనీయంగా తగ్గించవచ్చని అది కనుగొంది. పరిశ్రమలు భారతదేశ జిడిపిలో 30 శాతానికి పైగా దోహదం చేస్తాయి. సహజ వనరులను గణనీయంగా వినియోగించేవి, యు వ్యర్థాలను ఉత్పత్తి చేసేవి కావడంతో అవి కాలుష్యం, కార్బన్ ఉద్గారాలకు కూడా ప్రధాన వనరులు అని సునీతా నరైన్ తెలిపారు. మరోవంక, 2030 నాటికి ఐక్యరాజ్యసమితి భూమి క్షీణత ఎజెండాను నెరవేర్చడానికి, 77 జిల్లాల (వీటిలో 70 శాతం తూర్పు, దక్షిణ భారతదేశంలో ఉన్నాయి) భూమి కోతపై భారతదేశం జోక్యం చేసుకోవాల్సిన అవసరం ఉందని నేచర్‌లో ప్రచురించబడిన 2025 శాస్త్రీయ నివేదిక పేర్కొంది. ప్రపంచవ్యాప్తంగా భూమి క్షీణిస్తోంది. ఈ భూమి కొత్త పంట భూములు, పాడి భూములు, చిత్తడి నేలలు, అటవీ, గడ్డి భూములతో అనుసంధానించిన జనాభాలో దాదాపు సగం మందిని ప్రభావితం చేస్తుంది.

# కనీవినీ ఎరుగని అసమానతల ప్రపంచం!

కనీవినీ ఎరుగని అసమానతల ప్రపంచం!"ఇక్కడ తిరుగులేని ఆర్థిక వాస్తవం ఉంది. దాన్ని మనం తప్పనిసరిగా ఎదుర్కోవాల్సిందే. ఇంత ఆదాయ, సంపద అస మానతను, సంపదల కేంద్రీకణను చరిత్ర చూడలేదు " అమెరికా డెమొక్రటిక్ సోషలిస్టు బెర్నీ శాండర్స్ ఆక్స్‌ఫామ్ 2024 అసమానతల నివేదికకు రాసిన ముందుమాటలో చెప్పిన మాటలివి. దవోస్ ప్రపంచ ఆర్థికవేదిక 54వ వార్షిక సమావేశాల సందర్భంగా దీన్ని విడుదల చేశారు. దీనిలో పేర్కొన్న వివరాలు కొందరికి నమ్మశక్యం కానం తగా ఉన్నాయంటే అతిశయోక్తి కాదు. అమెరికా సమా జంలో దిగువన ఉన్న సగంమంది కంటే ముగ్గురు ఎక్కువ సంపదలను కలిగి ఉన్నారు. అరవైశాతం మంది కార్మికులు చాలీచాలని వేతనాలతో జీవిస్తు న్నారు. సాంకేతిక పరిజ్ఞానం కారణంగా కార్మికుల ఉత్పాదకత భారీఎత్తున పెరిగినప్పటికీ యాభై ఏండ్ల నాటి కంటే అమెరికా కార్మికుల సగటు వేతనాలు నేడు తక్కువగా ఉన్నాయని శాండర్స్ పేర్కొన్నాడు. ఆక్స్‌ఫామ్ చెప్పినట్లు ఇది ఒక్క అమెరికా సమస్య మాత్రమే కాదు అన్నాడు. 2020 తరువాత ఐదు వందల కోట్ల మంది జనం పేదలుగా మారితే ఐదుగురు కుబేరుల సంపద రెండు రెట్లు పెరిగింది. ఇది ప్రపం చానికి చెడువార్త అన్నాడు. రాబడి, సంపదల అసమానతల తీవ్ర తకు ఒక మచ్చుతునక అమెజాన్ సంస్థ అధిపతి జెఫ్ బెజోస్ ఉదంతం. అతగాడు ప్రపంచ కుబేరుల్లో ఒకడు. సంపద విలువ 167.4 బిలియన్ డాలర్లు.దీనిలో 2020 తరువాత పెరిగిన మొత్తమే 32.7బి.డాలర్లు ఉంది.అందుకే దాన్ని ఏం చేయాలో తోచక 550 కోట్ల డాలర్లు ఖర్చుచేసి తన కంపెనీ తయారు చేసిన రాకెట్లో ఆకాశపు అంచులదాకా వెళ్లి వచ్చాడు. ఆహా ఎంత అదృ ష్టం అనుకున్నాం తప్ప ఆ సొమ్ముతో ఎంతోమంది పేదలకు విద్య, వైద్య సౌకర్యాలు కల్పించవచ్చని ఆలోచించలేకపోయాం. ఆర్టీసి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ వీలు కల్పిస్తున్న ప్రభుత్వా లను విమర్శించే వారు అమెజాన్ అధిపతి పది నిమిషాల పది సెకండ్ల పాటు అంతరిక్షంలో విహరించటానికి అతగాడు చేసిన నలభై అయిదు వేల కోట్ల రూపాయలతో ఒక ఏడాది పాటు దేశ మంతటా మహిళలకు ఆర్టీసీల్లో ఉచిత ప్రయాణం కల్పించవచ్చు. తన కంపెనీలో యూనియన్ ఏర్పాటు చేసుకోవటాన్ని అడుగడు గునా అడ్డుకుంటున్న ఆ ధన మదాంధుడిని ఎప్పుడైనా నిరసిం చారా? తమ కంపెనీ హెూల్ ఫుడ్స్ ద్వారా విక్రయించే రొయ్యలను శుద్ధి చేసే అతగాడి ఫ్యాక్టరీలో పనిచేసే మహిళలను విశ్రాంతికి, చివరికి పానీయం కూడా తాగేందుకు సమయం ఇవ్వని పెద్ద మనిషని ఎంతమందికి తెలుసు?ఈ ప్రపంచం కొద్ది మందికి భూతల స్వర్గం అయితే అత్యధి కులకు భూతాల నిలయం.2020 నాటికి ఉన్న సంపదతో పోలిస్తే బిలియనీర్లు మూడేండ్లలో 34శాతం లేదా 3.3లక్షల కోట్ల డాలర్ల మేర పెంచుకున్నారు. ద్రవ్యోల్బణం వీరికి మూడు రెట్ల సంపదను పెంచింది. దీన్ని మరోవిధంగా చెప్పాలంటే ఆ మేరకు సామాన్యుల జేబుల నుంచి మా యమైంది. సంపదంతా జనాభాలో కేవలం 21శాతం మంది ఉండే ధనికదేశాల్లోనే కేంద్రీకృతమైంది. ప్రయివేటు సంపదల్లో 69శాతం, ప్రపంచ బిలియనీర్లలో 74 శాతం మంది ఇక్కడే ఉన్నారు. ద్రవ్య సంబంధ ఆస్తులలో ప్రపంచం లోని ఒకశాతం మంది వద్ద 43శాతం, ఐరోపాలో 47, ఆసియాలో 50శాతం ఉన్నాయి. 1995-2015 మధ్య కాలంలో 60 ఫార్మా కంపెనీలు పదిగా మారాయి. కేవలం రెండు అంతర్జాతీయ కంపెనీలు ప్రపంచ విత్తన మార్కెట్‌లో 40 శాతం వాటా కలిగి ఉన్నాయి. నాలుగు కంపెనీలు ప్రపంచ పురుగుమందుల మార్కెట్‌లో 62 శాతం వాటా కలిగి ఉన్నాయి. ఆన్‌లైన్ ప్రకటనల్లో మూడొంతుల ఖర్చు ఫేస్‌బుక్, ఆల్ఫాబెట్, అమెజాన్ కంపెనీలకే పోతోంది. వెతు కులాటలో 90శాతం గూగుల్ ద్వారానే జరుగుతోంది. ఎకౌంటింగ్ మార్కెట్‌లో 74శాతం నాలుగు కంపెనీలదే. గుత్తా ధిపత్యం పెరుగుతున్నదని, అది అసమానతలకు దారితీస్తున్నదని ఐఎంఎఫ్ వంటి సంస్థలు అంగీ కరించినా నివారణకు ఎలాంటి చర్యలూ తీసు కోవటం లేదు. ప్రపంచంలో నిజ వేతనాలు తగ్గు తున్నట్లు, దీంతో అసమానతలు పెరుగుతున్నట్లు ప్రపంచ కార్మిక సంస్థ(ఐఎల్ఓ) పేర్కొన్నది. ద్రవ్యో ల్బణానికి అనుగుణంగా వేతనాలు పెరగని కార ణంగా గడిచిన రెండేండ్లలో 79.1 కోట్ల మంది కార్మికులు 1.5లక్షల కోట్ల డాలర్లు నష్టపోయినట్లు పేర్కొన్నది. ఉమ్మడి రాష్ట్రంలో సవరించటం తప్ప తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ రెండుగా విడివడిన పదేండ్లలో ఒక్కసారి కూడా కనీస వేతనాలను సవ రించకపోవటం లేదా మూసాయిదా పేరుతో అడ్డు కోవటం తెలిసిందే. ప్రపంచమంతటా ఇదే వైఖరి.విద్య, వైద్యం వంటి సేవలను వస్తువులుగా మార్చి వాటిని ప్రభుత్వం రంగం నుంచి తప్పించి ప్రయివేటు కార్పొరేట్‌లు స్వంతం చేసుకొని లాభాలు దండుకోవటం కూడా అసమానతలకు దారితీస్తున్నది. కాలుష్యాల నిరోధ చర్యలు తీసు కోకుండా గతంలో లబ్దిపొందిన కార్పొరేట్లే ఇప్పుడు వాటి నివారణ పేరుతో ప్రభుత్వాల నుంచి పెద్దఎత్తున రాయితీలు, సబ్సిడీలు పొందు తున్నాయి.పేద, మధ్య తరగతి దేశాలు రుణభారంతో సతమతం కావటంతో పాటు తీవ్ర అసమానతలు పెరుగుతున్నాయి. ప్రపంచ మొత్తం పేదల్లో 57 శాతం (240 కోట్ల) మంది పేద దేశాల్లో ఉన్నారు. జీవన పరిస్థితి దిగజారటంతో ప్రపంచమంతటా సమ్మెలు, ఆందోళనలు పెరుగు తున్నాయి. అమెజాన్ కంపెనీలో పని చేస్తున్నవారు 30దేశాల్లో 2022లో ఆందోళనలు చేశారు. జీవన వ్యయాల పెరుగుదలకు నిరసనగా 2023లో 122 దేశాల్లో ఆందోళనలు జరిగాయి. కరోనా తరువాత కోట్లాది మంది పౌరుల పరిస్థితి పూర్వపు స్థితికి చేరుకోలేదు. 2017-2020తో పోలిస్తే ప్రపంచ అతి పెద్ద కార్పొ రేట్ సంస్థలు 2021, 2022లో 89శాతం లాభాలను పెంచుకు న్నాయి. 2023 తొలి ఆరునెలల వివరాలను పరిశీలిస్తే గత రికార్డు లాభాల చరిత్రను బద్దలు కొడు తున్నట్లు కనిపిస్తున్నది. చమురు, విలాసవస్తువులు, విత్త సంబంధ కంపెనీలకు లాభాలు విపరీతంగా పెరిగాయి. ప్రపంచంలోని 0.001శాతం కార్పొరేట్లు అన్ని కార్పొరేట్ల లాభాల్లో మూడోవంతు పొందాయంటే సంపదల కేంద్రీకరణ ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. అమెరికా కంపెనీల్లో 89శాతం వాటాలు తెల్లవారి చేతుల్లో ఉండగా ఆఫ్రికన్లకు 1.1, హిస్పానిక్‌లకు 0.5శాతం ఉన్నాయి. పదకొండు శాతం మంది ప్రపంచ బిలియనీర్లు అధికారంలో లేదా రాజకీయ నేతలుగా ఉన్నారు.గడచిన నాలుగు దశాబ్దాల కాలంలో 30 ఐరోపా దేశా లలో మూడు వేల విధానపరమైన ప్రతిపాదనలను పరిశీలించగా ధనికులు మద్దతిచ్చిన వాటినే అమలు జరిపారు తప్ప పేదల వాటిని పట్టించుకోలేదు.అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ(ఐఎంఎఫ్) జరిపిన పరిశోధ నలో కార్పొరేట్ శక్తుల గుత్తాధిపత్యం పెరగటం వలన అమెరికా లోని వస్తు ఉత్పాదక రంగంలో 76శాతం మంది కార్మికుల ఆదా యాలు తగ్గాయని తేలింది. ఈ సంస్థలు, కార్మికుల వేతనాలనే కాదు మార్కెట్లను అదుపు చేస్తాయి. అవసరమైన వస్తువులు, సేవలను అందుబాటులో లేకుండా చేస్తాయి. నవకల్పనలు, కొత్త సంస్థలను ఎదగనివ్వకుండా చూస్తాయి. తమ లాభాల కోసం ప్రభుత్వ సేవలను ప్రయివేటీకరించేట్లు చూస్తాయి. తమ లాభాలకు ముప్పురాకుండా ధరలను కూడా పెంచుతాయి. వీటికి ప్రభుత్వాలు ఎల్లవేళలా మద్దతు ఇస్తాయి. అందుకే కొన్ని కార్పొ రేట్లు దేశాల జిడిపి కంటే ఎక్కువ సంపదలను కలిగి ఉన్నాయి. ఉదాహరణకు యాపిల్ కంపెనీ విలువ మూడు లక్షల కోట్ల డాలర్ల నుకుంటే 2023లో మన దేశ జిడిపి 3.7లక్షల కోట్లని అంచనా. ప్రపంచంలోని ఇలాంటి ఐదు పెద్ద కంపెనీల సంపదలు మొత్తం ఆఫ్రికా, లాటిన్ అమెరికా, కరీబియన్ దేశాల మొత్తం జిడిపి కంటే ఎక్కువ. మొత్తం బహుళజాతి కంపెనీల లాభాల్లో 1975లో పెద్ద కంపెనీల వాటా నాలుగుశాతం కాగా 2019నాటికి పద్దెనిమిది శాతానికి పెరిగింది.ఇప్పుడు ప్రపంచాన్ని ఏలుతున్నది ద్రవ్య పెట్టుబడి అన్న సంగతి తెలిసిందే.2009 నుంచి ఈ రంగంలో ఉన్న కొన్ని కంపెనీలు ప్రస్తుతం 5.8లక్షల కోట్ల డాలర్ల ప్రయివేటు పెట్టు బడిదారుల ఆస్తులను నిర్వహిస్తున్నాయి. ఇవిగాక బ్లాక్ రాక్, స్టేట్ స్ట్రీట్, వాన్‌గార్డ్ అనే ఫండ్స్ సంస్థలు 20లక్షల కోట్ల డాలర్ల మేర ద్రవ్య ఆస్తులను నిర్వహిస్తున్నాయి. ఇంత పెద్ద సంస్థలు ప్రభుత్వ విధానాలను, దేశాధినేతలను శాసించటంలో ఆశ్చర్యం ఏముంది. గుత్త సంస్థలు ప్రపంచానికి కొత్త కాదు. ఇంగ్లీష్ ఈస్టిండియా కంపెనీ ప్రారంభమైన 1,600 సంవత్సరం నుంచి ఎన్నిదేశాలను ఆక్రమించుకొని దోచుకున్నదీ ఎరిగిందే. వర్తమానంలో రాక్‌ఫెల్లర్ కంపెనీ ప్రపంచ చమురు సామ్రాజ్యం, సిసిల్ రోడెస్ ప్రపంచ వజ్రాల మార్కెట్‌ను శాసిస్తున్న సంగతీ తెలిసిందే. ఒక దశను దాటిన తరువాత ప్రజాస్వామిక రాజ్యం కంటే ప్రయివేటు అధికారం పెరిగితే స్వేచ్ఛకు హామీ ఉండదని అమెరికా మాజీ అధ్యక్షుడు ఫ్రాంక్లిన్ డి రూజ్‌వెల్ట్ చెప్పాడు. గుత్త సంస్థలను అడ్డుకున్నందుకే అవి కుట్రచేసి మిలిటరీ తిరుగుబాటు ద్వారా చిలీ కమ్యూనిస్టు నేత సాల్వెడార్ అలెండీని అధి కారం నుంచి కూల్చివేసిన సంగతి తెలిసిందే. పదహారు వందల బడా కంపెనీల మీద ఒక సర్వే నిర్వహించగా కేవలం 0.4శాతం మా త్రమే కార్మికులకు జీవన వ్యయ వేతనం ఇస్తు న్నట్లు అంగీకరించాయి.కార్మిక సంఘాలను ఏర్పాటు కానివ్వకుండా అడ్డుకోవటం, అణచి వేతల కారణంగా యూనియన్లలో చేరుతున్న వారి సంఖ్య తగ్గుతోంది.ఓయిసిడి దేశాలలో 1985లో 30శాతం మంది చేరగా 2017 నాటికి 17శాతానికి పడిపోయింది.మహిళలకు జరుగుతున్న అన్యాయం, వేతనాల చెల్లింపు కూడా దారుణంగా ఉంది. మధ్య ప్రాచ్యం, ఉత్తర ఆఫ్రికాలో ఒక పురు షుడు ఎలాంటి చెల్లింపులు లేని సంరక్షణ పని లో వారానికి ఒకటి నుంచి ఐదు గంటల వరకు ఉంటుండగా అదే మహిళలు 17 నుంచి 34గంటలు పని చేస్తున్నారు. ప్రపంచమం తటా వీరి పని విలువను నగదు రూపంలో లెక్కిస్తే ఏటా 10.8 లక్షల కోట్ల డాలర్లుగా తేలింది. అధికవేతనాలు ఉన్నాయని అను కుంటున్న ప్రపంచ టెక్నాలజీ కంపెనీల్లో చెల్లిస్తున్నదాని కంటే ఇది మూడు రెట్లు ఎక్కువ.ఐరోపా సూపర్ మార్కెట్లకు సరఫరా చేసే పండ్లు, ద్రాక్ష క్షేత్రాల్లో పని చేసే కోస్టారికా, దక్షిణాఫ్రికా మహి ళలకు ఒక సీసా వైన్ విక్రయించే ధరలో కేవలం 1.2శాతమే వేతనాల రూపంలో లభిస్తుండగా సూపర్ మార్కెట్లకు 50శాతం పైగా దక్కుతున్నది. సంపదలు కార్పొరేట్ల వద్ద పేరుకు పోవటా నికి, అసమానతలు పెరగటానికి పన్నుల తగ్గింపు కూడా ఒక ప్రధాన కారణం. ఓయిసిడి దేశాలలో 1980లో కార్పొరేట్ ఆదా యపన్ను 48శాతం ఉండగా 2022నాటికి 23.1శాతానికి తగ్గిం ది. ప్రపంచవ్యాపితంగా ఇదే ధోరణి.నూటనలభై ఒక్క దేశాలలో 111 చోట్ల 2020-2023 కాలంలో తగ్గాయి. ప్రపంచమంతటినీ చూస్తే 23 నుంచి 17శాతానికి పడిపోయాయి. విదేశాల్లో పొందిన లాభాల్లో 35శాతం ఎలాంటి పన్నులు లేని ప్రాంతాలకు చేరాయి. పన్ను విధానాలపై కార్పొరేట్ల ప్రభావానికి ఇది నిదర్శనం. ఈ మేరకు ప్రభుత్వాలకు రాబడి తగ్గటంతో సంక్షేమ కార్యక్రమాలకు కోత విధిస్తున్న కారణంగా ప్రపంచమంతటా అశాంతి పెరుగుతున్నది.

# మనువాద అన్యాయానికి ప్రతీక


ఇటీవల ఇషాన్ కిషన్ రంజీల్లో ఆడకపోవడంపై తీవ్ర దుమారం రేగింది. దక్షిణాఫ్రికా పర్యటన మధ్యలో విశ్రాంతి తీసుకున్న ఇషాన్ జట్టుకు దూరమయ్యాడు. అప్పటి నుంచి తిరిగి రాలేకపోయాడు. అయితే దీనిపై బీసీసీఐ ఇప్పుడు తీవ్ర అసంతృప్తితో ఉంది. ఈ మేరకు కొత్తగా కొన్ని రూల్స్ రూపొందించే పనిలో బీసీసీఐ నిమగ్నమైందంట. ఇదే జరిగితే యువ ఆటగాళ్లకు కష్టాలు పెరిగినట్లేనని తెలుస్తోంది.

టెస్ట్ క్రికెట్. బ్యాట్స్‌మెన్, బౌలర్ల మధ్య జరిగే పోటీ. అత్యంత క్లిష్టమైన ఫార్మాట్. 5 రోజుల పాటు జరిగే మ్యాచ్ ఇది. ప్రతి సెషన్‌లో ఆట మారుతుంది. కానీ, కాలక్రమేణా ఆట మరింత వేగంగా మారింది. ఇప్పుడు టెస్టు క్రికెట్ కంటే టీ20 క్రికెట్ వైపు ఆటగాళ్లు ఎక్కువగా ఆకర్షితులవుతున్నారు. కారణం స్పష్టంగా ఉంది. అందులో డబ్బు ఎక్కువగా ఆర్జించడమే. అలాగే, ప్రేక్షకులు ఫోర్లు, సిక్స్‌లకే ఎక్కువ మక్కువ చూపిస్తున్నారు. %ు%20 లీగ్‌లు ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తుంటారు. ఇందులో ఆడేందుకు ఎక్కువ మంది ఆటగాళ్లు ఆసక్తి చూపిస్తుంటారు. కానీ ఇండియాలో మాత్రం సీన్ కాస్త వ్యతిరేకం. ఇక్కడి ఆటగాళ్లు ఐపీఎల్‌లో తప్ప మరే ఇతర లీగ్‌లో ఆడేందుకు అనుమతి లేదు. కానీ, ఇప్పటికీ చాలా మంది భారతీయ ఆటగాళ్లు టెస్ట్ లేదా మరే ఇతర ఫార్మాట్ కంటే ఐపీఎల్‌కు ఎక్కువ ఆకర్షితులవుతున్నారు. ఆటగాళ్లు నెలరోజుల ముందే అన్నీ మర్చిపోయి ఐపీఎల్‌కు సిద్ధమవుతుంటారు. అయితే, ఇప్పుడు ఈ ఆటగాళ్లను నియంత్రించేందుకు బీసీసీఐ కొత్త ఉత్తర్వులు జారీ చేసింది.బీసీసీఐ ఆటగాళ్లు దేశవాళీ క్రికెట్‌కు దూరమై నెలరోజుల ముందే ఐపీఎల్‌కు సన్నద్ధం కావడం పట్ల సంతృప్తిగా లేరని ఒక నివేదిక పేర్కొంది. టైమ్స్ ఆఫ్ ఇండియాలోని ఒక నివేదిక ప్రకారం, ఆటగాళ్లు తప్పనిసరిగా రంజీ ట్రోఫీ ఆడాలని %దీజజ×% మూలం తెలిపింది. రెడ్ బాల్ క్రికెట్, ముఖ్యంగా రంజీ ట్రోఫీ పట్ల టీమిండియాలోని కొందరు ఆటగాళ్ల వైఖరి పట్ల బీసీసీఐ అసంతృప్తిగా ఉన్నట్లు సమాచారం. మరికొద్ది రోజుల్లో, రంజీ ట్రోఫీలో తమ రాష్ట్ర జట్టుకు ఆడాలని బీసీసీఐ ఆటగాళ్లందరికీ తెలియజేసింది. %చీజూా%లో అన్‌ఫిట్, కోలుకుంటున్న ఆటగాళ్లకు మాత్రమే మినహాయింపు ఉంటుంది. జనవరి నుంచి ఇప్పటికే %ఞూా% మోడ్‌లో ఉన్న కొంతమంది ఆటగాళ్లతో బోర్డు సంతోషంగా లేదు.

ఇటీవల ఇషాన్ కిషన్ రంజీల్లో ఆడకపోవడంపై తీవ్ర దుమారం రేగింది. దక్షిణాఫ్రికా పర్యటన మధ్యలో విశ్రాంతి తీసుకున్న ఇషాన్ జట్టుకు దూరమయ్యాడు. అప్పటి నుంచి తిరిగి రాలేకపోయాడు. కోచ్ రాహుల్ ద్రవిడ్ ప్రతిసారీ ఇదే మాట చెబుతూ ఉంటే ఇషాన్ తిరిగి రావాలంటే ముందుగా రంజీ ఆడాలి. అప్పటి నుంచి జార్ండ్ జట్టు చాలా రంజీ మ్యాచ్‌ల్లో పాల్గొంది. కానీ, ఇషాన్ ఒక్కసారి కూడా కనిపించలేదు. హార్దిక్ పాండ్యా కూడా ఇదే వైఖరితో ఉన్నాడు. గాయం కారణంగా హార్దిక్ 2023 ప్రపంచకప్‌నకు దూరమయ్యాడు. అప్పటి నుంచి అతను కోలుకున్నట్లు చాలా వీడియోలు వెలువడ్డాయి. అయితే, అతను తిరిగి వచ్చేది ఐపీఎల్ లీగ్‌లోనే అనే వార్తలు వస్తున్నాయి. హార్దిక్ కొన్నాళ్లుగా టెస్టు క్రికెట్ ఆడలేదు.

# అగ్రరాజ్యాల అత్యాశే.. యుద్ధాల కన్నతల్లి!

అగ్రరాజ్యాల అత్యాశే.. యుద్ధాల కన్నతల్లి!వర్థమాన దేశాల వనరులు కొల్లగొట్టేందుకు పోటీ పడు తుంటారు సామ్రాజ్యవాద దేశాలు! తొండ ముదిరి ఊసరవెల్లి అయినట్టు, పెట్టుబడిదారీ దేశాలు ముదిరి సామ్రాజ్యవాద దేశా లుగా విస్తరిస్తరు. అవి ఆయాదేశాల్లో తమకనుకూల ప్రభుత్వా లను బలపరుస్తూ అడ్డం తిరిగిన వాటిని కూల్చేస్తుంటరు. ఈ విద్యలో ప్రపంచ అగ్ర రాజ్యంగా అమెరికా ఆరి తేరింది! "ప్రజాస్వామ్యం- స్వేచ్ఛ- పౌరహక్కుల ను, పవిత్రాశయాలు"గా తమ రాజ్యాంగంలో పొందు పరుచుకున్న అమెరికా, కారు చౌకగా చము రును కొల్లగొట్టేందుకు అరబ్బు దేశాల్లో మాత్రం తమ చెప్పుచేతల్లో వుండే నియంతలను ప్రోత్సహి స్తూ, అక్కడి ప్రజాస్వామ్య ఉద్యమాల అణచివేతకు తోడ్పడుతోంది. తాను పెంచిపోషించిన నియం తలు, ఉగ్రవాదులైనా సరే, తమకడ్డం తిరిగినప్పుడు తన మీడియా ద్వారా వాళ్ళను భయంకర నియం తలుగా, లోకకంటకులుగా డప్పు వేయించి మరీ హతమారుస్తుంది.



ఉదాహరణకు గతంలో అఫ్ఘానిస్తాన్ నుండి సోవియట్ సైన్యాన్ని వెళ్ళగొట్టేందుకు బిన్‌లాడెన్ నేతృత్వంలోని ఆల్‌ఖైదాను పెంచి పోషించిన అమెరికా, అది బూమరాంగై తన %--% 'ట్విన్ టవర్స్'ను కూల్చాక, వేటాడి మరీ బిన్ లాడెన్‌ను హత మార్చింది! అలాగే ఆయా దేశాల్లో తమ వ్యతిరేక ప్రభుత్వాలను కూల్చటానికైనా-సదరు నేతలను హతమార్చటానికైనా వెనకా డదు అమెరికా! అందుకు తననడ్డుకునే ఐ.రా.స తీర్మానాలనైనా, మెజారిటీ దేశాల అభ్యంతరాలను సైతం, అంతర్జాతీయ న్యాయ స్థానాల తీర్పులనైనా, తన 'వీటో' పవర్‌తో జాసేదేవ్ అంటుంది అమెరికా!

"ఒక దేశంపై బలప్రయోగానికి, మరో దేశం సొంత నిర్ణ యంతోనే కాదు, ఆదేశపు ప్రతిపక్ష పార్టీ సహాయాన్ని అర్ధించినా సరే ఆదేశంపై సైనిక జోక్యానికి పూనుకోరాదు" అని నికరాగువా కేసులో తీర్పునిచ్చింది అంతర్జాతీయ న్యాయస్థానం!. 'మానవ జోక్యపు హక్కు' అను అమెరికా కూటమి వాదన ఐ.రా.స. చట్టా లకు విరుద్ధమంటూ జి77 దేశాల విదేశాంగ మంత్రుల సమా వేశం ఇరాక్‌లో, లిబియాలో ఆ దేశ జోక్యాన్ని తిరస్కరించింది. తన చమురు దోపిడీని అడ్డుకుంటున్న ఇరాక్ నేత సద్దాం హు స్సేన్‌ను ఉరి తీయించింది. లిబియా నేత గడాఫీని కిరాతకంగా హతమార్చింది అమెరికా! క్యూబా నేత కాస్ట్రో లాం టి నేతలపై పలు హత్యాయత్నాలు చేయించింది. అమెరికా అరాచకాలలో ఇవి మచ్చుకు మాత్రమే.

ప్రపంచ చమురు నిక్షేపాలలో 66 శాతం మధ్యధరా ప్రాంతంలోనే ఉన్నాయి. పాలస్తీనాతో సహా అక్కడున్నవన్నీ అరబ్ దేశాలే! రెండో ప్రపంచయుద్ధంలో హిట్లర్ మారణకాండ ఐ రోపా దేశాల దాడులతో తల్లడిల్లిన యూదు లు, తమ పూర్వుల నివాసమంటూ పాలస్తీ నాకు చేరి అరబ్బుల ఆశ్రయం పొందారు. బ్రిటన్ సహకారంతో పాలస్తీ నాలోనే ఒక పక్క యూదు రాజ్యాన్ని (ఇజ్రాయిల్) నెలకొ ల్పుకున్నారు. దేశ దేశాలలో సంపాదించిన ధనరాశులతో అరబ్బుల వేలాది సాగుభూములను కారు చౌకగా కొన్నారు. క్రమంగా ఐరాస నిర్దేశించిన సరిహద్దు లను గూడ అతిక్రమించి, ఐరాస పరిధిలోని జెరూసలేం తో సహా 78శాతం పాలస్తీనాను దురాక్రమించింది ఇజ్రా యిల్. తమకు ఆశ్రయమిచ్చిన లక్షలాది అరబ్బులను పారదోలి, చంపి, మిగిలిన వాళ్ళను గాజా, వెస్ట్‌బ్యాంక్ పట్టణాలలో కుక్కి, వాళ్లు బయటకు రాకుండా 'ఐరన్‌డోమ్' అను స్మార్ట్ కంచెను నిర్మించింది ఇజ్రాయిల్.

హమాస్ ఉగ్రవాదులను హతమార్చటమే తమ లక్ష్యమం టూ గాజాపై నిర్విరామంగా బాంబుల వర్షం కురి పిస్తున్నది ఇజ్రాయిల్. నాడు హిట్లర్ మారణకాండకు బలైన యూదుల వారసులు నేడు అంతకన్నా కిరాతకంగా అర బ్బులను హత మార్చటం శోచనీయం! ఇప్పటికి 25 వేలమంది చనిపోగా 65వేల మంది క్షతగాత్రులయ్యారు. ఐరాసలో ఇజ్రాయిల్ అమా నవీయ మారణకాండను, అమెరికా దాని మిత్రులు- 40 దేశా లు సమర్థించినా 153 దేశాలు తీవ్రంగా ఖండించాయి. 'గాజా పై ఇజ్రాయిల్ దారుణ మారణకాండను, మధ్యంతర ఉత్తరువుల ద్వారా నైనా ఆపించవలసింది"గా దక్షిణాఫ్రికా అంతర్జాతీయ న్యాయస్థానాన్ని ఆశ్రయించటం అభినందనీయం! అయి నాసరే ఉగ్రవాదుల నిర్మూలన కోసమే-ఇజ్రాయిల్‌ను సమర్థి స్తున్నామంటూ సమర్థించుకుంటున్నది అమెరికా! అదే నిజ మైతే 1990లోనే ఐక్యరాజ్యసమితి 'టెర్రరిస్టు స్టేట్'గా ప్రక టించిన ఇజ్రాయిల్‌కు ఆర్థిక, ఆయుధ సహాయం ఎందుకు చేస్తున్నది అమెరికా? పైకి ఏం చెప్పినా అరబ్ దేశాల మధ్యలో తమ మిత్రదేశం ఇజ్రాయిల్ బలపడితే, అది తమ చమురు దోపిడీకి రహదారిగా తోడ్పడుతుదన్నదే అమెరికా ఆంతర్యం!

హమాస్ ఉగ్రవాదులను హతమార్చటానికే తమ దాడు లంటున్నా గాజా, వెస్ట్ బ్యాంకులలోని అరబ్బులను హత మార్చి, పారదోలి, పాలస్తీనాను సంపూర్ణ యూదు రాజ్యంగా రూపొందించుకోవాలన్నదే ఇజ్రాయిల్ ఆంతర్యం! అమెరికా, ఇజ్రాయిల్ అరాచకాలే ఈ వాస్తవాన్ని వెల్లడిస్తున్నాయి. యా సర్ ఆరాఫత్ వగైరాల శాంతియుత పోరాటాలను కూడా అణిచే సింది ఇజ్రాయిల్. ఐరాస, అంతర్జాతీయ న్యాయస్థానాలు సైతం అసహాయులుగా మారిన నేపథ్యంలోనే, తలుపులన్నీ మూసికొట్ట బోతే పిల్లే, పులిలా తిరగబడిన విధంగా పాలస్తీనా విముక్తి కో సం తిరగబడ్డ గెరిల్లా యోధుల బృందమే హమాస్. వారినే ఐదు వేలమందిని బంధించి చిత్రహింసలకు గురి చేస్తున్నది ఇజ్రాయిల్. వాళ్లను విడిపించుకునే లక్ష్యంతోనే, గత అక్టోబర్‌లో ఇజ్రాయిల్కట మెరుపుదాడికి దిగింది హమాస్! 252మంది ఇ జ్రాయిల్ ఉన్నతాధికారులను బందీలుగా గాజాకు తీసుకెటల్లి 'మా మిలిటెంట్లను వదలండి, మీ అధికారులను వదులుతాం' అని హెచ్చరికలు జారీచేసింది! అందుకు నిరాకరించిన ఇజ్రాయిల్ అమెరికా అండతో గాజాపై బాంబుల వర్షం కురిపిస్తూనే వుంది!

ఇప్పటిదాకా 'ఇది పాలస్తీనా సమస్య గదా, మనకెందుకు అనుకుంటున్న తక్కిన అరబ్ దేశాలకూ జ్ఞానోదయమౌతున్న సంకేతాలు వెలువడుతున్నాయి. ఇజ్రాయిల్ మారణకాండకు తాళలేక, గాజా, వెస్ట్ బ్యాంకుల అరబ్బులు తమదేశాలను ఆశ్ర యిస్తే, అది తమకు మరింత భారమైతుందనీ, పాలస్తీనీయు లను పారదోలుతున్నారని మిన్నకుంటే, రేపు తమదేశాలపైనా ఇజ్రాయిల్ దాడికి ఊతమిచ్చినట్లు కాగలదనీ, అరబ్ దేశాల మధ్యగల షియా, సున్నీ జాతి వైరాలను కూడా అమెరికా సొమ్ము జేసుకుంటుందనీ, ఇజ్రాయిల్ దూకుడుని ఇలాగే కొనసాగనిస్తే అది అరబ్ దేశాలన్నింటికీ ప్రమాదమనీ, టెర్రరిస్ట్ ఇజ్రాయిల్‌ను టెర్రరిజంతోనైనా అడ్డుకట్ట వేయాలన్న ఆలోచనలు అరబ్బులలో తలెత్తాయి. అందుకే ఎర్ర సముద్రం గుండా వెళ్ళే అమెరికా, దా ని మిత్రదేశాల రవాణా నౌకలపై 'ఎమెన్'కు చెందిన హౌతీలు- నేరుగా ఇజ్రాయిల్‌పై, లెబనాన్‌కు చెందిన హిజ్బుల్లాలు క్షిపణి దాడులకు పూనుకున్నారు. సౌదీ, ఇరాన్‌లు తదితరాల జాతి వైరాలను విస్మరించి సత్సంబంధాలను- నెలకొల్పుకున్నాయి. ఇరాన్ కూడా ఇజ్రాయిల్ నిఘా కేం ద్రాల మీద తదనుకూల ఉగ్రవాద శిబిరాల మీద సర్జికల్ దాడులు చేసింది! ప్రతిగా అమె రికా, బ్రిటన్‌లు హౌతీల మీద విమాన దాడులు చేశాయి. ఈ పరిస్థితులు మూడో యుద్ధానికి దారితీస్తాయా అన్న భయాన్ని కలిగిస్తున్నాయి."ప్రపంచంలో అత్యధికులు, ఆకలి- అవిద్య- అనారోగ్యా లతో అలమటిస్తున్నారు. అందుకు మూలమైన ఆర్థిక అసమాన తలు, వాటిని కొనసాగించటానికి అణిచివేతలూ, కొనసాగినంత కాలం, యుద్ధాల మారణకాండ, ఉగ్రవాదుల విధ్వంసకాండ కొనసాగుతూనే ఉంటారు" అన్నారు కారల్ మార్క్స్! అగ్ర రాజ్యాధి నేతలతో సహా ప్రపంచ దేశాధినేతలంతా ఆలోచిం చాల్సింది యుద్ధాల గురించి కాదు, తక్షణం పాలస్తీనాకు విముక్తిని కలిగించే దిశగా ఆలోచించాలి. ఆర్థిక అసమానత లను- తగ్గించి, ప్రజలందరి కూడు, గూడు, బట్ట, విద్య, వైద్యాలకు భరోసా కలిగించేం దుకు సహకరించాలి. తద్వారానే ప్రపంచ శాంతి ప్రజ్వ

# పెరుగుతున్న పోషకాహార లోపం

ఆధునిక ప్రపంచం వివిధ రంగాల్లో శరవేగంగా ప్రగతి పథంలో దూసుకుపోతోంది. ఒకవైపు అంతరిక్ష ప్రయోగాలు విజయవంతంగా సాగుతున్నా, మరోవైపు ఆకలి కేకలు వినిపిస్తూనే ఉన్నాయి. జనాభాలో చాలా మంది తగిన పోషకాహారానికి నోచుకోలేకపోతున్నారు. కొందరు అర్ధాకలితో అలమటిస్తున్నారు. ఇప్పటికీ అక్కడక్కడా ఆకలి చావులు నమోదవుతూనే ఉన్నాయి. అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం రోజుకు 1.25 డాలర్లు (సుమారు రూ.89) లేదా అంతకంటే తక్కువ మొత్తం సంపాదన ఉన్నవారిని పేదలుగా పరిగణిస్తున్నారు. ప్రస్తుతం ప్రపంచ జనాభా దాదాపు 750 కోట్లకు పైగా ఉంటే, సుమారు 140 కోట్ల మంది రోజుకు కనీసం రూ.89 సంపాదనైనా లేని పేదరికంలో మగ్గుతున్నారని ప్రపంచ బ్యాంకు చెబుతోంది. వీరిలో ఎక్కువ మంది అభివృద్ధి చెందుతున్న దేశాలు, వెనుకబడిన దేశాల్లోనే ఉన్నారు. పేదరికంలో మగ్గుతున్న వారిలో అత్యధికులు అభివృద్ధి చెందుతున్న దేశాల్లోని సన్నకారు రైతులేనని కూడా ప్రపంచబ్యాంకు లెక్కలు చెబుతున్నాయి.ఇక ఉద్యోగాల్లోని అస్థిర పరిస్థితుల వల్ల అభివృద్ధి చెందిన దేశాల్లో సైతం చాలా మంది ఆకలితో అలమటిస్తున్నారు. ఆహార ధాన్యాలను భవిష్యత్తు అవసరాల కోసం నిల్వ చేసుకునేందుకు తగిన సౌకర్యాలు లేకపోవడం వల్ల చాలా దేశాల్లో దాదాపు 40% మేరకు తిండి గింజలు వినియోగానికి పనికి రాకుండా నాశనమైపోతున్నాయి. ఈ పరిస్థితి ఆకలి సమస్యను మరింత తీవ్రతరం చేస్తోంది. యుద్ధ పరిస్థితులు, సంఘర్షణలతో అతలాకుతలమవుతున్న దేశాల్లోనూ జనం ఆకలితో అలమటిస్తున్నారు. మరోవైపు మార్కెట్లలో అస్థిరతల వల్ల ఆహార ధాన్యాలు, ప్రధానమైన పంటల ధరలు ఒక్కోసారి విపరీతంగా పెరగడం, ఒక్కోసారి విపరీతంగా పడిపోవడం వల్ల కూడా తాత్కాలికంగా చాలా మంది ఆకలితో అలమటించే పరిస్థితులు ఏర్పడుతున్నాయి.

దేశ వ్యాప్తంగా పిల్లల్లో పోషకాహార లోపం పెరుగుతోందని ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయి. నీతిఆయోగ్ విడుదల చేసిన మల్టీ డైమెన్షియల్ పావర్టీ ఇండెక్స్ ప్రకారం గుజరాత్‌లో 38.09% కుటుంబాలు పోషకాహార లోపంతో బాధపడుతున్నాయి. చత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ లాంటి వెనుకబడిన రాష్ట్రాలు గుజరాత్ కంటే మెరుగ్గా ఉన్నాయి. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం పౌష్టికాహార లోపం ఎక్కువగా ఉన్న రాష్ట్రాల్లో గుజరాత్ నాలుగో స్థానంలో ఉంది. 39% పిల్లలు వయసుకు తగ్గ బరువు లేరని నివేదిక బయట పెట్టింది. 2021లో పశ్చిమబెంగాల్‌లో 27.3%, గుజరాత్‌లో 38.9% కుటుంబాలు పోషకార లోపంతో బాధ పడుతున్నాయి. గుజరాత్‌లో ప్రతి 100 మందిలో ముగ్గురు పోషకార లోపంతో బాధపడుతున్నారు. గృహ నిర్మాణంలో కూడా గుజరాత్ వెనుకబడి ఉందని నీతిఆయోగ్ తెలిపింది. గుజరాత్‌లో 23.30% జనాభాకు గృహ వసతి లేదని వెల్లడించింది. హర్యానా, పంజాబ్, కేరళ కంటే గుజరాత్ వెనుకబడి ఉందని తెలిపింది.

ఐదేళ్ల క్రితం కంటే ఇప్పుడు పిల్లలు ఎక్కువ పోషకాహార లోపంతో బాధపడుతున్నారని జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (ఎన్ఎఫ్‌హెచ్ఎస్) తాజా గణాంకాలు చెబుతున్నాయి. 2019- 20లో సేకరించిన డేటా ఆధారంగా తాజా నివేదికను తయారు చేశారు. కోవిడ్ మహమ్మారి వ్యాప్తికి ముందు 22 రాష్ట్రాల్లో మాత్రమే ఈ సర్వే జరిపారు. మిగతా రాష్ట్రాల్లో లాక్‌డౌన్ ముగిసిన తరువాత సర్వే చేశారు. కాబట్టి ఆ రాష్ట్రాల్లో ఫలితాలు మరింత ఘోరంగా ఉండొచ్చని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే దాహొద్‌లాంటి మారుమూల ప్రాంతాల్లో పోషకాహార సమస్య అంతకుముందు నుంచే ప్రారంభమైందని విశ్లేషకులు అంటున్నారు. 2015- 16 సర్వేతో పోలిస్తే ఈ జిల్లాల్లో పిల్లల్లో పోషకాహార సమస్య బాగా పెరిగింది. ఐదేళ్లకన్నా చిన్న పిల్లల్లో పోషకాహార లోపం 44% నుంచీ 55 శాతానికి పెరిగింది. బరువు తక్కువ పిల్లల శాతం 7.8 నుంచి 13.4కు పెరిగింది.

ప్రపంచ వ్యాప్తంగా ఆకలి రాజ్యాలు పెరుగుతున్నాయి. సుమారు 828 మిలియన్ల ప్రజలు అంటే జనాభాలో 10% మంది తిండి కోసం అలమటిస్తున్నారు. ప్రతి రాత్రి ఖాళీ కడుపుతో నిద్రకు ఉపక్రమిస్తున్నారు. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది ఆకలి బాధితుల సంఖ్య 46 మిలియన్లు ఎగబాకినట్లు యునైటెడ్ నేషన్స్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ లెక్కలు చెబుతున్నాయి. ఇందులో ఆందోళనకరమైన విషయం ఏమిటంటే ఆకలితో బాధపడుతున్న వారిలో మూడింట రెండవ వంతు మంది మహిళలు. సుమారు 80% మంది వాతావరణ మార్పులకు గురయ్యే ప్రాంతాల్లో నివసిస్తున్నారు. అందుకే ప్రపంచ ఆకలి స్థాయిల గురించి అవగాహన కల్పించేందుకు 'ది హంగర్ ప్రాజెక్ట్' అనే లాభరహిత సంస్థ మే 28ని 'ప్రపంచ ఆకలి దినోత్సవం' గా ప్రకటించింది. ఆకలి అనేది పేదరికంతో ముడిపడి ఉన్న సమస్య.చాలా మంది ప్రజలు ఆకలితో మగ్గిపోవడానికి పలు కారణాలున్నాయి. ప్రకృతి విపత్తులు, వాతావరణ మార్పులు, సంఘర్షణలు, పేదరికం, పోషకాహారం లేకపోవడం ఇలాంటివన్నీ ఆ కోవలోకి వస్తాయి. ఎక్కువ కాలం ఆకలితో జీవించడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి. ముఖ్యంగా చిన్నారుల్లో శారీరక, మేధోపరమైన లోపాలు ఉత్పన్నమవుతాయి. రోజువారీ ఆహారంలో తీసుకోవాల్సిన ప్రోటీన్లు, విటమిన్లు, మినరల్స్ తక్కువ క్యాలరీల్లో తీసుకోవడాన్ని పోషకాహార లోపంగా పరిగణిస్తారు. 2018 వరకు ఆకలి సూచీలో తగ్గుదల కనిపించింది. అయితే 2019- 2021 మధ్య కాలంలో పోషకాహార లోపంతో బాధపడే వారి సంఖ్య 150 మిలియన్లు పెరిగింది. సంఘర్షణలు, వాతావరణ మార్పులు, ఆర్థిక మందగమనం సహా కోవిడ్ మహమ్మారి ప్రబలడం కూడా ఈ పెరుగుదలకు కారణమని తెలుస్తోంది.

ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ ఆహార ధరల సూచీ ప్రకారం 2019- 2022 మధ్య కాలంలో ఆహార ధరలు విపరీతంగా పెరిగాయి. 95.1 పాయింట్లుగా ఉన్న సూచీ 143.7 పాయింట్లకు చేరింది. ఇది వివిధ ఆహార ఉత్పత్తులను పరిగణనలోకి తీసుకొని నిర్ణయిస్తారు. వాటిలో చక్కెర, మాంసం, ధాన్యాలు, పాల ఉత్పత్తులు, వెజిటబుల్ ఆయిల్స్ ఉంటాయి. ప్రపంచ వ్యాప్తంగా ఆహార వస్తువుల ధరలు కూడా పెరిగాయి. అయితే వీటి పెరుగుదల ఒక్కో దేశంలో ఒక్కో రకంగా ఉంది. కొన్ని దేశాలు ఉత్పత్తులపై వినియోగదారులకు సబ్సిడీలు ఇస్తుంటాయి. ప్రపంచ మార్కెట్ ఆధారంగా ఆ సబ్సిడీల హెచ్చుతగ్గులను నిర్ణయిస్తాయి.

తాజా యుఎన్ స్టేట్ ఫుడ్ సెక్యూరిటీ అండ్ న్యూట్రీషియన్ ఇన్ ది వరల్డ్ నివేదిక ప్రకారం 2021లో 425 మిలియన్ల ఆసియా జనాభా పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. ఆఫ్రికాలో 278 మిలియన్ల జనాభా పోషకాహార లోపానికి గురయ్యారు. ఒక వ్యక్తికి తగినంత ఆహారం లభించకపోవడం వల్ల వారి జీవితం, జీవనోపాధి తక్షణమే ప్రమాదంలో పడుతుంది. ఇలాంటి స్థితి 2022లో గణనీయంగా పెరిగింది. ఆహార సంక్షోభంపై 2023లో ప్రచురించిన గ్లోబల్ రిపోర్ట్‌లో 258 మిలియన్ల ప్రజలు తీవ్రమైన ఆకలితో బాధపడుతున్నట్లు వెల్లడైంది. 2022లో రష్యా- ఉక్రెయిన్ మధ్య తలెత్తిన యుద్ధం ఆహార ధాన్యాలు, నూనెగింజలు, ఎరువుల పెరుగుదలకు కారణమైంది. అంతర్జాతీయ సరఫరా గొలుసులో తేడా రావడం వల్ల వీటి ధరలు విపరీతంగా పెరిగాయి.

# ఎగిరే జింక-1

**మధిర సుబ్బన్న దీక్షితులు 1930వ దశకంలో రచించిన కాశీమజిలీ కథలు అప్పట్లో ఆబాలగోపాలాన్ని అలరించాయి. తెలుగు సాహిత్యంలో తప్పకుండా చదవాల్సిన గొప్ప గ్రంథాల్లో కాశీమజిలీ కథలు ముఖ్య స్థానాన్ని ఆక్రమించాయి. పన్నెండు భాగాలుగా వెలువడిన ఈ గ్రంథంలోని మూడోభాగం కథలు ప్రస్తుతం మీరు చదువుతున్నారు.**



కుంభకోణం పట్టణాన్ని విజయకేతుడనే రాజు పాలిస్తున్నాడు. ఆయన ఒక్కగానొక్క కొడుకు కందర్పుడు. పేరులోనూ, రూపంలోనూ మన్మథుడే. అతనికి చిన్నతనం నుంచి దేశవిదేశాల్లోని వింతలు చూడాలని కోరిక. కానీ దేశాటనం అంటే మాటలతో పని కాదు.

‘తల్లిదండ్రులతో చెబితే వెళ్లనివ్వరు. ఒకవేళ వారు ఒప్పుకొన్నా తక్కువ వ్యవధిలో దేశాలన్నీ చూసిరావడం అసాధ్యం. గట్టిగా ప్రయత్నిస్తే భరతఖండంలోని యాభై ఆరు దేశాలనూ చూడొచ్చు. మిగిలిన వాటిమాటేమిటి?! ఆకాశంలో ప్రయాణిస్తేకానీ చేరుకోలేని ద్వీపాలు, దేశాలెన్నో ఈ భూమండలంలో ఉన్నాయని చెప్పుకొంటారు. వాటిని చూడటం ఎలా?’ అనే ఆలోచనలే అనుక్షణమూ కందర్పుడిని బాధించేవి. యుక్తవయసు వచ్చిన తరువాత తన మనసులోని భావాలను ఒక ఉపాధ్యాయునితో పంచుకున్నాడు. కానీ ఆయన సైతం..

“వత్సా! నీ తండ్రి వృద్ధుడు. నువ్వు ఆయనకు సహకరించాలి. రాజ్యభారాన్ని పంచుకుని ప్రజలను న్యాయంగా పాలించాలి. అంతేకానీ వెర్రి ఊహలు చేయకు” అని హితవు పలికాడు.

**కందర్పుడు ఆ మాటలకు అంగీకరించలేదు.**

“ఆచార్యా! విస్తారమైన ఈ భూమిపై మన రాజ్యం ఏపాటిది? మావంటి రాజులు ఎందరు లేరు? మీ ఇంటిలో మాత్రం ప్రజలు లేరా? వారికి మీరు మాత్రం ప్రభువులు కాదా? నా ప్రజలమీద నాకుమాత్రం అంతకంటే అధికారాలేం ఉంటాయి? వీటిపైన నాకు ఆసక్తి లేదు. మనుచరిత్రలో ప్రవరాఖ్యుని చరిత్ర చదివిన కొద్దీ నాకు దేశాటన పట్ల ఆసక్తి పెరిగిపోతున్నది. ఔషధాల వల్ల, యంత్రాలవల్ల మన పూర్వికులు ఇతరులకు సాధ్యంకాని

దూరతీరాలకు ప్రయాణించారని కావ్యాలు వర్ణిస్తున్నాయి కదా?! దయచేసి అటువంటి విశేషాలేమైనా మీకు తెలిస్తే చెప్పండి” అని పదేపదే అడిగాడు.

**అందుకు ఆ ఉపాధ్యాయుడు..**

“రాకుమారా! మన నగరంలో మణివర్మ ఉన్నాడు. వారు వంశపారంపర్యంగా యంత్రాలు చేయడంలో, తంత్రాలు పన్ని రూపాలు మార్చడంలో ఆరితేరినవారు. మణివర్మ ముత్తాతకైతే సాక్షాత్తూ విశ్వకర్మ అని పేరుండేది. ఆయన స్వయంగా ఒక కీలుజింకను తయారుచేసుకుని, దానిమీద దేశాలన్నీ తిరిగేవాడట. నా అంచనా నిజమైతే ఆ జింక ఇప్పటికీ మణివర్మ ఇంట్లోనే ఉండి ఉంటుంది” అని చెప్పాడు.

“అయితే పదండి. మణివర్మ ఇంటికి వెళ్దాం” ఆసక్తిగా అడిగాడం కందర్పుడు.

**ఉపాధ్యాయుడు పెదవి విరిచి..**

“మణివర్మ మహామూరుడు. అనుమతిలేనిదే చీమనైనా తన ఇంట్లోకి రానీయడు. తాను ఇల్లు వదిలి బయటికి రాడు. అటువంటివాడి వద్ద నేర్పుగా పని సాధించుకోవాలి” అని చెప్పాడు.

ఆ నిమిషం నుంచి కందర్పుడు అదే పనిలో ఉన్నాడు. ఒకనాడు సామాన్య పౌరునిలా వేషం వేసుకుని బయల్దేరాడు. కంచుకోటలా ఎత్తయిన ప్రహరీ, పటిష్టమైన సింహద్వారం కలిగిన మణివర్మ ఇంటికి కొద్దిదూరంలో నిలబడి వచ్చేపోయేవారిని గమనించసాగాడు. కొంతసేపటికి మణివర్మ ఇంట్లోంచి ఒక వృద్ధుడు బయటికి వచ్చాడు. కందర్పుడు అతనితో మెల్లిగా మాట కలిపాడు. మణివర్మ ఇంటి సంగతులు కొన్ని రాబట్టాడు.

“మణివర్మ కోపదారి మనిషి. భార్యను చీటికిమాటికి కొడుతుంటాడు. మనుమరాలైన సుభద్రను మాత్రమే ప్రేమగా చూస్తాడు. ఎప్పుడూ తన గదిలో ఒంటరిగా ఉండి, శక్తిపూజ చేసుకుంటూ ఉంటాడు. సుభద్ర చక్కటి పూలతోట ఒకటి పెంచుకుంటున్నది. నేను తోటమాలిగా పనిచేస్తున్నాను” అని వృద్ధుడు చెప్పుకొచ్చాడు.

ఆ విషయాలన్నీ పదేపదే తర్కించుకున్న తరువాత, “తాతా! నువ్వు నాకో సాయం చేసిపెట్టాలి. ఆరోగ్యం సరిగాలేదని వంకపెట్టి, నీకు సహాయకునిగా నీతోపాటు నన్ను కూడా పనికి తీసుకెళ్లు” అని కందర్పుడు బతిమాలాడు.

“ఈ సంగతి మణివర్మకు తెలిస్తే తోలు ఒలిచేస్తాడు. ఆయన అనుమతి లేకుండా పురుగైనా ఆ ఇంట్లో కాలుపెట్టలేదు” అని భయపెట్టాడు వృద్ధుడు. అతని చేతిలో వరహాలమూట పెట్టాడు కందర్పుడు. వృద్ధుడి కళ్లు మెరిశాయి. మరునాడు ఇద్దరూ కలిసి మణివర్మ ఇంటికి వెళ్లారు. సుభద్ర తలుపు తీసింది. ముసలాయనతోపాటు కందర్పుడు కూడా లోపలికి ప్రవేశించడం ఆమె గమనించలేదు. కానీ, కందర్పుడు తేరిపార చూశాడు. ఆమె ముఖ కవళికలను

**మనసులో ముద్రించుకున్నాడు.**

వృద్ధుడు మొక్కలకు నీళ్లు తోడుతుంటే.. కందర్పుడు ఓ చెట్టుకింద మట్టిలో పుల్లతో గీస్తూ ఆడసాగాడు. కొంతసేపటికి సుభద్ర వచ్చింది.

“ఏమయ్యా! ఆ ముసలాయన అంతలా కష్టపడుతుంటే నువ్వు మాత్రం సోమరిపోతులా కూర్చున్నావేం?! కూలి తీసుకోవడం లేదా?” అని నిలదీసింది.

“ఏం చేయను మరి.. నాకీ మోటుపని అలవాటు లేదు. తోడుగా ఉండమని తాత పిలిస్తే వచ్చాను. నాకు తెలిసిన పని ఇదొక్కటే” అని కందర్పుడు ఆమె చేతికి ఒక చిత్రపటాన్ని చూపించాడు. అందులో ఒక సుందరమైన ఉద్యానంలో ఆలుమగలు విహరిస్తున్నట్లు గీశాడు.

“ఈ అమ్మాయి బొమ్మ నా పోలికలో గీశావేం?!” అడిగింది సుభద్ర. కందర్పుడు నవ్వి ఊరుకున్నాడు.

“అబ్బాయి బొమ్మ నీ పోలికలో ఉన్నట్లుందేం?!” అని కోపం ప్రదర్శించింది. “అవునా! నాకు తెలియదే..” అమాయకత్వాన్ని నటించాడు కందర్పుడు. ఆమె కోపమూ, అతని అమాయకత్వమూ రెండూ నిజమైనవి కావు. ఆ తరువాత వాళ్లిద్దరి మధ్య చాలా సుదీర్ఘమైన సంభాషణ నడిచింది. కానీ ఆ మాటలేవీ అక్షరాల్లో ఒదగవు. అదంతా ఒట్టి కళ్ల భాష మాత్రమే.

**ఆ భాషకు ముగింపుగా సుభద్ర..**

“నాకు చిత్రలేఖనం నేర్చుకోవాలని చాలాకాలం నుంచి ఆశ. నేర్పించగలవా?” అని అడిగింది.

అందుకు కందర్పుడు ఒప్పుకొని.. అప్పటికప్పుడే ఆమెకు బోధన ప్రారంభించాడు. బొమ్మగీస్తున్న సమయంలో అతని వేళ్లకేసి ఆదమరుపుగా చూసే సరికి రత్నపుటుంగరం తళుక్కున మెరిసింది.

“ఎవరు నువ్వు? ఇంత డబ్బున్న వాడివి కూలిపనికి ఎందుకు వచ్చావు?!” అని నిలదీసింది. “చల్లకు వచ్చి ముంతదాచిపెట్టడం ఎందుకు?! నేను యువరాజు కందర్పుడను” అని చెప్పాడు.

**ఆ మాటలతో నిలువెల్లా కంపించిపోయింది సుభద్ర.**

“యువరాజులవారా? మా ఇంటికి వేంచేశారా?! ఇంతసేపూ నేను మిమ్మల్ని మామూలు కూలివాడిలా పరిగణించానా?!” అని అస్థిమితంగా అటూ ఇటూ తిరుగుతూ తన మనసులోని కలవరపాటును ప్రదర్శించింది. ఉన్నట్లుండి అతని పాదాలకు నమస్కరించింది.

**ఆమెను లేవనెత్తి..**

“అమ్మాణీ! మరేమీ పరవాలేదు. నేను నీ సహాయం కోరి వచ్చాను. మీ తాత సాక్షాత్తూ విశ్వకర్మ అవతారమేనని చెప్పుకొంటారు. మీ ఇంటిలో ఎన్నెన్నో వింత వస్తువులు ఉన్నాయని విన్నాను. వాటిని చూడాలని నా కోరిక. చూపగలవా?!” అడిగాడు కందర్పుడు.

**గుండెల మీద చేయి వేసుకుని..**

“మా తాతకు తెలిస్తే నా తల తీస్తాడు” అని చెప్పింది.

“మనసుంటే మార్గముండదా?! ఇంత దయగల దానివి ఈమాత్రం సాయం చేయలేవా” అంటూ కన్ను గిలిపాడు కందర్పుడు.

**దాంతో మరింత తబ్బిబ్బుపడింది సుభద్ర.**

“ఒక పనిచేయండి. రాత్రి పొద్దుపోయేదాకా ఓపిక పట్టండి. ఆ తరువాత మనం తాత గదిలోకి వెళ్లవచ్చు” అని చెప్పి, కందర్పుణ్ని తన గదిలోకి తీసుకుపోయింది.

అన్ని పనులూ పూర్తిచేసి, తాళపుచెవులు దొంగతనంగా తీసుకువచ్చింది. కందర్పుని తీసుకుని, వింత వస్తువులున్న గదిలో ప్రవేశించింది.

“నేను, మా తాత కాకుండా ఈ గదిలోకి వచ్చిన మూడోవ్యక్తి మీరే” అన్నది సుభద్ర.

“నిజమా!” అంటూ ఆమె భుజాలమీద చేయివేసి, అక్కడున్న విశేషాలన్నీ ఒక్కటొక్కటిగా చూడసాగాడు కందర్పుడు. చివరగా అతడు అన్వేషిస్తున్న తోలుజింక కనిపించింది. దీపపు వెలుగులో పరిశీలించి చూడగా దానిపై ఒక శాసనం ఉంది. అందులో..

‘ఈ తోలుజింక కుడిచెవిలోఉన్న బిరడా తీసి, నోటితో గాలి పూరించాలి. అప్పుడిది గుర్రంలా లేచి నిలబడుతుంది. మళ్లీ బిరడా బిగించి, దీనిని అధిరోహించాలి. కుడి, ఎడమలకు ప్రయాణించడానికి దీని చెవులే మీటలుగా పనిచేస్తాయి. నెత్తిమీద ఉన్న సీలను కుడికి, ఎడమకు తిప్పడం ద్వారా పైకి, కిందికి కూడా ప్రయాణించవచ్చు..’ అని రాసి ఉంది.

జింకను తిరిగి అక్కడే పెట్టేసి, సుభద్రవైపు తిరిగాడు కందర్పుడు. ఆమె చిబుకాన్ని కుడిచేతి చూపుడువేలితో ఎత్తిపట్టుకుని, చూపులో చూపు నిలిపి..

“నీకు నామీద ఎంత అనురాగం లేకపోతే.. ఇంత విలువైన వస్తువులను నాకు చూపిస్తావు?! దీనికి ప్రతిఫలంగా నీకేం ఇవ్వగలను?! నా ప్రియపత్నిగా చేసుకుంటానని బాస చేస్తున్నాను. నన్ను అంగీకరిస్తావు కదూ!” అన్నాడు.

ఆమె సిగ్గుపడి కన్నులు వాల్చింది. అతడామె అధరాన్ని చుంబించాడు. మరో అడుగు ముందుకు పడకముందే ఇద్దరూ విడివడ్డారు.

“సుభద్రా! మా తల్లిదండ్రులను ఒప్పించి కానీ, నిన్ను చేపట్టలేను. ప్రస్తుతానికి మన ప్రేమచిహ్నంగా ఈ తోలుజింకను నాతో తీసుకుపోతున్నాను. మీ తాతకు అనుమానం రాకుండా ఉండేందుకు అచ్చంగా దీనిలాగే ఉండే మరోజింక తయారుచేయించి పంపిస్తాను” అని చెప్పాడు కందర్పుడు.

ఏదో మత్తు జల్లిన దానిలా ఏమీ మాట్లాడలేక పోయింది సుభద్ర. ఆమె చూస్తుండగానే జింకను పూరించి, గాలిలోకి ఎగిరి చీకట్లో కలిసిపోయాడు. ఎవరికీ తెలియకుండా, ఒక శిల్పిచేత ఆ జింకకు నకలు తయారుచేయించి, సుభద్రకు అందేలా చేశాడు. అనంతరం తన ఉపాధ్యాయునికి ఆ జింకను చూపించి..

“ఆర్యా! మీ అనుగ్రహం వల్ల నేను తలపెట్టిన కార్యం సఫలమైంది. హిమాలయాలకు ఆవల ఉన్న దేశాలను చూసి రావాలని అనుకుంటున్నాను. ఒక్కమాసంలోగా తిరిగివస్తాను. నేను వెళ్లిన తరువాత మా తల్లి దండ్రులు బెంగపెట్టుకోకుండా మీరే చూసుకోవాలి” అని కోరాడు. మరునాడే చీకటిపొద్దున కొన్ని ఆహార పదార్థాలను మూటగట్టుకుని తోలుజింకను పూరించాడు.

దానిని అధిరోహించి.. ‘జయ పరమేశ్వరా!’ అంటూ మర తిప్పాడు. వెంటనే జింక ఆకాశంలోకి ఎగిరింది. కందర్పుడు ఉత్తరాభిముఖంగా ప్రయాణించసాగాడు. గరుత్మంతుని కంటే వేగంగా జింక ఎగురుతున్నది. చిన్న కుదుపుకానీ, ప్రయాణపు బడలిక గానీ లేవు. మధ్యాహ్న వేళకు హిమాలయాలకు చేరి, అక్కడ కొంతసేపు విశ్రమించాడు. మళ్లీ జింకనెక్కి మరింత ఉత్తరానికి పోయాడు. హిమాలయాలకు ఆవలివైపు అనేక పర్వతాలు, అడవులు దాటాడు.

మరొక్క జాములో సాయంత్రం కానుందనగా, అశేష జనవాహినితో నిండిన మహాపట్టణాన్ని గగనతలం నుంచి చూశాడు. ఊరి బయటనే కిందికి దిగి, తోలుజింక ఎడమచెవి బిరడా తీయగానే.. గాలిపోయి, కుంచించుకు పోయింది. దానిని చుట్టచుట్టి చంకలో పెట్టుకుని పట్టణంలో ప్రవేశించాడు. పది అడుగులు నడిచాడో లేదో రక్షకభటులు అడ్డం వచ్చారు.


“ఎవరు నువ్వు? ఏ దేశం వాడివి? సుంకం చెల్లించకుండా పట్టణంలోకి రావడానికి వీల్లేదు” అన్నారు.

కందర్పునికి వాళ్ల భాష అర్థం కాలేదు. అతడేదో చెప్పబోయాడు. అంతలోనే.. “వీడు తోలు కూడా తీసుకు వస్తున్నాడు. దీనికి వేరుగా సుంకం కట్టాలి. పదవయ్యా! కొత్వాల్ వద్దకు” అంటూ తోలుజింకను లాక్కుని, మెడమీద చెయ్యివేసి ముందుకు తోశారు.



## ఇకమతులోడి దగ్గర పైసలు కొట్టేయబోయి ఈపు సాపు చేసుకున్న దొంగోడు

ఎ ఒక ఊర్లె ఒక ఇకమతులోడు ఉంటుండె. బమ్మిని తిమ్మిజేసుట్ల.. తిమ్మిని బమ్మిజేసుట్ల ఆనసోంటోడు ఆ సుట్టుపక్కల నూరు మైళ్ల దాంక బాణమేశినా కనిపియ్యడు. ఆల్లింట్ల దేవుని పండుగుందని అత్తగారిని, సుట్టాలను అందరిని విలిశి.. పండుక్కు మ్యాకపిల్లను కొనుక్కద్దమని పక్కూరు సంతకు వోయిండు. ఆడ ఏమి దెల్వనోని లెక్క ఎడ్డెడ్డిగ మాట్లాడుకుంట.. మంచి మ్యాకపిల్లను అగ్వసగ్వకు గొన్నడు. ఈని ఎడ్డిర్కం జూసి.. పాపమని తక్వ ధరకే మ్యాకపిల్లను అమ్మిండు సావుకారి. ఈడు అంగట్లకు అచ్చినప్పటి సంది.. మర్లివోయెదాంక, ఈని కావలే గాశిండు ఓ దొంగోడు. అగ్వల మ్యాకపిల్ల దొర్కిందన్న మురిపెంల ఆడీడ దిరిగి ఆల్శం జేసిండు. ఇంటికి మర్లెవారకు పొద్దుగూక వట్టింది. అడివిలకెల్లి వోవాలె! దొంగలుగిట్ల ఉంటరని జెల్దిజెల్దిన నడువ వట్టిండు. నట్టనడిమిట్లకు వోంగనే, ఈని కోసమే సూత్తున్న దొంగోడు శెట్టు సాటుకెల్లి అచ్చి ఎదురంగ నిలుసున్నడు. నడుముకు బెల్టు, డబ్బాల్‌డబ్బాల లుంగీ, శేతుల గుత్పకట్టె.. అన్ని సూడంగనే ఇకమతులోనికి ఇషయం అర్తమయ్యింది. ఇకమతుతోని ఎట్లనన్న తప్పిచ్చుకోవాలని.. “ఏందన్న.. ఈ అడివిల ఏం జేత్తున్నవన్న?” అంట ఎడ్డిఎడ్డిగ అడిగిండు. దానికి ఆ దొంగోడు.. “కనిపిత్తలేదారా? నేను గజదొంగ గంగులును. నఖ్రాల్ జెయ్యకుంట నీకాడున్న పైసలు, మ్యాకపిల్ల, మెడలున్న కంటె, పెయ్యిమీదున్న బట్టలు అన్ని దీశి ఆడవెట్టి.. ఎన్కకు మర్లకుంటవో! లేదంటె గుత్పకట్టె జూశినవ్ గదా! ఇయ్యరమయ్యర జోపుత” అనుకుంట.. సుట్ట ముట్టిచ్చుకొని నిలుసున్నడు. దొంగోడు శేరైతే మనోడు సవశేరాయె.. ఆడు జెప్పినట్టే మ్యాకపిల్లను దించి శెట్టుకు గట్టేశిండు. కీసలకెల్లి ఆయిన్ని పైసలు దీశి కింద వోశిండు. పెయ్యిమీదున్న కంటె.. ఎండి కడెం దీశి ఆని కాళ్లకాడ వెట్టిండు. “అన్నా! సలి వెడ్తాంది.. ఇంట్ల అత్తగారోల్లున్నరు. పెయ్యిమీద బట్టల్లేకుంట వోతె పురాత ఇజ్జత్ వోతది. జర బట్టలుండనియ్యరాదు” అంట బతిమిలాడిండు. ‘పుక్యానికె బంగారం, ఎండి, మ్యాక అచ్చినయి.. పాత బట్టలుంటేంది? లేకుంటేంది?’ అనుకొని.. “గట్లనే తియ్యి” అని.. అన్ని సదురుకొని ముల్లె గట్టుకోవట్టిండు. అంతట్లకే మన ఇకమతులోడు.. “అన్నా! నువ్వు సూత్తె మంచోని లెక్క గొడుతున్నవ్. సంతకచ్చి ఏం దీస్కపోకుంటె ఎడ్డోడనుకుంటరు. నీ గుత్పకట్టె కొత్తగనె ఉంది గద. నాకియ్యరాదే” అంట ఎడ్డెడ్డిగ అడిగిండు. ఎడ్డోనితోని ఏమైతదని.. “ఇగవటు” అని గుత్పను ఇసిరేశిండు. కట్టె అందుకోంగనే.. మర్లేశి దొంగోన్ని ఇయ్యరమయ్యర జోపుడు వెట్టిండు. “అయ్యా.. అవ్వా.. సత్తిన్రో!” అనుకుంట.. అన్ని ఆన్నే వారేశి, చెంగోబిల్ల అనుకుంట ఉరికిండు తెలివితక్వ దొంగోడు. ఈని ముల్లెనే గాక దొంగోని ముల్లెగూడ సదుర్కోని ఇకమతులోడు అత్తగారోళ్ల ముంగట రుబాబుతోని ఇంటికి జేరిండు.



## ప్రతీ పూట.. అదే పాట!

ఎ అన్ని రుతువుల్లోనూ చలికాలమంటే ఇష్టం. వణికించే వాతావరణంలోనూ అలవాటు ప్రకారం ఉదయం ఆరు గంటలకే నిద్రలేచే వాళ్లం. పుష్య మాసపు చలిగాలి ఒంటికి తాకి, చెవులకు సోకి వెళ్తుంటే.. ఒక్కోసారి హాయిగా అనిపించినా, ఎక్కువసార్లు భయపెట్టేది. మార్గశిరంలో అమ్మ ధనుర్మాస వ్రతాన్ని పాటించేది. తెల్లవారుజామున మూడున్నరకే నిద్రలేచి వెళ్తూ, తను కప్పుకొన్న దుప్పటి తీసి నాకూ, ఇంకొకటి అక్కకూ కప్పేది. పరిచితమైన అమ్మ స్పర్శతో, మరింత వెచ్చగా, హాయిగా.. అమ్మకు దగ్గరగా జరిగి, తన పొట్టలో ముడుచుకుని పడుకున్న అనుభూతి కలిగేది. పదేళ్ల వయసులోనూ మాకు స్వెటర్స్ ఉన్న జ్ఞాపకం లేదు. తల పైనుంచి చెవుల మీదుగా నడుము కిందిదాకా వేలాడేట్టు మెడ దగ్గర ముడివేసి హరికంఠం కట్టేవారు. తెల్లవారుజామునే అన్ని పనులు పూర్తిచేసినా కూడా.. అమ్మలో అలసట కనిపించేది కాదు. నేను, అక్క బడికి వెళ్లేటప్పుడు ఆ నెల రోజులూ బియ్యం, పెసరపప్పు, బెల్లం, మిరియాలు, జీలకర్ర వేసి వండిన పొంగలి తినేవాళ్లం. లేవగానే పెరడంతా తిరుగుతూ.. ‘హ! హ!’ అనుకుంటూ నోళ్లు తెరిచి, చలికి నోట్లోంచి తెల్లని పొగలు వస్తుంటే ఆనందించేవాళ్లం. అంత చలిలోనూ మా బావినీళ్లు గోరువెచ్చగా ఉండటం ఆశ్చర్యం కలిగించేది. మండువేసవిలో మిట్ట మధ్యాహ్నం పూట బావిలో నీళ్లు చేదితే.. కొత్త కుండలో నీళ్లలా ఎంతో చల్లగా ఉండటం కూడా అబ్బురపరిచేది. చలికాలం సాయంత్రాలు ఇప్పటికీ నానమ్మ బాగా గుర్తుకొస్తుంది. కొంచెం చీకటి పడగానే ఆమె దక్షిణపు మనసాలలో ఉన్న కుంపటి రాజేసేది. అన్నట్టు, ఈ కుంపటి గురించి కొంత చెప్పాలి. అది బొగ్గుల కుంపటి కాదు. మట్టితోచేసిన పూలకుండీ లాంటిది. దానిలో పిడకలు ఉండేవి. ఇంట్లో ఎప్పటికీ నిప్పు ఆరకుండా ఉండటానికి అన్నమాట. రాత్రి నన్నూ, అక్కనూ ఆ కుంపటి ముందు కూర్చోబెట్టుకునేది నానమ్మ. తన చేతులను కుంపటికి కొంచెం పైన పెట్టి ఆ వెచ్చని చేతులతో మా చెంపలను కాపేది. నానమ్మ గొంతు శ్రావ్యంగా ఉండేది. పాటలు పాడుతూ రోజూ ఒకే కథ చెప్పేది. అయినా వినేవాళ్లం. ఓ దేశాన్నేలే రాజుకు ఏడుగురు కూతుర్లు. ఓ రోజు రాణిగారి పూజ కోసం ఏడుగురూ పొన్న పూలు కోసుకుని రావడానికి వెళ్తారు. మిగిలినవాళ్లంతా కలిసి అందరిలోకి ఆఖరి పిల్లను కావాలనే చెట్టు మీద వదిలేస్తారు. అంతలో పులి వచ్చి ఆ పిల్లకేసి గాండ్రించి చూస్తూ ఉంటుంది. పిల్ల ఏడుస్తూ.. ‘దింపనైనా దింపు.. మింగనైనా మింగు’ అంటుంది. ఆ పులికి రెండోదే నచ్చి అదే చేస్తుంది. ఆ మింగడంలో పిల్ల చిటికెన వేలు కిందపడిపోయి, కొన్నాళ్లకు ఓ జంగమయ్యకు దొరుకుతుంది. దాన్ని శొంఠి కొమ్ము అనుకుని ఇంటికి తీసుకెళ్లి భార్యకు ఇస్తే.. ఆమె దాన్ని సర్కటాల కుండలో వేసి మూతపెడుతుంది. ఓ రోజు తలనొప్పికి శొంఠి కొమ్ము అరగదీసి రాయమంటూ భార్యను అడగగా.. ఆమె వెళ్లి చూస్తే, అందులో ఒక అందమైన అమ్మాయి కనిపిస్తుంది. వాళ్లు ఆ పిల్లను పెంచుకుంటారు. జంగమయ్య తన వీపుపై ఆ పిల్లను కట్టుకుని, జోలెలో అడుక్కు తింటూంటే.. ఆ పిల్లే పాటలు పాడుతుంది. రెడీమేడ్ సింగర్ దొరికిందని అతను సంతోషంగా మరింతగా అడుక్కు తింటాడు. ఓ రోజు రాజమందిరం ముందు నుంచి వెళ్తూ ఉండగా.. ఆ పిల్ల గుర్తుపట్టి, సిన్మా క్లయిమాక్స్ సీన్లో హీరోయిన్‌లా పెద్ద గొంతుతో ‘రావా! మొరవినవా!’ అంటూ దేవుణ్ని నిలదీస్తూ పాడేసరికి, రాణీగారు గుర్తుపట్టి కోట గుమ్మం దాకా పరుగెత్తి, తన కూతుర్ని తాను తెచ్చుకుంటుంది.

సత్యమేవ జయతే


# కృష్ణవేణి తీరంలో పవిత్ర క్షేత్రాలు



**పుష్కరాల సమయంలో కృష్ణలో స్నానాదులు, పూజలు, దానధర్మాలు, పితృ దేవతలకు పిండప్రదానాలు, జపాలు చేస్తే పుణ్య ఫలాలు సంప్రాప్తిసాయని పురాణాలు చెబుతున్నాయి. పుష్కరాలలో నదీ స్నానం చేస్తే పన్నెండు సంవత్సరాలపాటు ఆ నదులలో నిత్యం స్నానం చేసినంత పుణ్య ఫలం లభిస్తుందంటారు. అలాగే జన్మజన్మల పాపాలూ నశించి, మోక్షప్రాప్తి కలుగుతుంది. ఏ నదికి పుష్కరాలు వస్తాయో ఆ నదిపేరును మనం స్నానం చేసేటప్పుడు ముమ్మారు మనస్సులో తలచుకున్నా కొంతమేర పుష్కర స్నానఫలితం పొందచ్చునని శాస్త్రవచనం.**

పుష్కర కాలంలో చేసే ఆయా కర్మల వలన శారీరక, మానసిక మలినాలు తొలగి పవిత్రత, ఆధ్యాత్మిక తేజస్సు కలుగుతాయి. బంగారం, వెండి, భూమి, ధనం, గోవులు, ధాన్యం, లవణం, రత్నాలు, అశ్వం, పండ్లు, బెల్లం, వస్త్రాలు, తైలం, కూరగాయలు, తేనె, పీట, అన్నం, పుస్తకం %౫ా% ఇలా ఎవరి శక్తిని బట్టి వారు ఈ పుష్కర సమయంలో దానం చేస్తే పుణ్య ఫలాలు సిద్ధిస్తాయంటారు.మహారాష్ట్రలోని సహ్యాద్రి పర్వతశ్రేణిలో మహాబలేశ్వరం వద్ద ఉద్భవించిన కృష్ణా నది మహాబలేశ్వర లింగం పైనుంచి ప్రవహించి నదిగా మారింది. మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల గుండా ప్రవహించి ఆంధ్రప్రదేశ్‌లోని హంసలదీవి మీదుగా ఏటిమొగ, ఎదురుమొండి వద్ద బంగాళాఖాతంలో కలుస్తోంది. తుంగభద్ర, వేణి, మూసీ, దిండి, పాలేరు, మున్నేరు దీనికి ఉప నదులు. వీటిలో తుంగభద్ర, మూసీ నదులు ఇతర జీవ నదులకు మల్లే ప్రఖ్యాతి చెందాయి. కృష్ణానది పుష్కర కాలంలో ఆయా నదిలో స్నానాదికాలు, జప, తపాలతో పాటు ఆయా నదికి సమీపంలో ఉన్న ఆలయాల సందర్శనం ఆధ్యాత్మికానందాన్ని సొంతం చేయడంతో పాటు, మానసికానందన్నిచ్చి, పుణ్య ఫలాలు సొంతమవుతాయని పెద్దలు చెబుతారు. ఆకారణంగా నదికి సమీపంలోనూ, నది ఒడ్డున ఉన్న ఆలయాల సందర్శనం సర్వ విధాల మేలు చేస్తుందని భక్తులు ప్రగాఢంగా నమ్ముతారు. మహారాష్ట్ర నుంచి కర్ణాటక లోకి ప్రవేశించిన కృష్ణా నది మహబూబ్ నగర్ జిల్లాకు సమీపంలో మక్తల్ మండలంలో తెలంగాణలోకి ప్రవేశిస్తుంది.









### దత్తాత్రేయ స్వామి దేవాలయం వల్లభాపురం(మక్తల్ )

మహబూబ్ నగర్ జిల్లా మక్తల్ మండల కేంద్రంలో గల వల్లభాపురం గ్రామంలో వెలసిన మహిమాన్వితమైన దత్తాత్రేయ క్షేత్రం శ్రీపాద శ్రీవల్లభ స్వామి దేవాలయం . దత్తాత్రేయ స్వామి మొదటి అవతారమైన శ్రీపాద శ్రీవల్లభ స్వామి వెలసిన క్షేత్రమిది. శ్రీపాద శ్రీవల్లభ స్వామి జన్మ స్థలం పిఠాపురం అయితే తన తపస్సు, ధ్యానం అన్ని కురవాపురం లోనే జరిగాయని పురాణాల ద్వారా అవగతమవుతోంది. వల్లభాపురం తెలంగాణా, కర్ణాటక సరిహద్దుల్లో ఉన్న మహిమాన్విత దత్త క్షేత్రం. కృష్ణా నదికి ఇవతలి వైపు వల్లభాపురం ఉండగా, అవతలి వైపు కురువాపురం ఉంటుంది.

కృష్ణా నది సమీపంలో వెలసిన మహిమాన్విత దత్త పీఠమిది. శ్రీపాద శ్రీవల్లభ స్వామి దేశమంతా తిరుగుతూ, ఈ క్షేత్రానికి వచ్చి కొన్ని రోజులు ఇక్కడ నివాసముండి భక్తుల కష్టాలు తీర్చాడట. కష్టాలు, కలతలతో బాధపడేవారు, దుష్ట శక్తుల బారి నించి విముక్తి కోరుకునేవారు ఇక్కడ స్వామిని పూజిస్తే కోరికలు నెరవేరుతాయని స్థల పురాణం చెబుతోంది.

కురుపురం, కురువాపురం, కురుంగడ్డ తదితర పేర్లతో పిలుచుకునే శ్రీపాద శ్రీవల్లభ క్షేత్రం తెలంగాణ కర్ణాటక సరిహద్దులో ఉంది. మక్తల్ నుంచి అనుగొండ వెళ్ళే బస్సులో పంచదేవ్ పహాడ్ గ్రామాన్ని చేరుకుని అక్కడ నుంచి సమీపంలోనే ఉన్న కురుపురం చేరుకోవచ్చు. కురుపురం ఒక ద్వీపంలో ఉంది. చుట్టూ కృష్ణా నది. ఈ నది దాటితే స్వామి వారి ఆలయం ఉంది. శ్రీపాద శ్రీవల్లభులు చాలా సంవత్సరాలు కురుపురంలో తపస్సు చేశారు. శ్రీపాద శ్రీ వల్లభ స్వామి తపస్సు చేసిన ఈ ప్రాంతంలో ఒక చిన్న ఆలయం ఉంది. సమీపంలోనే వాసుదేవానంద సరస్వతి స్వామి వారు తపస్సు చేసిన గుహ, శివాలయం దర్శించుకోవచ్చు. కురు మహారాజుకు జ్ఞాన సిద్ధి కలిగిన ప్రదేశం కాబట్టి కురుపురమనే పేరు వచ్చింది. దీనికి సమీపంలోనే పంచదేవ పహాడ్ ఉంది. మక్తల్ మండలంలో ఉన్న ఈ క్షేత్రంలో పాండురంగ స్వామి, శ్రీలక్ష్మీనరసింహ స్వామి, ఆంజనేయ స్వామి, రాఘవేంద్ర స్వామి, వినాయకునితో పాటు అనఘ దత్త దేవాలయాలు ఒకే చోట దర్శనమిస్తాయి.

### ఆంజనేయ స్వామి ఆలయం, బీచుపల్లి

మహబూబ్ నగర్ జిల్లా ఇటిక్యాల మండలం కృష్ణా నది ఒడ్డున బీచుపల్లి గ్రామంలో వెలసిన మహిమాన్విత ఆలయమిది. పదహారవ శతాబ్దానికి చెందిన ఈ ఆలయం, తొమ్మిదవ శతాబ్దానికి చెందిన చోళ రాజ్యంలో ప్రాచుర్యం పొందిందని ఇక్కడి చారిత్రక ఆధారాల ద్వారా అవగతమవుతోంది. ఇక్కడ స్వామిని బీచుపల్లిరాయుడని భక్తులు భక్తితో పిలుచుకుంటారు. ఇక్కడ ఈ ఆలయంలో స్వామివారి మొదటి పూజను బోయవారు చేయడం ఈ ఆలయం విశేషంగా చెబుతారు. స్వామి వారి ఆదేశం మేరకు ఈ సంప్రదాయం ఇలా కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతోంది. ఇక్కడ స్వామివారిని వ్యాస రాయల వారు ప్రతిష్ఠించినట్లు ఇక్కడి స్థల పురాణాలు చెబుతున్నాయి. అలాగే రెండు శతాబ్దాల క్రితం గద్వాల రాజులు ఈ ఆలయాన్ని పునర్నిర్మించినట్లు చారిత్రక ఆధారాల ద్వారా అవగతమవుతోంది. గర్భాలయంలో స్వామివారి మూర్తితోపాటు ఎడమ వైపున మహేశ్వర లింగం, కుడివైపున సీతా లక్ష్మణ సహిత శ్రీరాముడు కొలువుదీరి ఉన్నారు.

### సోమేశ్వర స్వామి ఆలయం, సోమశిల:

మహబూబ్ నగర్ జిల్లా కొల్లాపూర్ గ్రామానికి పది కిలోమీటర్ల దూరంలో ఉన్న సోమశిలలో సోమేశ్వర స్వామి ఆలయం ఉంది. ప్రశాంతమైన వాతావరణం, ప్రకృతి అందాల నేపథ్యంగా అలరారుతున్న ఈ దివ్యాలయం ప్రాంగణంలోని కృష్ణా నదిలో పుష్కర స్నానాదికాలు చేస్తే విశేష పుణ్యఫలాలు సొంతమవుతాయని భక్తులు ప్రగాఢంగా నమ్ముతారు. సోమశిలలోని శ్రీలలితా సోమేశ్వర స్వామి దేవాలయాన్ని ఏడవ శతాబ్దంలో నిర్మించినట్లు చెబుతారు. శ్రీశైలం ప్రాజెక్టు వల్ల ఈ ఆలయం నదిలో మునిగిపోకుండా గట్టున ఆలయాన్ని తిరిగి పునర్నిర్మించారు. ఈ ఆలయం పదిహేను ఆలయాల సముదాయంగా విరాజిల్లుతోంది. జ్యోతిర్లింగాలుగా ప్రసిద్ధమైన ద్వాదశ లింగాల ప్రతిరూపాలను ఒకే చోట ఆలయంలో ప్రతిష్టించారు. ఈ ఆలయాలలోని అన్ని గర్భగుడుల లలాట బింబంగా గజలక్ష్మి ఉండడం ఈ ఆలయ విశేషంగా చెబుతారు. ఆలయం ముందు భాగంలో రెండు శాసనాలున్నాయి. కళ్యాణి చాళుక్య చక్రవర్తి త్రైలోక్య మల్ల ఒకటవ సోమేశ్వరుని పాలన కాలంలో, కాకతీయ మహారాజు రెండో ప్రతాప రుద్రుని కాలంలోనూ ఈ శాసనాలు వేసినట్లు ఇక్కడి ఆధారాల ద్వారా అవగతమవుతోంది.

### అలంపురం ఆలయాలు

అలంపురం సమీపంలో కృష్ణా, తుంగభద్ర నదులు సంగమించడం వల్ల ఈ ప్రాంతాన్ని దక్షిణకాశిగా అభివర్ణిస్తూ ఉంటారు. మహబూబ్‌నగర్‌కి 90 కిలోమీటర్ల దూరంలోనూ, హైదరాబాద్‌కి 200 కిలో మీటర్ల దూరంలోనూ నెలకొని ఉన్న అలంపురం అష్టాదశ శక్తి పీఠాల్లో ఐదవది. అలాగే, ఈ క్షేత్రంలో నవ బ్రహ్మలు కొలువై ఉన్నారు. క్రీస్తు శకం ఏడవ శతాబ్దంలో బాదామీ చాళుక్యులు ఈ ఆలయాలను నిర్మించారు. అలంపురం చుట్టూ నల్లమల అడవులు వ్యాపించి ఉన్నాయి. తుంగభద్ర నది ఎడమ గట్టున అలంపురం ఆలయం ఉంది. శాతవాహన, బాదామీ చాళుక్యులు, కాకతీయులు, విజయనగర సామ్రాజ్యాధిపతులు, గోల్కొండకి చెందిన కుతుబ్ షాహీ ల కాలంలో ఈ ఆలయం అభివృద్ధి చెందింది. జోగులాంబ, బ్రహ్మేశ్వరస్వామి వార్ల ఆలయాలు చారిత్రక ప్రసిద్ధి చెందినవి. అలంపురాన్ని పూర్వం హలంపురంగానూ, హటాంపురంగానూ వ్యవహరించేవారని క్రీస్తు శకం 1101 సంవత్సరం నాటి శాసనం తెలియజేస్తోంది. ఈ శాసనం పశ్చిమ చాళుక్య రాజు త్రిభువనమల్ల విక్రమాదిత్య-4 కాలం నాటిది. జోగుళాంబ ఆలయం అలంపురంలో ఆగ్నేయ దిశగా నెలకొని ఉంది. ఈ ఆలయాన్ని 14వ శతాబ్దంలో బహమనీ సుల్తానులు ధ్వంసం చేయగా, జోగులాంబ, చండి, ముండి విగ్రహాలను బ్రహ్మేశ్వరస్వామి ఆలయంలో భద్రపర్చారు. కొద్ది సంవత్సరాల క్రితం జోగులాంబ ఆలయాన్ని ప్రత్యేకంగా నిర్మించారు. సతీదేవికి చెందిన పై దవడ పంటితో సహా ఇక్కడ పడినట్టు పురాణకథనం. అమ్మవారు ఉగ్రరూపంతో దర్శనమిస్తారు. మొదట అమ్మవారి విగ్రహం ఇక్కడున్న బాల బ్రహ్మేశ్వరాలయంలో ఉండేది. 2008లో అమ్మవారికి ప్రత్యేకంగా ఆలయాన్ని నిర్మించి, తిరిగి ప్రతిష్టించారు. అలంపూర్‌కు ఈశాన్యంలో కృష్ణా, తుంగభద్ర నదుల సంగమ ప్రాంతంలో కూడవెల్లి అనే గ్రామంలో సంగమేశ్వరాలయం ఉండేది. ఈ గ్రామం, ఆలయం శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం వల్ల ముంపునకు గురికావడంతో ఇక్కడి సంగమేశ్వరాలయాన్ని తరలించి అలంపూర్‌లో పునర్నిర్మించారు. ఈ ఆలయ శిల్పసంపద ఆకట్టుకుంటుంది. ఈ దేవాలయం కూడా చాళుక్యుల నిర్మాణ శైలిలోనిదే. అలాగే, అలంపురం సమీపంలోని పాపనాశంలో ఇరవై దేవాలయాలు ఒకేచోట ఉండటం వల్ల అలంపురం ఆలయాల పట్టణంగా కూడా ప్రసిద్ధి చెందింది. ఏడవ శతాబ్ది నుంచి 17వ శతాబ్ది వరకూ దక్షిణాపథాన్ని పరిపాలించిన రాజవంశీయుల శాసనాలు ఇక్కడ ఉన్నాయి. ప్రాచీన శిల్పకళకు కాణాచి అయిన ఈ ఆలయం అడుగడుగునా విజ్ఞాన విశేషాలకు ఆలవాలంగా ఉంది. వైదిక మతానికి చెందిన ఆలయాలు, జైన, బౌద్ధుల కాలం నాటి శిల్పనిర్మాణాలు ఇక్కడ ఎన్నో దర్శనమిస్తాయి.ఈ ఆలయం మహాద్వారాన్ని రాష్ట్ర కూటుల హయాంలో నిర్మించినట్టు చారిత్రక కథనం. కాకతీయుల కాలంలో ఇక్కడ మండపాలను నిర్మించారు. శ్రీకృష్ణ దేవరాయలు రాయచూర్ నుంచి ఈ ఆలయానికి వచ్చి అనేక మాన్యాలిచ్చినట్లు చారిత్రక ఆధారాలు చెబుతున్నాయి.

### శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయం, మట్టంపల్లి, నల్గొండ జిల్లా

నల్గొండ జిల్లా హుజూర్‌నగర్ సమీపంలోని మట్టంపల్లి గ్రామంలో కృష్ణా నదీ తీరాన శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి కొలువై ఉన్నాడు. తెలుగునాట పంచ నారసింహ క్షేత్రాలలో ఒకటిగా ప్రసిద్ధిగాంచిన పుణ్య క్షేత్రమే మట్టపల్లి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం. ఈ ఆలయానికి దాదాపు వెయ్యేళ్లకు పైగా చరిత్ర ఉంది. మట్టపల్లిలో వెలసిన స్వామి కొన్నాళ్లు ఎవరికీ కనిపించకుండా గుహలో దాగి ఉండేవాడట. ఇదే గుహలో భరద్వాజ మహర్షి తపస్సు చేయడంతో ప్రత్యక్షమైన స్వామి ఇక్కడే వెలిశాడని, ఒక్క భరద్వాజ మహర్షి మాత్రమే అప్పట్లో స్వామివారిని ఆరాధించుకునేవారని ప్రతీతి. ఈ ఆలయంలో దేవనాగరి లిపిలో ఉన్న శిలాశాసనం ఆధారంగా ఈ ఆలయం 1100 సంవత్సరాల కిందటిదని తెలుస్తోంది. కొండ మీద స్వామి స్వయంభువుగా వెలిశాడు. ఇక్కడ స్వామితో పాటే ఒక దక్షిణావృత శంఖం కూడా ఆవిర్భవించింది. గుంటూరు జిల్లాలోని తంగెడ గ్రామానికి చెందిన మాచిరెడ్డి అనే భక్తుడికి స్వామి కలలో కనిపించి, తాను ఇక్కడ కొండగుహలో వెలిశానని, తనను వెలికితీసి, పునఃప్రతిష్టించమని ఆదేశించాడట. ఆ భక్తుడు గుహలోనున్న స్వామి విగ్రహాన్ని వెలికితీసి, ఆలయం నిర్మించినట్లు ఇక్కడి స్థలపురాణాలు చెబుతున్నాయి. నాటి నుంచి ఈ ఆలయంలో రాజ్యలక్ష్మీ సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామిని భక్తులు పూజించడం మొదలైంది. ఈ ఆలయంలో స్వామివారికి ప్రీతిపాత్రమైన ఆరె ఆకులను దండలుగా చేసి అలంకరిస్తారు. పశ్చిమాభిముఖంగా ఉన్న స్వామివారి గుహాలయానికి ఆనుకుని గోదాదేవి ఆలయం, ఆంజనేయస్వామి ఆలయం, నాగేశ్వర ఆలయం తదితర ఆలయాలు ఉన్నాయి. ఈ క్షేత్రానికి యమమోహిత క్షేత్రమని కూడా పేరుంది. యమధర్మరాజు స్వయంగా ఈ ఆలయంలో స్వామి వారి చుట్టూ ప్రదక్షిణలు చేయడం వల్ల దీనికాపేరు వచ్చిందంటారు. హైద్రాబాద్ నుంచి వచ్చే భక్తులు రోడ్డు మార్గంలో కోదాడ వరకు వచ్చి అక్కడ నుంచి ఈ క్షేత్రానికి చేరుకోవచ్చు. అలాగే మిర్యాలగూడ మీదుగా కూడా ఇక్కడకు చేరుకోవచ్చు.


### శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయం, దామెరచర్ల

నల్గొండ జిల్లా దామెరచర్ల మండలంలో విష్ణుపురానికి సమీపంలో కృష్ణా, మూసీ నదుల సంగమ క్షేత్రంలో వెలసిన పుణ్య క్షేత్రమిది. ఇదో ప్రాచీన మహానగరం. 11,12 శతాబ్దాల కాలంలో ఈ క్షేత్రం గొప్ప ఓడరేవుగా ఉండేదని, వోడపల్లి కాలక్రమంలో వాడపల్లిగా, వజీరాబాద్ గా మారిందని చెబుతారు. అలాగే ఈ ప్రాంతాన్ని పూర్వం బదరికారణ్యం అని పిలిచేవారు. ఆరు వేల సంవత్సరాలకు పూర్వం అగస్త్య మహాముని, తన ధర్మపత్ని లోపాముద్రతో శివకేశవులను తన పూజా కావిడిలో ఉంచుకుని, వారిని ప్రతిష్టించే పవిత్ర ప్రదేశం కొరకు ముల్లోకాలు తిరుగుతూ భూలోకం చేరారట. ఉత్తరకాశీకి వెళ్ళే క్రమంలో ఈ బదరికారణ్యాన్ని చేరుకున్నారట. ఈ పవిత్ర క్షేత్రంలోకి రాగానే నరసింహ స్వామి తానా ప్రదేశంలోనే ఉండ దలచినట్లు ఆకాశవాణి వినిపించిందట. అంతట ఆ ముని దంపతులు శ్రీ లక్ష్మీసమేతునిగా నరసింహుని ప్రతిష్ఠించి ఈ క్షేత్ర పవిత్రతను ఇనుమడింప చేశాడని ఇక్కడి స్థల పురాణాల ద్వారా అవగతమవుతోంది. మరో కథనం మేరకు వ్యాస భగవానుడి కోరిక మేరకు లక్ష్మీనరసింహ స్వామి ఈ క్షేత్రంలో కొలువుదీరినట్లు చెబుతారు. ఈ ఆలయం దక్షిణ ముఖంగా ఉంటుంది. విష్ణుకుండినులు, చాళుక్యులు, కుందూరు చోళులు, రేచర్ల పద్మ నాయకులు, రెడ్డి రాజులు ఈ ప్రాంతాన్ని పాలించినట్లు తెలుస్తోంది. శిథిలమైన ఆలయాన్ని 13వ శతాబ్దంలో అనవేమారెడ్డి పునర్నిర్మాణం చేసి వసతులు ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. ఎరయ తొండయ చోళుడు క్రీ.శ. 1050, 1065 మధ్య అద్భుతమైన వాడపల్లి దుర్గాన్ని అభివృద్ధి చేసినట్లు తెలుస్తోంది. 12వ శతాబ్దంలో రెడ్డి రాజులు ఈ ప్రదేశంలో పట్టణ నిర్మాణానికై తవ్వకాలు జరుపుతుండగా స్వామి వారి విగ్రహం బయట పడిందని, వారు అక్కడే ఆ విగ్రహాన్ని ప్రతిష్టించి క్రీ.శ. 1377లో ఆలయ నిర్మాణం చేసినట్లు శాసనాల ద్వారా అవగతమవుతోంది.

### పుష్కరాల సమయంలో దర్శించుకోదగ్గ ఇతర ఆలయాలు

వీటితో పాటు మాగనూరు మండలం తంగిడి పుష్కర ఘాట్ సమీపంలోని వల్లభేశ్వరస్వామి ఆలయం, దత్తాత్రేయస్వామి ఆలయం, రామలింగేశ్వరస్వామి, గుడెబల్లూరు ఘాట్ స్వయంభూ శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామి, మక్తల్ మండలం పస్పుల ఘాట్ సమీపంలోని శ్రీదత్తాత్రేయస్వామి . పరెవుల ఘాట్ సమీపంలోని శంకర లింగేశ్వర స్వామి ఆలయాలు దర్శించుకోవచ్చు. అలాగే ఆత్మకూరు మండలం నందిమళ్ల ఘాట్ సమీపంలోని శివాలయం, మూలమళ్ల ఘాట్ సమీపంలోని ఆంజనేయస్వామి ఆలయం, జూరాల ఘాట్ దగ్గర శివాలయాలు. పెబ్బేరు మండలం రంగాపూర్ ఘాట్ సమీపంలోని ఆంజనేయస్వామి ఆలయాలను దర్శించుకునే వీలుంది. ధరూర్ మండలం పెద్దచింతరేవుల ఘాట్ ఆంజనేయస్వామి ఆలయం, వీపనగండ్ల మండలం పెద్దమరూర్ ఘాట్ ఈశ్వర ఆలయం, జటప్రోలు మదనగోపాల స్వామి, కొల్లాపూర్ మండలం సింగోటం శ్రీలక్ష్మీనర్సింహ్మస్వామి ఆలయం, శ్రీ అగస్తేశ్వర ఆలయాలు కూడా పుష్కరాల సమయంలో దర్శించుకోవచ్చు. అలాగే, అమరగిరి ఘాట్ అమరేశ్వర ఆలయం, పెబ్బేరు మండలం గుమ్మడం ఘాట్ సమీపంలోని చెన్నకేశవస్వామి ఆలయం, రామ్‌పూర్ ఘాట్ శ్రీరామాలయం, ముంగమందిన్నె ఘాట్ శ్రీ ఆంజనేయస్వామి, రామాలయాలు. వీపనగండ్ల మండలం చెల్లపాడు ఘాట్ శివాలయం, కొల్లాపూర్ మండలం మంచాలకట్ట, మల్లేశ్వరం ఘాట్ సమీపంలోని శ్రీ రామతీర్థస్వామి ఆలయం, శివాలయం. అచ్చంపేట మండలం పాతాళగంగ పుష్కరఘాట్ దగ్గర్లోని దత్తాత్రేయ స్వామి ఆలయాలను దర్శించుకోవచ్చు. వీటితో పాటు ధరూర్ మండలం నెట్టెంపాడు శివాలయం, ఉప్పేరు, రేవులపల్లి ఘాట్ సమీపంలోని శివాంజనేయస్వామి ఆలయాలు, గద్వాల మండలం రేకులపల్లి ఘాట్ ఆంజనేయస్వామి ఆలయం, నదీ అగ్రహారం రామావధూత మఠం, బీరెల్లి చెన్నకేశవస్వామి ఆలయాలు, అలంపూర్ మండలం క్యాతూరు వెంకటేశ్వరస్వామి ఆలయం, గొందిమళ్ల ఘాట్ సమీపంలోని జూంకారేశ్వరీదేవి ఆలయాలు కూడా పుష్కర సమయంలో దర్శించుకునే మహాద్భాగ్యం కలుగుతుంది.

## జన్మనక్షత్ర పాదమును బట్టి శ్రీవిష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం



**హరిః ఓమ్..**

అశ్వని 1వ పాదం
విశ్వం విష్ణు ర్వషట్కారో భూత భవ్య భవత్ ప్రభుః 01
భూతకృత్ భూతభృద్భావో భూతాత్మా భూతభావనః
అశ్వని 2వ పాదం
పూతాత్మా పరమాత్మా చ ముక్తానాం పరమాగతిః 02
అవ్యయః పురుష స్సాక్షీ క్షేత్రజ్ఞో క్షర ఏవచ
అశ్వని 3వ పాదం
యోగో యోగవిదాం నేతా ప్రధాన పురుషేశ్వరః 03
నారసింహవపు శ్రీమాన్ కేశవః పురుషోత్తమః
అశ్వని 4వ పాదం
సర్వ శ్శర్వ శ్శివ స్థాణుః భూతాది ర్నిధి రవ్యయః 04
సంభవో భావనో భర్తా ప్రభవః ప్రభురీశ్వరః
భరణి 1వ పాదం
స్వయంభూ శ్శంభు రాదిత్యః పుష్క రాక్షో మహాస్వనః05
అనాదినిదనో ధాతా విధాతా ధాతు రుత్తమః
భరణి 2వ పాదం
అప్రమేయో హృషీకేశః పద్మనాభో మరప్రభుః 06
విశ్వకర్మా మనుస్త్వష్టా స్థవిష్ఠః స్థవి రో ధ్రువః
భరణి 3వ పాదం
అగ్రాహ్యః శ్వాశ్వతః కృష్ణో లోహితాక్షః ప్రతర్ధనః 07
ప్రభూత స్త్రికకుద్ధామ పవిత్రం మంగళం పరమ్
భరణి 4వ పాదం
ఈశానః ప్రాణదః ప్రాణో జ్యేష్ఠః శ్రేష్ఠః ప్రజాపతిః 08
హిరణ్యగర్భో భూగర్భో మాధవో మధుసూదనః
కృత్తిక 1వ పాదం
ఈశ్వరో విక్రమీ ధన్వీ మేధావీ విక్రమః క్రమః 09
అనుత్తమో దురాధర్షః కృతజ్ఞః కృతి రాత్మవాన్
కృత్తిక 2వ పాదం
సురేశ శ్శరణం శర్మ విశ్వరేతాః ప్రజాభవః 10
అహ స్సంవత్సరో వ్యాళః ప్రత్యయ స్సర్వదర్శనః
కృత్తిక 3వ పాదం
అజ స్సర్వేశ్వర స్సిద్ధః సిద్ధి స్సర్వాది రచ్యుతః 11
వృషాకపి రమేయాత్మా సర్వయోగ వినిస్సృతః
కృత్తిక 4వ పాదం
వసు ర్వసుమనా స్సత్యః సమాత్మా సమిత స్సమః 12
అమోఘః పుండరీకాక్షో వృషకర్మా వృషాకృతిః
రోహిణి 1వ పాదం
రుద్రో బహుశిరా బభ్రుః విశ్వయోని శ్శుచిశ్రవాః 13
అమృత శ్శాశ్వతః స్థాణుః వరారోహో మహాతపాః
రోహిణి 2వ పాదం
సర్వగ స్సర్వవిద్భానుః విష్వక్సేనో జనార్ధనః 14
వేదో వేదవి దవ్యంగో వేదాంగో వేదవిత్ కవిః
రోహిణి 3వ పాదం
లోకాధ్యక్ష స్సురాధ్యక్షో ధర్మాధ్యక్షః కృతాకృతః 15
చతురాత్మా చతుర్వ్యూహః చతుర్దంష్ట్ర శ్చతుర్భుజః
రోహిణి 4వ పాదం
భ్రాజిష్ణు ర్భోజనం భోక్తా సహిష్ణు ర్జగదాదిజః 16
అనఘో విజయో జేతా విశ్వయోనిః పునర్వసుః
మృగశిర 1వ పాదం
ఉపేంద్రో వామనః ప్రాంశుః అమోఘ శ్శుచి రూర్జితః 17
అతీంద్ర స్సంగ్రహ స్సర్గో ధృతాత్మా నియమో యమః
మృగశిర 2వ పాదం
వేద్యో వైద్య స్సదాయోగీ వీరహా మాధవో మధుః 18
అతీంద్రియో మహామాయో మహోత్సాహో మహాబ లః
మృగశిర 3వ పాదం